ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

బంగ్లాదేశ్‌లో మళ్లీ కోటా మంటలు.. 9లో
2029లోనూ అధికారం ఎన్డీయేదే: అమిత్‌షా


గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

5-8-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 187 పేజీలు: 12 వెల: 6.50


# అమరావతితో 4 రోడ్లకు లింక్

## ● రాజధానిలోని ఇ-11, ఇ-13 రోడ్లు, చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారితో అనుసంధానం ● ఇ-5, ఇ-15 రోడ్లకు కూడా జాతీయ రహదారితో లింక్: సిఎం చంద్రబాబు ● కబ్జాదారులు ఎంతటి వారైనా అణచివేస్తాం ● ప్రజలిచ్చే ప్రతి ఫిర్యాదుపై స్పందిస్తాం



**విజయవాడ, ఆగస్టు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజధానితో జాతీయరహదారులతో నాలుగు రోడ్లును అనుసంధానం చేయనున్నట్లు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.రాజధాని అమరావతి నిర్మాణం,అభివృద్ధి విషయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేసే దిశలో తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రాష్ట్రంలో పలు చట్టాల ద్వారా ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తామన్నారు. సిఎం చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారి కంగా ఎక్స్ వేదికగా ప్రజలకు తెలియజేస్తు న్నారు. ఆయన ప్రజలతో కూడా మమైకమయ్యే దిశలో వారి నుంచి నేరుగా వినతలు తీసుకుని పరిష్కరిస్తున్నారు.ఈ క్రమంలో ఆయనకు భారీగా వినతులు వస్తున్నాయి. ఆయన నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు, గత ప్రభుత్వంలో కీలక వ్యవహరించిన నేతల భూకబ్జాల బాధితులు, తమపై మోపిన అక్రమ కేసులు ఎదుర్కొంటున్న వారు, దీర్ఘకాల వ్యాధులతో బాధ పడుతున్న వారు, పింఛన్ అందని వృద్ధులు వస్తున్నారు.వారి నుంచి వచ్చిన ఆయా అంశాలకు సంబంధించిన సంగతులను సిఎం చంద్రబాబు అప్డేట్ చేస్తున్నారు. ఇదే సందర్భంలో రాష్ట్ర రాజధానికి రవాణా సదుపాయాలు మెరుగుపర్చే దిశలో ఈ రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు.

రాజధాని అమరావతిలోని ఇ-11, ఇ-13 రోడ్లను చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారితో అనుసంధా నించాలని మొదట నిర్ణయించిన సిఆర్‌డిఎ, ఇప్పుడు మరో రెండు రహదారుల్ని జతచేయాలనే సూచన దిశలో నిర్ణయాన్ని తీసుకున్నామన్నారు. ఇ-5,ఇ-15 రోడ్లను కూడా జాతీయ రహదారితో అనుసంధానించనున్నారు. వాటిలో మొదటి ప్రాధాన్యతగా ఇ-11, ఇ-13 రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ ఆధ్వర్యంలో వాటి నిర్మాణం జరుగుతుంది. ఈ రహదారుల అలైన్‌మెంట్ నిర్ణయించేందుకు ఎడిసి కన్సల్టెంట్‌లను నియమించనుంది. ఆ రెండు రహదారుల్ని పొడిగించే ప్రాంతం కొండల్ని ఆనుకుని వెళుతుంది కాబట్టి పెద్దగా భూసమీకరణ సమస్య కూడా ఉండదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.ఇ-11 రహదారి పొడవు మొదట నిర్ణయించిన ప్రకారం 7.5 కి.మీ.లు. ఇది నీరుకొండ గ్రామం పక్క నుంచి కురగల్లు వరకు నిర్మించాలన్నది ప్రతిపాదన. దీన్ని ఇప్పుడు మరో నాలుగు కి.మీ.లు పొడిగిస్తారు. ఎయిమ్స్ ముందు నుంచి తీసుకెళ్లి జాతీయ రహదారికి కలుపుతారు. ఇ-13 రహదారిని నీరుకొండ గ్రామానికి మరో పక్క నుంచి నవులూరు వరకు 7.5 కి.మీ.ల మేర నిర్మించాలన్నది మొదటి ప్రతిపాదన. ఇప్పుడు దానిని మరో 2.5 కి.మీ.లు పొడి

>>2



## పెండింగ్ కేసులున్నా ఉద్యోగాలనుంచి తొలగించవద్దు

### హైకోర్టు సంచలన తీర్పు

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి హైకోర్టు ఎసిబి కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని ఉద్యోగాలనుంచి తొలిగించడం సరికాదని స్పష్టం చేసింది. వారిపై నమోదైన పెండింగ్ కేసుల కారణంగా పూర్తిగా సర్వీసుల నుంచి పక్కకు తప్పించడం పద్ధతి కాదని వ్యాఖ్యానించింది. ఎసిబి కేసును కారణంగా చూపుతూ అంగన్‌వాడీ వర్కర్‌గా పనిచేస్తున్న ఓ మహిళను ఉద్యోగం నుంచి తొలగించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. నేరనిరూపణ కానంత వరకు ఆరోపణలు ఎదుర్కొనే వారిని అమాయకులుగానే భావించాలనే సూత్రాన్ని అధికారులు విస్మరించకూడదని పేర్కొంది. క్రిమినల్ కేసు పెండింగ్‌లో ఉందన్న కారణంతో ఆమెను ఉద్యోగం నుంచి తొలగించడం సరికాదని పేర్కొంది. తొలగించాల్సి వస్తే ముందుగా షోకాజ్ నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని స్పష్టం చేసింది. సదరు మహిళను నాలుగువారాల్లో విధుల్లోకి తీసుకుని, సర్వీసు ప్రయోజనాలన్నీ కల్పించాలని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఇటీవల తీర్పు ఇచ్చారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రామతీర్థం గ్రామానికి చెందిన ధనలక్ష్మి 1998లో అంగన్‌వాడీ కార్యకర్తగా నియమితులయ్యారు.

తర్వాత సూపర్‌వైజరన్ గ్రేడ్-2గా ఎంపికయ్యారు. 2008 డిసెంబరులో ఆమెపై ఎసిబి కేసు నమోదు కావడంతో అధికారులు తాత్కాలికంగా ఉద్యోగం నుంచి తొలగించారు. దీనిపై ఆమె వ్యాజ్యం, ఆ తర్వాత కోర్టుదిక్కరణ పిటిషన్ వేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో విధుల్లోకి తీసుకున్నారు. అనంతరం కోర్టుధిక్కరణ వ్యాజ్యం వేశారన్న కారణంతో ఎసిబి కేసును సాకుగా చూపి ఆమెను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ 2011లో అధికారులు ఉత్తర్వులిచ్చారు. వాటిని అదే ఏడాది ఆమె హైకోర్టులో సవాలు చేయగా న్యాయస్థానం తీర్పును వెలువరించింది.ఈ వివరాలను అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం ప్రకటన రూపంలో విడుదల చేసింది.

## పంట నష్టపోయిన రైతులకు 80% రాయితీపై విత్తన పంపిణీ



### - వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం. ఆగస్టు 4. ప్రభాతవార్త:** అధిక వర్షాల కారణంగా ముంపుకు గురై పంటలు నష్టపోయిన రైతులకు 80 శాతం రాయితీపై విత్తన పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతు మేలు కోరుకునే ప్రభుత్వం కాబట్టే రైతుల కష్టాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జూన్ మరియు జూలై నెలలో సాధారణానికి మించి 48.6 శాతం అధిక వర్షపాతం నమోదు కావడం వలన ఇప్పటికే వరి ఊడ్పుల కోసం సిద్ధంగా ఉన్న సుమారు 1406 హెక్టర్ల నారుమళ్లు మరియు 33 వేల హెక్టర్లలో నాట్లు పూర్తైన వరి పంట ముంపునకు గురైందన్నారు.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు మంత్రుల బృందం ముంపు ప్రాంతాల్లో పర్యటించామన్నారు. మంత్రుల బృందం, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ జిల్లాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమీక్షలు నిర్వహించి ముందస్తుగానే రైతుల అవసరాలకు తగినట్టుగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను తయారు చేస్తున్నామన్నారు. ముంపుకు గురై పంటలు దెబ్బతిన్న రైతులకు సత్వర సహాయంగా, వెనువెంటనే విత్తు కొనుటకు 80 శాతం రాయితీపై వరి పంట విత్తనాలను పంపిణీ చేయటానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇందులో భాగంగా సుమారు 6356 క్వింటాళ్ల వరి విత్తనాలను సంబంధిత జిల్లాలైన తూర్పు గోదివరి, పశ్చిమ గోదివరి, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి జిల్లాల్లో గల ప్రతి రైతు సేవా కేంద్రాల వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా పంపిణీ చేయడానికి సిద్ధం చేశామన్నారు.

అధిక వర్షాల వల్ల నారుమళ్లు మరియు నాటిన వరి పంటలు దెబ్బ తిన్న రైతులుకు 80 శాతం రాయితీపై తమతమ గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీ పొంది మంచి సాగు యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## నేడు, రేపు కలెక్టర్లతో సిఎం భేటీ

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఈ నెల 5,6 తేదీల్లో జిల్లా కలెక్టర్లు సమావేశాలు జరుగుతాయి, ముఖ్యమంత్రి అధ్యక్షతన ఈ సమావేశాలో పలు కీలక నిర్ణయాలు తీసుకుం టారు. సిఎం చంద్రబాబు ప్రభుత్వ కార్యక్రమాల అమలు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లుకు దిశా నిర్దేశం చేస్తారు.సమావేశానికి సంబంధించి రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీసో డియా ఇప్పటికే ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. రానున్న 100 రోజుల కార్యాచరణపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేసేలా ప్రజంటేషన్ ఉండా లని ఆయా శాఖల కార్యదర్శులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సూచిం చారు. ఇప్పటికే ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో సమావేశమవుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరగ నున్న కలెక్టర్ల సమావేశానికి సంబంధించి. శాఖలవారీగా రూపొందించిన ప్రజంటేషన్లపై సమీక్షించారు. సోమవారం ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది. 10:30 నుంచి 11 గంటల వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తారు. అంతకుముందు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్ మాట్లాడతారు. 'విజన్ ఆంధ్రప్రదేశ్ -2047'ను ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ వివరిస్తారు. అనంతరం వివిధ శాఖల కార్యదర్శుల ప్రజంటేషన్ ఉంటుంది అని తెలిపారు.




## వక్ఫ్‌బోర్డు చట్టానికి కత్తెర

### వచ్చేవారం పార్లమెంటులో ప్రత్యేక బిల్లు


**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** వక్ఫ్‌బోర్డు చట్టానికి అనేక సవరణలు కోరుతూ కేంద్రం పార్లమెంటులో బిల్లును తీసుకువస్తోంది. వక్ఫ్‌చట్టంలో దాదాపు 40 సవరణలకు మంత్రివర్గం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఈ క్రమంలో వక్ఫ్‌చట్ట సవరణ బిల్లును వచ్చేవారంలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుత వక్ఫ్‌బోర్డులు కలిగి ఉన్న ఏకపక్ష అధికారాలను తగ్గించే లక్ష్యంతో చట్టంలోని కొన్ని క్లాజులను రద్దుచేయాలని బిల్లుప్రతిపాదించింది. ఏదైనా ఆస్తిని, వక్ఫ్ ఆస్థిగా పిలవడానికి, మహిళలకు ప్రాతినిధ్యాన్ని నిర్ధా రించడానికి దాని అపరిమిత అధికారాలను తగ్గించే వీలుంటుంది. వక్ఫ్‌బోర్డుపెట్టే వాదనలు తరచూ వివాదాలకు దారితీస్తున్నాయి.

2013లో కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం వక్ఫ్‌చట్టాన్ని సవరించి వక్ఫ్‌బోర్డులకు మరింత అధికారం కల్పించింది. తద్వారా బోర్డునుంచి భూమిని తిరిగి పొందడం అసాధ్యం. అప్పటినుంచి ఈ సవరణలే వివాదం అవుతున్నాయి. 2022 సెప్టెంబరులో తమిళనాడు వక్ఫ్‌బోర్డు మొత్తం తిరుచెందురై గ్రామం యాజమాన్యాన్ని క్లెయిమ్ చేసింది. అందులో శతాబ్దాలుగా ఎక్కువ మంది హిందువులు నివసిస్తున్నారు. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందితే వక్ఫ్

>>2





## హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని విశ్వవిద్యాలయానికి డాక్టర్ ఎన్టీఆర్ పేరును ఎపి ప్రభుత్వం పునరుద్ధరించింది. ఇందుకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఎపి ఆరోగ్య విశ్వవిద్యాలయానికి చంద్ర బాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు 1998 ప్రాంతంలో

>>2

## మహానందిలో దారుణ హత్య

**నంద్యాల క్రైం, ఆగష్టు 4, ప్రభాతవార్త:** మహానంది మండలం సీతారామపురం గ్రామంలో సుబ్బరా యుడు అనే వ్యక్తి అతిదారుణంగా హత్యకు గురయ్యారు. గత రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా ఆదివారం తెల్లవారుజామున దుండగులు ఇంట్లోకి ప్రవేశించి కత్తులతో, రాళ్లతో దాడిచేసి అక్కడి నుంచి పరార్ అయ్యారు. సుబ్బరాయుడు ఎన్నికల్లో వైఎస్సార్సీకి సపోర్టు చేశారనే నేపంతో అదే గ్రామానికి చెందిన బుడ్డా శ్రీనివాసరెడ్డి అతని అనుచరులు దారుణానికి ఒడిగట్టారని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసు పికెట్ ఉండగానే ఈదారుణం జరిగింది. తీవ్రంగా గాయ పడిన సుబ్బరాయుడు అక్కడికక్కడే

>>2

## కోర్బా-విశాఖ ఎక్స్‌ప్రెస్ దగ్ధం

### విశాఖ స్టేషన్‌లో దట్టమైన పొగలు

### ఆగిన రైలుతో తప్పిన ముప్పు

### దర్యాప్తునకు ఆదేశించిన డిఆర్‌ఎం



**విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** విశాఖ రైల్వే స్టేషన్‌లో మంటలు ... అగ్నికి ఆహుతైన బోగీలు ... మంటలతో దట్టంగా పొగ వ్యాపించడంతో స్టేషన్‌లో ఏమీ జరుగుతుందో అర్థంకాని పరిస్థితి. స్టేషన్‌లో నిలిచిఉన్న రైల్లో ప్రమాదం జరగడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు ... ఇదే తిరుమల వెళ్లే మార్గంలో అగ్ని ప్రమాదం ఏర్పడితే వందలాది మంది అగ్ని ఆహుతులయ్యేవారన్న భయం ప్రయాణికుల్లో వ్యక్తమవుతోంది. రైల్వే స్టేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరితోనే ఈ ప్రమాదం జరిగినట్టు ప్రయాణికులు చెబుతున్నారు. ఉదయం వచ్చిన రైలు తిరిగి తిరుమల వెళ్లేందుకు మధ్య రైల్వే సిబ్బంది ఈ రైలును ఎందుకు పరీక్షించలేదన్న వాదన తెరమీదకొస్తుంది.

>>2

## 'మిషన్ లైఫ్' అమలులో మార్గదర్శిగా ఎపి

2లో



ఆడి అమావాస్య సందర్భంగా కన్యాకుమారిలో యాత్రికులు పవిత్ర స్నానాలు ఆచరిస్తున్న దృశ్యం

# వక్ఫ్‌బోర్డు చట్టానికి కత్తెర

>> బోర్డు అధికారాలు తగ్గిపోతాయి. తర్వాత వక్ఫ్‌బోర్డు ఎలాంటి ఆస్తిని తన సొంత ఆస్తిగా ప్రకటించడం వీలుకాదని చెపుతున్నారు. ప్రస్తుతం ఎన్డీయే సర్కారు ప్రతిపాదించినప్రధాన సవరణల్లో వక్ఫ్‌బోర్డుల పునర్నిర్మాణం, బోర్డుల నిర్మాణాన్ని మార్చడం బోర్డు వాటిని ప్రకటించేముందు వక్ఫ్ ఆస్తుల ధృవీకరణను నిర్ధారించడం వంటివి ఉన్నాయి. వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 9, సెక్షన్ 14లను సవరించి కేంద్రవక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల నిర్మాణాన్ని మార్చాలన్నారు. తద్వారా ఈ సంస్థల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని బిల్లుప్రతిపాదించింది. రాష్ట్ర వక్ఫ్‌బోర్డులు క్లెయిమ్‌చేస్తున్న వివాదాస్పద భూమిని తాజాగా ధృవీకరించాలనికూడా మోడీ ప్రభుత్వ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఢిల్లీ వక్ఫ్‌బోర్డు అధీనంలో 123 ఆస్తులపై కేంద్ర ప్రభుత్వం తనిఖీలు నిర్వహించేందుకువీలుగా ఢిల్లీ హైకోర్టు గత ఏడాదిమేనెలలో ఆదేశాలిచ్చింది ఆ తర్వాత ఆగస్టులో కేంద్ర పట్టణాభివృద్ధిమంత్రిత్వశాఖ ఈఆస్తులకు నోటీసులు జారీచేసింది. ప్రస్తుతం దేశంలో 28 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లో 30 వక్ఫ్‌బోర్డులు పనిచేస్తున్నాయి. ఈ బిల్లుతో వక్ఫ్‌బోర్డుల అధికారాన్ని అరికట్టాలని మోడీప్రభుత్వం భావిస్తోంది. వక్ఫ్‌బోర్డుల అదికారాన్ని తగ్గించడం గురించి ఈ బిల్లువివరిస్తుంది. వక్ఫ్‌బోర్డు క్లెయిమ్‌ను ధృవీకరించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. బోర్డు, యజమానుల మధ్య వివాదం ఉన్న ఆ ఆస్తులను కూడా ధృవీకరించవచ్చు. వక్ఫ్‌బోర్డుకు దేశవ్యాప్తంగా 8.7 లక్షలకు పైగా ఆస్తులున్నాయి. ఇవి 9.4 లక్షల ఎకరాల్లో విస్తరించాయి. వక్ఫ్‌చట్టం 1954లో ఆమోదించారు. 1995లో వక్ఫ్ చట్టాన్ని సవరించడంద్వారా వక్ఫ్‌బోర్డుకు అపరిమిత అధికారాలిచ్చారు. దీఅనిప్రకారం వక్ఫ్‌బోర్డు ఏ ఆస్తిపైన అయినా దావావేస్తే ఆమొత్తం వక్ఫ్ ఆస్తిగానే పరిగణించబడుతుంది. అయితే అప్పటినుంచి అనేకసార్లు సవరణలు కూడా తెచ్చారు.

# ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

>> ఎన్టీఆర్ ఆరోగ్యవైద్యవిశ్వవిద్యాలయంగా పేరును పెట్టారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ విశ్వవిద్యాలయం పేరును డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యవిశ్వవిద్యాలయంగా మార్పు చేసారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో 2022లో ఈ విశ్వవిద్యాలయం పేరును డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్య విశ్వవిద్యాలయంగా మార్చారు. అప్పట్లో ఇది తీవ్ర వివాదాలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ తిరిగి ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంగా చేయాలని నిర్ణయించింది. మంత్రివర్గంలో ఆ మేరకు తీర్మానం చేసింది. తాజా అసెంబ్లీ సమావేశాల్లో ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పుకు ఏకగ్రీవ ఆమోదం లభించింది. దాంతో విశ్వవిద్యాలయం పేరును డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీగా మార్పు చేసేందుకు మార్గం సుగమం అయింది, ఇప్పుడు అధికారికంగా విశ్వవిద్యాలయం పేరు మార్పు చేస్తూ వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖ్యా తిరుమల కృష్ణబాబు అమలు ఉత్తర్వులు జారీ చేసారు.

# అమరావతితో 4 రోడ్లకు లింక్

>> గించి ఎయిమ్స్‌కు వెనుకవైపు నుంచి జాతీయ రహదారికి అనుసంధానిస్తారు. ఇ-5, ఇ-15 రహదారుల్ని పొడిగించాలని ప్రాథమికంగా నిర్ణయించినా, వాటిని ఎటు తీసుకెళ్లి జాతీయ రహదారితో కలపాలన్న అంశంపై సిఆర్‌డిఎ, ఎడిసిలు చర్చిస్తున్నాయి. పులివెందులలో తనకున్న ఐదెకరాల పొలాన్ని మాజీ సీఎం జగన్ బంధువు మనోహర్‌రెడ్డి, ఆయన అనుచరులు కబ్జా చేసినట్లు ఫిర్యాదు సిఎం చంద్రబాబుకు అందింది. తమ. పొలంలో అడుగుపెడితే నరికేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు సిఎం చంద్రబాబుకు తెలిపారు. వారికి భయపడి బాపట్ల వచ్చి బంధువుల వద్ద ఆశ్రయం పొందుతున్నామని వివరించారు.. దీనిపై గతంలో వైఎస్సార్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. నా కుటుంబానికి ఆధారమైన పొలాన్ని తిరిగి ఇప్పించండి అని బాధితురాలు కర్రెద్దుల విజయ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించింది. ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఇక ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎమ్మార్పీఎస్, మాదిగ ఉపకులాల నేతలు చంద్రబాబును కలిశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం ద్వారా పౌరుల ఆస్తిమొత్తం దోచుకునే ప్రయత్నాన్ని అడ్డుకున్నామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఎన్నో రోజులుగా న్యాయ వాదులు ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఎక్కడికక్కడ ఆందోళనలు చేశారు. ఈ చట్టం కనుక వచ్చి ఉంటే పౌరుల ఆస్తి హక్కును మొత్తం మింగేసే పరిస్థితి వస్తుంది. రాష్ట్రంలో ఎప్పుడూ లేనంత ఈ భూవివాదాలు పెరిగిపోయాయి. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో తాను గతంలో ముఖ్యమంత్రి ఉన్న రోజుల్లో ఎటువంటి భూవివాదాలు రాలేదు. అయిదేళ్ళ చీకటి రాజ్యం తరువాత గమనిస్తే తన నియోజకవర్గంలో ఎక్కువ కంప్లైంట్‌లు భూవివాదాలు పైన వచ్చాయన్నారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు వచ్చిన సిఐటియూ ప్రతినిధులు ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ, అంగన్‌వాడీ, మున్సిపల్ అవుట్ సోర్సింగ్, ఆశా తదితర రంగాల కార్మికులు, ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలని చంద్రబాబును కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఎంకు, వారికి మధ్య ఆసక్తికర సంభాషణ సాగింది. వైఎస్సార్సీ అరాచకాల్ని ప్రశ్నించిన తనను జగన్‌మోహన్‌రెడ్డి 52 రోజులు రాజమహేంద్రవరం కేంద్ర కార్యాలయంలో ఉంచారని చంద్రబాబు తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు సమకూర్చి, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లోవిలీనంచేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు చంద్రబాబును కోరారు.

## హైదరాబాద్‌లో దుర్ఘటన

# ఫ్లైఓవర్‌పైనుంచి పడి ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మృతి

## ఎపికి చెందినవారుగా గుర్తింపు



బాలప్రసన్న (ఫైల్)



కందుల రోహిత్ (ఫైల్)

**హైదరాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** అతివేగంగా ఫ్లైఓవర్‌పై బైకు నడుపుతూ అదుపుతప్పడంతో ఫ్లైఓవర్‌పై నుంచి కిందపడి ఇద్దరు యువకులు మృతిచెందారు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో కొత్తగూడ ఫ్లైఓవర్ వద్ద చోటుచేసుకున్న ఈఘటన వివరాలు గచ్చిబౌలి పోలీసులు తెలిపిన ప్రకారం ఇలావున్నాయి. గుంటూరు జిల్లా రొంపిచెర్ల మండలం, విప్పరాల గ్రామానికి చెందిన ఉడతల బాలప్రసన్న(24) హైదరాబాద్ నగరంలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తూ కొండాపూర్ మజీద్‌బండ ప్రాంతంలో నివాసముంటున్నాడు.

ఇతను స్థానికంగా హఫీజ్‌పేట్‌లో నివాసముంటూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసే గుంటూరు జిల్లా రొంపిచెర్ల మండలం మర్రిచెట్టుపాలెంకు చెందిన తన స్నేహితుడు కందుల రోహిత్(26)తో కలిసి ఆదివారం తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో తన బజాజ్‌డోమినర్ బైకుపై మజీద్‌బండ నుంచి హఫీజ్‌పేట్ వైపు వెళ్తున్నారు. రోహిత్ బైకు నడుపుతుండగా ప్రసన్న వెనకాల కూర్చున్నాడు. బొటానికల్ గార్డెన్ ముందు కొత్తగూడ ఫ్లైఓవర్ ఎక్కగా బైకు అతివేగంగా ఉండడంవల్ల అదుపుతప్పి ఫ్లైఓవర్ రెయిలింగ్ గోడకుఢీకొట్టింది. ఈఘటనలో బైకుపై ఉన్న ఇద్దరు యువకులు గోడపైనుంచి ఎగిరి కిందిరోడ్డుపై పడ్డారు. ఇరువురికి తలకు బలమైన గాయాలై అపస్మారక స్థితిలోకి చేరుకోగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న గచ్చిబౌలి పోలీసులు బాలప్రసన్నను కొండాపూర్ ఏరియా ఆసుపత్రికి, రోహిత్‌ను మాదాపూర్ యశోద ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ నాలుగున్నర గంటల ప్రాంతంలో రోహిత్ మృతిచెందగా ఐదు గంటల ప్రాంతంలో బాలప్రసన్న మృతిచెందాడు.



ఆదివారం బీచ్‌రోడ్డులో హ్యాండ్లూమ్ సారీ వాక్‌లో పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత

# చేనేత కార్మికులను ఆదుకుంటాం

## హోంమంత్రి వంగలపూడి అనిత

**విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** భారతదేశం అంటే గుర్తుకు వచ్చేది చీరకట్టు, సాంప్రదాయమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. దిస్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో హ్యాండ్లూమ్ సారీ వాక్ ను హోం మంత్రి ప్రారంభించి వాక్ లో పాల్గొన్నారు. వేలది మంది మహిళలు సారీవాక్ లో పాల్గొని సందడి చేశారు. చీరకట్టడం అనాదిగా వస్తున్న సాంప్రదాయమని చీరలో అమ్మతనం, కమ్మతనం ఉంటుందని హోంమంత్రి అనిత అన్నారు. చీర అంటే గుర్తుకు వచ్చేది అమ్మ అని భావితరాలు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించాలన్నారు.

చేనేత కార్మికులు ఇప్పటికి చాలా ఇబ్బందులు పడుతున్నారని చేనేత కార్మికులను ఆదుకుంటామన్నారు. నిర్వాహకులకు మంత్రి అనిత ప్రత్యేక అభినందనలు తెలిపి మహిళలకు జ్ఞాపికలు అందజేశారు. ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ సభ్యులు దొరబాబు, డాక్టర్ పద్మ వినయ్ శేఖర్ లలిత శ్రీనువాస్ హోంమంత్రి వంగలపూడి అనితని ఘనంగా సత్కరించారు.

## 'మిషన్ లైఫ్' అమలులో

# మార్గదర్శిగా ఎపి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** మిషన్ లైఫ్ అమలులో దేశలోనే ట్రెండ్ సెట్ చేసే దిశగా ఏపీ మర్గాదర్శిగా మారనుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్ స్పష్టం చేశారు. మిషన్‌లైఫ్ నివేదికను యూటీ మీడియా అడ్వైజర్ ఎ.చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి సిఎస్ నీరభ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిర జీవన ప్రమాణాలు పెంపొందించడంతో పాటు ఇంధన సామర్థ్యంలో సరికొత్త కొత్త ప్రమాణాలను నెలకొల్పేందుకు భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ అమలు చేస్తున్న మిషన్ లైఫ్ కార్యక్రమంతో ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది.

అత్యంత ప్రతిష్టాత్మక కమిషన్ స్థిరమైన జీవన విధానాలను పెంపొందించడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, ఇంధన భద్రతను నిర్ధారించడం మరియు ప్రజల మొత్తం జీవన నాణ్యతని పెంపొందించేందుకు సిద్ధమవుతోంది. బిఇఇ, విద్యుత్ మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వం తరపున ఎపిలో మిషన్ లైఫ్ అమలు చేసేందుకు అనుసరించాల్సిన ఉత్తమ పద్ధతులపై సమగ్ర నివేదికని బిఇఇ అందించిందన్నారు. ఇది నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు అందించడానికి సహకరిస్తుందని తెలిపారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న ఎపిలో ఇంధన సామర్ధ్య నిర్వహణ, అన్ని రాష్ట్రాలకు ఎపి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

సిఎం చంద్రబాబు నాయుడు ఈ విషయంలో తీసుకుంటున్న చొరవతో మంచి ఫలితాలు సాధిస్తామన్నారజి జిడిపి వృద్ధి రేటు పెరగడంతో పాటు జీవన ప్రమాణాలు మరింతగా మెరుగు పర్చడానికి అవకాశం చిక్కుతుందన్నారు. పునరుత్పాదక ఇంధనవనరులు, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ హిత పర్యాటక రంగం. ఇంధన సామర్థంలో ఉపాధి అవకాశాలు సృష్టిస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుంద్నారు. ఈ కార్యక్రమానికి ఇంధన శాఖ కార్యదర్శి కె.విజయానంద్ సహకారం అందించారు.

### వారం - వర్జ్యం

తేది : 05-08-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
పాడ్యమి సా.6.04
ఆశ్లేష మ.3.20
వర్జ్యం తె.4.32-6.17
దు.మ.12.48-1.39, 2) మ.3.22-4.13
శుభసమయం : ఉ.6.20-7.20
సా.4.15-5.00
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

**మేషం :** పట్టుదలతో ముందుకు సాగుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**వృషభం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. కోర్టు కేసుల నుండి బయటపడతారు.

**మిథునం:** పెట్టుబడులకు అనుకూలమైన కాలం. సంతానానికి అరుదైన ఆహ్వానాలు అందుతాయి,

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో లాభాల పొందుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**సింహం :** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఇంటా బయటా మీదే పై చేయిగా వుంటుంది.

**కన్య :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అరుదైన అవకాశాలు లభిస్తాయి. ధనలాభం.

**తుల :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**వృశ్చికం:** అనూహ్యమైన అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** దీర్ఘకాలిక రుణాలు తీరుతాయి. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**మకరం:** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కుంభం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ముఖ్యమైన పనుల సకాలంలో పూర్తి.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించు కొంటారు. సాంకేతిక విద్యలపట్ల ఆసక్తి చూపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 04/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 110011
2nd Prize Rs.7000/- 31042
3rd Prize Rs.3500/-
01883 08922 20685 41787 52241
53929 54663 58980 72544 95438
4th Prize Rs.200/-
0744 2806 3230 3300 4785
5044 5508 6640 7190 9599
5th Prize Rs.100/-
1426 2103 3464 3919 4701
6072 6954 8043 8538 8682
6th Prize Rs.50/-
0042 1039 2299 3767 6049 7742
0188 1066 2311 3971 6110 7772
0206 1070 2331 3992 6155 8035
0257 1292 2521 5085 6160 8078
0267 1335 2556 5215 6527 8192
0310 1372 2737 5356 6688 8547
0324 1488 2740 5372 6690 8633
0380 1581 2824 5466 6710 8635
0471 1610 2830 5550 6752 8660
0473 1627 2876 5561 7026 8741
0663 1726 2907 5581 7144 9206
0679 1728 3012 5831 7219 9254
0717 1936 3265 5840 7283 9514
0740 2182 3399 5895 7323 9531
0780 2210 3579 5917 7453 9616
0990 2211 3756 5951 7670
1027 2265 3757 5983 7675

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 944655
2nd Prize Rs.7000/- 54750
3rd Prize Rs.3500/-
01854 02742 09246 14978 27571
29608 31096 48870 49156 68922
4th Prize Rs.200/-
1017 1229 2180 4453 4625
5179 6778 7145 7627 9167
5th Prize Rs.100/-
2226 2439 2467 5491 6610
7729 7957 7960 8655 9184
6th Prize Rs.50/-
0297 2174 3539 5502 7433 8899
0402 2248 3578 5636 7514 9020
0568 2280 3606 5678 7560 9189
0576 2316 3696 5693 7645 9245
0616 2429 3726 6020 7669 9291
1148 2530 4060 6051 7818 9321
1153 2620 4119 6151 7925 9453
1189 2675 4215 6184 8037 9473
1213 2748 4272 6282 8289 9565
1267 2807 4412 6304 8311 9584
1282 2827 4768 6329 8318 9698
1452 3248 4837 6723 8368 9744
1489 3284 4958 6908 8416 9818
1611 3350 5019 7091 8686 9914
1666 3375 5065 7295 8742 9996
1937 3427 5195 7342 8849
2137 3526 5450 7350 8873

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 511357
2nd Prize Rs.7000/- 38113
3rd Prize Rs.3500/-
17581 22881 23324 35058 62644
68675 82083 84779 86755 98453
4th Prize Rs.200/-
0255 0428 0668 2277 4081
4872 5535 5713 7204 9079
5th Prize Rs.100/-
1473 3688 4843 5573 5997
6022 6187 6699 9053 9798
6th Prize Rs.50/-
0000 1838 3513 5067 6789 8719
0044 1921 3616 5074 6791 8758
0175 2024 3898 5119 6863 8944
0225 2133 3964 5129 6872 9123
0376 2320 4064 5207 7540 9162
0406 2366 4317 5227 7561 9173
0414 2414 4319 5249 7599 9215
0421 2426 4350 5325 7662 9408
0774 2446 4409 5449 7890 9438
0857 2493 4530 5708 7930 9550
0995 2592 4559 5862 7954 9654
1015 2726 4619 5880 7980 9689
1071 2902 4797 5898 8308 9864
1266 2960 4824 6449 8354 9924
1306 2967 4974 6495 8507 9990
1362 3025 5006 6605 8590
1657 3457 5049 6728 8598

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 742803
2nd Prize Rs.7000/- 41676
3rd Prize Rs.3500/-
10874 20272 34889 39653 42211
48560 61951 71841 77727 87839
4th Prize Rs.200/-
0213 5371 5863 6140 6362
6518 6733 7494 8497 9146
5th Prize Rs.100/-
1673 1743 2115 2800 5651
5865 5941 6048 7945 8453
6th Prize Rs.50/-
0075 2008 3220 4895 6798 8059
0091 2223 3252 4915 6869 8185
0187 2237 3353 4987 6921 8210
0209 2277 3620 4996 7041 8317
0407 2302 3891 5014 7047 8477
0663 2337 3904 5235 7061 8548
0689 2339 3996 5432 7155 8818
0693 2386 4043 5439 7305 8953
0823 2481 4248 5502 7362 9311
0933 2513 4267 5645 7456 9375
1067 2543 4286 5677 7545 9392
1219 2623 4313 5860 7777 9684
1571 2746 4349 6069 7893 9707
1686 2788 4406 6077 7960 9811
1761 2816 4537 6096 7995 9847
1835 2832 4647 6530 8047
1922 2863 4837 6720 8055

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 432754
2nd Prize Rs.7000/- 15645
3rd Prize Rs.3500/-
04202 17290 24794 28808 38039
51305 52981 53474 56674 76270
4th Prize Rs.200/-
0152 0702 2400 3771 3808
5280 6470 6521 7510 7513
5th Prize Rs.100/-
0056 0368 1434 4671 5442
5760 6530 6880 7200 8643

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 321968
2nd Prize Rs.7000/- 74824
3rd Prize Rs.3500/-
03552 06249 09739 44044 59085
71973 72742 73769 77313 96391
4th Prize Rs.200/-
0583 3082 3873 5808 6165
6924 7008 8426 8645 9036
5th Prize Rs.100/-
1465 3440 4223 4247 4962
7204 7516 8390 8430 8506

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 657851
2nd Prize Rs.7000/- 40807
3rd Prize Rs.3500/-
24416 28704 36940 39279 41477
44601 75244 77607 80266 89874
4th Prize Rs.200/-
3563 5092 5502 6702 7259
7382 7569 7914 8308 8877
5th Prize Rs.100/-
0248 0252 3484 3959 5498
6737 8006 8469 9667 9800
6th Prize Rs.50/-
0014 1757 3969 5804 7281 8257
0069 1842 4015 5880 7286 8292
0199 1847 4065 6025 7319 8402
0296 2259 4088 6065 7497 8507
0352 2278 4157 6208 7500 8703
0355 2413 4748 6276 7550 8835
0640 2431 4758 6304 7585 8979
1011 2432 4792 6595 7595 8987
1047 2718 5033 6601 7603 9044
1086 3009 5321 6645 7820 9095
1093 3136 5349 6786 7888 9285
1136 3180 5365 6800 7913 9302
1428 3184 5395 6840 8005 9378
1471 3194 5536 6851 8034 9663
1498 3678 5640 7071 8140 9962
1643 3895 5708 7145 8143
1708 3963 5762 7193 8246

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 942473
2nd Prize Rs.7000/- 34852
3rd Prize Rs.3500/-
01138 09676 26962 50410 57540
61972 63974 68192 90157 97926
4th Prize Rs.200/-
0871 1418 2617 4414 5916
7327 8249 8748 9078 9639
5th Prize Rs.100/-
0019 2894 2940 3592 7634
7687 8474 8524 8722 9437
6th Prize Rs.50/-
0022 1645 3443 5051 6229 7720
0082 1755 3545 5222 6395 7831
0184 1770 3669 5223 6442 8111
0306 1877 3844 5247 6497 8170
0395 1891 3860 5263 6558 8284
0412 2077 3915 5396 6560 8398
0491 2085 3936 5409 6607 8456
0769 2101 3938 5526 6825 8509
0823 2301 4047 5558 6853 8600
1090 2416 4147 5592 6990 8659
1165 2605 4306 5755 7104 9073
1168 2813 4409 5771 7169 9156
1225 2861 4489 5878 7225 9498
1292 2876 4633 5905 7272 9958
1322 2936 4755 5987 7479 9993
1472 3108 4762 6113 7500
1560 3363 4857 6125 7619

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 218303
2nd Prize Rs.7000/- 75625
3rd Prize Rs.3500/-
18750 29657 29910 31756 42171
53699 86162 86535 97469 97806
4th Prize Rs.200/-
0455 2799 3310 4919 4929
5688 7032 7194 8611 8667
5th Prize Rs.100/-
1155 1784 3085 3297 4847
5377 6006 6864 6890 7653
6th Prize Rs.50/-
0093 2027 3331 5049 6254 7727
0159 2048 3437 5070 6255 8031
0197 2057 3444 5126 6320 8145
0311 2107 3741 5175 6330 8328
0691 2149 3792 5226 6689 8362
0753 2156 4116 5261 6798 8858
0909 2160 4191 5426 6987 8888
1003 2474 4219 5449 7046 8900
1021 2529 4289 5507 7105 9124
1043 2580 4364 5558 7147 9125
1116 2600 4446 5603 7175 9398
1124 2612 4451 5795 7361 9483
1326 2780 4554 5888 7427 9561
1390 2965 4684 5955 7448 9602
1425 3031 4794 6022 7467 9821
1748 3156 4877 6094 7570
1942 3267 5040 6195 7590

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 241661
2nd Prize Rs.7000/- 63678
3rd Prize Rs.3500/-
17168 17925 28946 41917 52272
63343 74309 85448 85931 96529
4th Prize Rs.200/-
0443 0943 2258 2815 3115
4215 4263 4700 7526 8020
5th Prize Rs.100/-
0422 2506 2571 2977 3462
5157 5354 5606 5751 8312
6th Prize Rs.50/-
0100 1768 3736 5553 7424 8601
0291 1966 3759 5648 7450 8620
0452 2012 3783 5688 7455 8656
0466 2115 4004 5715 7477 8698
0520 2271 4023 5718 7624 8727
0636 2641 4156 6105 7670 8788
0664 2669 4167 6150 7715 9064
0831 2672 4487 6191 7827 9123
0946 2750 4562 6411 7886 9233
1017 3051 4655 6422 7931 9262
1176 3271 4675 6458 8117 9303
1355 3296 5016 6579 8174 9381
1449 3309 5212 6912 8306 9457
1554 3318 5366 7005 8412 9463
1582 3470 5398 7022 8502 9568
1741 3503 5408 7086 8506
1757 3603 5437 7308 8538

6th Prize Rs.50/-
0046 1533 3040 5630 6890 8496
0065 1746 3466 5697 7006 8645
0153 1821 3527 5825 7152 8840
0222 1855 3614 5830 7613 8938
0293 1864 3633 5863 7643 9177
0708 2029 4124 5918 7815 9289
0766 2041 4397 6014 7997 9357
0912 2240 4642 6026 8038 9377
0987 2255 4900 6071 8118 9564
1013 2509 4909 6137 8134 9585
1041 2528 5102 6180 8148 9625
1081 2544 5173 6221 8180 9627
1125 2571 5344 6276 8208 9786
1221 2600 5483 6357 8225 9842
1225 2739 5560 6375 8286 9998
1296 2869 5592 6632 8371
1502 2956 5595 6658 8421

6th Prize Rs.50/-
0024 2223 3944 5429 7049 8784
0048 2314 4145 5595 7152 9008
0090 2390 4184 5711 7411 9117
0424 2421 4194 5927 7562 9317
0540 2429 4325 5951 7586 9328
0543 2629 4400 5960 7677 9371
0960 2755 4755 6184 7842 9413
1079 2767 4847 6186 7908 9417
1149 2768 4913 6189 7967 9502
1154 2995 5003 6226 8026 9572
1258 3144 5075 6446 8133 9602
1267 3312 5081 6497 8248 9740
1314 3403 5254 6528 8286 9763
1734 3545 5289 6658 8340 9819
1966 3631 5299 6678 8471 9826
2152 3852 5312 6801 8619
2204 3853 5423 6825 8741


# కోర్బా-విశాఖ ఎక్స్‌ప్రెస్ దగ్ధం

>> రైల్వే అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా ఉందని పలువురు చెబుతున్నారు. ఏది ఏమైనా రైల్వే అధికారులు దర్యాప్తు చేస్తుండగా, సిటీ పోలీస్ కూడా దీనిపై దర్యాప్తు జరుపుతుంది. వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం సుమారు 8.30 గంటలకు కోర్బా నుంచి విశాఖ వచ్చిన (18517) రైలు స్టేషన్‌లో పట్టాలపై నిలిచిఉంది. సుమారు 09.40 గంటలకు మూడో శ్రేణి శీతలీకరణ బోగీలో (ఏసీ) మంటలను రాము అనే వ్యక్తి గుర్తించి సిఆర్‌పిఎఫ్ అధికారులకు సమాచారం అందించినట్టు తెలుస్తుంది. హుటాహుటిన రైల్వే అదికార యంత్రాంగమంతా స్టేషన్‌కు వచ్చేసరికి బి6, బి7, ఎం1 బోగీలు మంటల్లో కాలుతున్నాయి. అప్పటికే అగ్నికీలలు వెలువడటంతో రైల్వే అగ్నిమాపకదళంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అగ్నిమాపక యంత్రాలు కూడా మంటలను అదుపులోకి తెచ్చేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేశాయి.

**ప్రమాదానికి కారణాలేంటో ?**

స్టేషన్‌లో నిలుచున్న రైలులో ఎలా ప్రమాదం జరిగింది. మానవ తప్పిదమా ... సాంకేతిక లోపమా ... ఒక స్టేషన్ నుంచి వచ్చిన రైలు మరో స్టేషన్‌కు వెళ్లే సమయంలో సామర్థ్య పరీక్షలు ఎందుకు నిర్వహించలేదన్న ప్రశ్నకు రైల్వే సమాదానం చెప్పాల్సి ఉంది. ఉదయం స్టేషన్‌కు చేరిన కోర్బా ఎక్స్‌ప్రెస్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఎగిసిపడినట్టు రైల్వే ప్రాథమికంగా గుర్తించినట్టు తెలుస్తుంది. వందలాది కిలోమీటర్ల దూరం నుంచి స్టేషన్‌కు చేరిన రైలును సిబ్బంది పరీక్షించి ... ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసిన తర్వాత రైలును మరో గమ్యస్థానానికి విడిచి పెట్టాల్సి ఉంది. ఈ ప్రమాదంలో రైల్వే సిబ్బంది ఎసి బోగీలో విద్యుత్ పరికరాలను నిలపకుండా ఉంచేశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఇంతలా ఎగిసి పడతాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**డిఆర్ఎం వివరాలు వెల్లడించాలి ...**

విశాఖ మహానగరం మరోసారి దేశ వ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. స్టేషన్‌లోనే మూడు బోగీలు మంటలకు ఆహుతైన సంఘటన నగరంలో సంచలనమైంది. దీనిపై డిఆర్ఎం సౌరబ్ ప్రసాద్ ఎలాంటి వివరణ ఇవ్వకపోవడం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా వచ్చే రైల్వే సమాచారం మినహా పూర్తిస్థాయి సమాచారం రైల్వే వెలువరించకపోవడంతో సమాచారం గోప్యత ఎందుకనే ప్రశ్న ఏర్పడుతుంది. ఈస్ట్‌కోస్ట్ రైల్వే నిపుణుల కమిటీ దర్యాప్తు చేయనుందన్న సమాచారం మినహా ఇతర సాంకేతిక కారణాలేవీ వెల్లడించలేదు. ప్రమాద కారణాలపై ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్), ఆర్‌డిఎస్ఒ (లక్నో) రాష్ట్ర ఫోర్సినిక్ బృందాలకు సమాచారం ఇచ్చామని వారి దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని చెబుతున్నారు.

# మహానందిలో దారుణ హత్య

>> మృతిచెందాడు. పోలీసులు ఘటన స్థలానికిచేరుకొని పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. మృతుడు శిల్పా చక్రపాణిరెడ్డి అనుచరుడిగా ఉన్నారు.

**వైఎస్సార్సీ కార్యకర్తను హత్యచేయడం అమానుషం: మాజీ ఎమ్మెల్యేలు**

వైఎస్సార్సీ కార్యకర్త టిడిపి గుండాల చేతిలో దారుణంగా చంపడడం అమానుషమని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిలు పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చి రెండు నెలలకు వైఎస్సార్సీ కార్కకర్తలపై నాయకులపై దాడులు అధికమయ్యాయని ఎన్నికల్లో వైఎస్సార్సీ సపోర్టు చేశారనే నేపంతో టిడిపి నాయకులు ఈదారుణానికి ఒడిగట్టడం అమానుషమని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో టిడిపి నాయకులపై గానీ, కార్యకర్తలపై గానీ ఎక్కడా నాయకులు దౌర్జన్యం, హత్యలకు పాల్పడలేదని తెలిపారు. ఆదివారం హత్యకు గురైన సుబ్బరాయున్ని కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్లారు. మృతదేహాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. వైఎస్సార్సీ నాయకులకు, కార్యకర్తలకు తాము ఎల్లవేళల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామంలో ప్రశాంతవాతరణం నెలకొల్పేందుకు టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఓడినా, గెలిచినా ఇటువంటి ఘటనలకు పాల్పడడం సమంజసం కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ 20 సంవత్సరాల కాలంలో తన తండ్రి శిల్పా మోహన్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డిలు ఎమ్మెల్యేగా ఉన్నారని ఎన్నడు ఇటువంటి హత్యారాజకీయాలకు తావులేకుండా ప్రజలకే సేవలు అందించారని తెలిపారు.

4-8Pg3exHMNWJQE.qxd:4-8Pg3exHMNWJQE.qxd 01/01/01 8:55 AM Page 1



# ఇండస్ట్రియల్ జోన్లలో సమస్యల పరిష్కారానికి చర్యలు: మంత్రి భరత్


మంత్రి టి.జి.భరత్

**విజయవాడ ఆగస్టు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ఇండస్ట్రియల్ జోన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏపీ పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పారిశ్రామికంగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే రాష్ట్రీయ,జాతీయ,అంతర్జాతీయ సంస్థలకు మన ఇండస్ట్రియల్ పాలసీపై అవగాహన కల్పించాలి. ఎటువంటి సదుపాయాలు పరిశ్రమల రంగంలో ప్రభుత్వం అందిస్తోందో తెలపాలన్నారు. ఏపీఐఐసీ కార్యాలయంలో పరిశ్రమల శాఖ సెక్రటరీ యువరాజు, కమిషనర్ శ్రీధర్‌తో పాటు అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ జోన్ల గురించి మంత్రి ఆరా తీశారు. భూముల విలువ, నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు, ల్యాండ్ అలాట్‌మెంట్ల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ జోన్‌లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముందుకు వెళ్లాలని చెప్పారు. అన్ని జిల్లాల్లో ఉన్న పాత ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్క్ స్థలాలు నగరాల్లో కలిసిపోయిందే వాటి ద్వారా రెవెన్యూ జనరేట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో ఆక్రమణలు గురవ్వకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఉన్న బ్రాండ్ ఇమేజ్‌తో పారిశ్రామికవేత్తలకు పాజిటివ్ సంకేతం ఇప్పటికే వెళ్లిందన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పెట్టుబడిదారులు చర్చలు జరుపుతున్నారని ఇండస్ట్రియల్ జోన్లలో అన్ని సమస్యలు పరిష్కరించి అనుకూల వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనదేనని ఆయన అధికారులకు తెలియజేశారు. ల్యాండ్ రేట్లు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలన్నీ ఒక కొలిక్కి తీసుకురావాలన్నారు. క్రిటికల్ తరహాలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో అధికారులు పనిచేయాలని మంత్రి టి.జి భరత్ సూచించారు. త్వరలోనే విజయవాడ, విశాఖతోపాటు ఇతర ఇండస్ట్రియల్ జోన్ల ను సందర్శిస్తానని చెప్పారు. ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధిలో కింది స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జెడ్. ఎంలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## 15 నుంచి శ్రీవారి పవిత్రోత్సవాలు

### 14న అంకురార్పణ



**తిరుమల, ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మూడురోజులు పవిత్రోత్సవాలు వేడుకగా జరగనున్నాయి. ప్రతి ఏటా శ్రావణమాసంలో శుక్లపక్షంలో వచ్చే ఏకాదశి, ద్వాదశి, త్రయోదశిరోజు మూడు రోజులు శ్రీవారి ఉత్సవమూర్తులకు పవిత్రోత్సవాలను నిర్వహిస్తారు. సంవత్సరంలో ప్రతి రోజు స్వామివారి ఆలయంలో జరిగే పూజలు, అర్చనలు, ప్రత్యేక ఆరాధన సమయంలో భక్తుల సందిగానీ, ఆలయ అర్చకులు, సిబ్బందివల్ల గానీ కొన్ని పొరబాట్లు జరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల శ్రీవారి ఆలయానికి ఉన్న పవిత్రతకు ఏదైనా లోపం జరిగే అవకాశం ఉందని ప్రతి ఏటా ఈ పొరబాట్లు తొలగిపోవాలని ఆగ మోక్తంగా నియమాలను అనుసరించి పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఈ పవిత్రోత్సవాలకు ఆగస్టు 14వతేదీ బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహిస్తారు.

# త్వరలో మహిళా మూర్తులకు శుభవార్త

## 16 ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**కడప కార్పొరేషన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గత జగన్‌పాలనలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వీర్యమైందని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విమర్శించారు. సీఎం నారా చంద్రబాబునాయుడు సుమారు 1400 బస్సులు ఏపీఎస్ ఆర్టీసీ పరిధిలోకి తెచ్చారని, సుమారు 400 బస్సులు రోడ్ల మీదికి వచ్చాయన్నారు. ఏ ఉదేశ్యంతో ఏపీఎస్ ఆర్టీసీ స్థాపించారో గత ఐదేళ్లలో నిర్వీర్యమైన సంస్థను గాడిలో పెట్టేందుకు సీఎం చర్యలు చేపడుతున్నారు. ఆదివారం కడప ఆర్టీసీ బస్ డిపోలో 16 నూతన ఆర్టీసీ బస్సులను రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి, ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రవాణా సంస్థ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదన్నారు. మన జీవనంలో ఆర్టీసీ బస్సు ఒక భాగమని గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులు వెళ్లడం జరుగుతోందన్నారు. మహిళలకు బస్సు ల్లో ఉచిత ప్రయాణం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభు త్వం సిద్ధంగా ఉందని అతి త్వరలోనే మహిళా మూర్తులకు ఒక శుభవార్త చెబుతామని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మరో 400 మంది నోటరీలు

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మరో 400మంది నోటరీలను నియమించుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1300 మంది నోటరీలు ఉన్నారు.తాజా కేంద్రం కల్పించిన అవకాశంతో 1700మంది నోటరీలు అందుబాటులోకి రానున్నారు.ప్రస్తుతం నోటరీలు ఉన్న చోట కాకుండా తక్కువగా ఉన్న,అసలులేని చోట నోటరీలుగా పనిచేసేందుకు అనుమతులు ఇవ్వనున్నారు.న్యాయవాది వృత్తిలో ఉన్న వారి అనుభవం, ఇతర అంశాల ప్రాతిపదికన నోటరీలను రిజిస్ట్రేషన్ శాఖ ఎంపిక చేస్తోంది.అనేక కీలక ధృవీకరణ పత్రాలను నోటరీ చేయడం ఇప్పుడు తప్పని సరి అంశంగా మారింది.దీంతో నోటరీలు కోసం పలు సందర్భాల్లో ప్రజలు వెళ్ళాల్సి ఉంది.కొన్ని పట్టణాలు,మండల కేంద్రాల్లో నోటరీలు అస్సలు లేని పరిస్థితి ఉంది.ఈ పరిస్థితుల్లో అదనంగా 400 మంది నోటరీల ఏర్పాటుక9 కేంద్ర ప్రభుత్వం అనుమతి నిచ్చింది.ఇది న్యాయవాదులకు.ప్రజలకు మంచి కబురులాంటిది.నోటరీలను కచ్చితంగా వారు లేని చోటనే నియమించాలనే దిశలో ఏపీ ప్రభుత్వం భావిస్తున్నట్లు కీలక సమావేశం,కీలకంగా గిరిజన ప్రాంతాల్లో, శివారు మండలాల్లో నోటరీలను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఆలోచన చేస్తోంది.త్వరలోనే నోటరీల నియామకానికి నోటిఫికేషన్ జారీ కానున్నది.

# ఈనెలలో రెండు గరుడసేవలు

## 9న గరుడపంచమి, 19న పౌర్ణమి



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప గరుడసేవకు ఎంతో విశిష్టత ఉంది. గరుడసేవలో స్వామివారు లక్ష్మీకాసుల హారం, పచ్చలహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరించి ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షిస్తారు. ఏటా బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు లక్షలాదిమంది భక్తులు ఆంధ్ర, తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుండి భారీగా తరలిరావడం పరిపాటి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమలలో ప్రతినెలా పౌర్ణమి రోజున గరుడసేవ నిర్వహిస్తారు. ఆగస్టునెలలో రెండుసార్లు గరుడసేవ జరగ నుంది. 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడసేవకు విశిష్టత ఉంది. ఈ కారణంగా ఈనెల 9వతేదీ శుక్రవారం గరుడపంచమి పర్వదినం కావడంతో ఆరోజు శేషాద్రి వాసుడు గరుడవాహనంపై ఊరేగుతారు. ఆరోజు సాయంత్రం7గంటలకు మలయప్ప వాహనంపై అధిరోహించి భక్తులకు అభయ మిస్తారు. కాగా ఈనెల 19వతేదీశ్రావణ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆరోజు రాత్రి గరుడసేవ జరుగుతుంది. భక్తులు ఈ విషయం తెలుసుకుని గరుడ సేవ వీక్షించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

# గృహ నిర్మాణంలో అవినీతికి పాల్పడితే చర్యలు

## ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**సచివాలయం. ఆగస్టు 4. ప్రభాతవార్త:** పేదల ఇళ్ల స్థలాల కోసం భూముల కొనుగోళ్ల, గృహ నిర్మాణంలో అవినీతికిపాల్పడ్డ ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. లబ్దిదారుల నుంచి డబ్బులు వసూలు చేసిపనులు నిలిపి వేసిన కాంట్రాక్టర్లకు రెండు వారాల గడుపు ఇస్తున్నామని, తక్షణమే పనులు ప్రారంభించాలని మంత్రి మనోహర్ ఆదేశించారు. పలు ప్రాంతాల్లో పేదల కోసం ఉద్దేశించిన లే అవుట్లను, అక్కడి ఇళ్ల నిర్మాణాలను మంత్రి పరిశీలించారు. కొందరు లబ్దిదారులు తమకు మంజూరు చేసిన స్థలం ఎక్కడుందో కూడా తెలియదని చెప్పడంతో మంత్రి విస్తుపోయారు. లబ్దిదారులకు వారి స్థలాలు తెలిసే విధంగా బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. గృహ నిర్మాణ శాఖ నుంచి లబ్దిదారులకు రావాల్సిన బకాయిలు వారం రోజుల్లో విడుదలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల నిర్మాణానికి ఇస్తున్న ఆర్థిక సాయాన్ని త్వరలో పెంచుతామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# తాడేపల్లిలో యువతిపె ఉన్మాది బ్లేడుతో దాడి

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** తాడేపల్లిలో దారుణం చోటుచేసుకుంది. వైద్య కళాశాల ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న యువతిపై ఉన్మాది దాడికి పాల్పడ్డాడు. వడ్డేశ్వరంలోని హాస్టల్ వద్ద బ్లేడుతో దాడి చేశాడు. ఈ ఘటనలో యువతికి గాయాలయ్యాయి. ఘటనాస్థలాన్ని తాడేపల్లి పోలీసులు పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లాకు చెందిన యువతి ఓ ప్రైవేటు వైద్యకళాశాలలో మూడేళ్లుగా నర్సుగా పనిచేస్తోంది. వైద్యకళాశాలకు చెందిన హాస్టల్‌లోనే ఉంటూ విధులకు హాజరవుతోంది. ఆదివారం సెలవు కావడంతో చర్చికి వెళ్లి హాస్టల్‌కు చేరుకుంది. ఈ క్రమంలో యువతితో మాట్లాడేందుకు బందరు సమీపంలోని క్రోసూరుకు చెందిన క్రాంతి మౌళి యత్నించాడు. తాను ప్రేమిస్తున్నాని పెళ్లి చేసుకోవాలని కోరాడు. దీనికి ఆమె నిరాకరించింది. దీంతో ఆగ్రహించిన క్రాంతి మౌళి తన వద్ద ఉన్న బ్లేడుతో యువతి మెడపై దాడి చేశాడు. భయంతో ఆ యువకుడిని పక్కకు నెట్టే క్రమంలో ఆమె చేతిపైనా గాయాలయ్యాయి. యువకుడు పారిపోయేందుకు యత్నించగా స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. యువతిని చికిత్స ఆస్పత్రికి పంపించారు. తాడేపల్లి సెంటర్‌లో ఈ తరహా నేరాలు అధికంగానే జరుగుతున్నాయి.గతంలోనే యువతులపై ఉన్మాద యువకులు దాడులు చేసిన ఘటనలు చోటు చేసుకున్నాయి.ఈ పరిస్థితుల రీత్యా ఈ కూడలిపై పోలీసులు గట్టి నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# వయోవృద్ధుల శ్రీవారి దర్శనంపై అపోహలు నమ్మొద్దు


## ఆన్‌లైన్‌లోనే టిక్కెట్లు బుకింగ్



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రత్యేక దర్శనంలో వయోవృద్ధులకు, దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విధానంలో ఎలాంటి మార్పుచేయలేదని టిటిడి తెలిపింది. వయోవృద్ధుల దర్శనాలకు సంబంధించి తప్పుదోవ పట్టించే కొన్ని దుష్ప్రచారాలు అవాస్తవమని పేర్కొంది. ప్రతిరోజూ వెయ్యిమందికి వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం టిటిడి ప్రతినెల23వతేదీ మధ్యాహ్నం 3గంటలకు మూడునెలల ముందుగానే ఆన్‌లైన్ కోటాను విడుదల చేస్తుంది. టిక్కెట్ పొందిన వ్యక్తికి 50రూపాయలు లడ్డూ ఒకటి ఉచితంగా లభిస్తుంది. తిరుమలలో తిరుమలనంబి ఆలయానికి ఆనుకుని ఉన్న సీనియర్ సిటిజన్/ పిహెచ్‌సి లైన్‌ద్వారా ప్రతిరోజూ మధ్యాహ్నం 3గంటలకు శ్రీవారి దర్శనానికి అనుమతినిస్తారు. అయితే సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలుప్రచారం చేస్తున్నారని, నమ్మవద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. టిటిడి అధికారిక వెబ్ సైట్ "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి, హెచ్‌టిటిపిఎస్://టిటిదేవస్థానమ్స్.ఎపి.ఇన్"ను మాత్రమే సంప్రదించాలని పేర్కొంది.

# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి కృషి

## మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే అమరనాథరెడ్డిలు

**పలమనేరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ విజయం సాధించిన తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తోందని మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నాయకులు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమరనాథరెడ్డి ఆదివారం తన నివాసంలో ఇచ్చిన తేనీటి విందుకు మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 15 వేల కోట్లరూపాయలు ఇవ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. అలాగే దేశంలోనే పెద్ద ప్రాజెక్టుపోలవరం అని ఈ ప్రాజెక్టు పూర్తయితే 7.20 లక్షలఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు, గోదావరిలో 10లక్షల ఎకరాల స్థిరీకరణ, కృష్ణా బేసిన్ కింద 13లక్షల ఎకరాలు స్థిరీకరణ మొత్తంగా 23 లక్షల ఎకరాల స్థిరీకరణ జరుగుతుం దన్నారు. అలాగే 960 మెగావాట్ల హైడ్రో విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే కరెంటు ఉత్పత్తి యూనిట్ 10 నుండి 15 పైసలకే ఉత్పత్తి చేయ వచ్చునన్నారు. అలాగే కృష్ణానదీ జలాలు రాయలసీమకు అందుతాయన్నారు. రాష్ట్రం గత ప్రభుత్వ హయాంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నదని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ సమస్యలను సమర్థ వంతంగా పరిష్కరించి పాలనను గాడిలో పెడ్తుందన్నారు. ఎమ్మెల్యే ఎన్. అమరనాథరెడ్డి మాట్లాడుతూ కీలపట్ల దేవస్థానం తిరుపతి–తిరుమలదేవస్థానం పరిధిలోకి తీసుకురావడంతో మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి పాత్రవుందని, ఆయన సిఎంగా వున్నప్పుడే కీలపట్ల దేవస్థానం టిటిడి పరిధిలోకి తీసుకువచ్చామన్నారు. ప్రస్తుతం కీలపట్ల దేవస్థానం ఏ విధంగా అభివృద్ధి చెందిందో మనందరికి కన్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా విలేకరులు కీలపట్ల రహదారి సింగిల్‌రోడ్డుగా వుందని దీనిని డబుల్ రోడ్డుగా మార్పు చేస్తే ప్రాచీన దేవస్థానం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన దృష్టికి తీసకురాగా కచ్చితంగా ఈ రోడ్డును వెడల్పు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్‌వి బాలాజీ, రామచంద్రనాయుడు, ఆర్‌బిసి కుట్టి, గిరి, ఖాజా పీర్, సోమశేఖర్‌గౌడ్, విజయభాస్కర్‌రెడ్డి, బిజపి నాయకులు విజయ్, శరవణ, జనసేన నాయకులు దిలీప్, పూలచైతు, నాగరాజు, చందు, శివ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు యేడాదిలో పూర్తి

## లబ్ధిదారులకు అందజేయాలనేది సిఎం లక్ష్యం: మంత్రి పార్థసారథి



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అల్పాదాయవర్గాలకు చెందినపేదప్రజలకు ,జర్నలిస్టులకు తక్కువ ధరతో ఇల్లు అం దించాలని సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్రసమాచార పౌరసంబంధాలు, గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. రాష్ట్రంలో టిడ్కో ఇల్లు, పిఎంఎవైక్రింద పురోగతిలో ఉన్న ఇల్లు, పెండింగ్‌ఇళ్ళ నిర్మాణాలను ఒకప్రణాళిక బద్దంగా లక్ష్యాలను నిర్ధేశించుకుని,ఒక సంవత్సరంలో పూర్తిచేసి లబ్దిదారులకు అందజేసేలా ముఖ్యమంత్రి చేసిన సూచనలు అమలు చేస్తామన్నారు.గృహనిర్మాణాల్లో లక్ష్యసాధన పూర్తిచేయాలని ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజల సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్‌కు, మంత్రి నారా లోకేశ్‌కు దేవదేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు మంత్రి పార్థసారధి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మంత్రి ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి వెంట తిరుపతి జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి బాలకొండయ్య, జిల్లా గృహనిర్మాణ అధికారి వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# శివయ్య సేవకు పోటేత్తిన భక్త జనం

## 30వేల మంది దర్శనం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ఆదివారం అమావాస్య అరుదుగా వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ అమావాస్యకు శివయ్య సేవలకు భక్తులు పోటేత్తారు. ఇక అభిషేకాలు రికార్డు. ఆలయ చరిత్రలోమొదటి సారి రాహుకేతుదోష నివారణ పూజలు పదివేలకుచేరాయి. ఆలయ ఆదాయం రూ. కోటి 95వేలు.గతంలో ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు 7597 కాగా ఆ రికార్డును అధిగమించి ఆదివారం సుమారు పదివేల పూజల రికార్డు నెలకొల్పింది.అయితే ఇటీవల శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పలు సంస్కరణలను సూచించారు. వాటిని అమలు చేయటంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌వియస్‌ఎన్‌మూర్తి పట్టుదలగా అమలు చేసారు.దాంతో ఆలయం రికార్డు సాధించింది. రికార్డు స్థాయిలో 143మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్ర భిషేకాలు 53 జరిగాయి.అర్చనలు 146, గోపూజలకు 65మంది దీపారాధన 37 హోమాలు 18 జరిగినట్లు అధికారులు వివరించారు. ఆలయంలో వచ్చిన ప్రతి భక్తునికి సుదర్శనం, సత్వర దర్శనం కోసం డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు,ఎస్‌ఓ నాగభూషణం యాదవ్ పక్కా ప్రణాళికతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

# భక్తులకు చక్కటి దర్శన ఏర్పాట్లు

## కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న ప్రతి భక్తునికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం సంతోషంగా చేసుకునేలా టిటిడి అధికారులు చక్కటి ప్రణాళిక అమలు చేస్తున్నారని కేంద్ర ఉక్కుభారీ పరిశ్రమల సహాయమంత్రి శ్రీనివాసవర్మ తెలిపారు. తిరుమలలో భక్తులు సౌకర్యాల మెరుగు, అన్నప్రసాదాలు, లడ్డూప్రసాదం నాణ్యత ఎంతో పెంపొందిందని అన్నారు. ఆదివారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వ రస్వామిని దర్శనం చేసుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

# మాడవీధుల్లో వాహనసేవలు సాఫీగా సాగేలా చూద్దాం

## గ్యాలరీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు ఉండాలి

## తనిఖీల్లో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఏడాదిలో తొమ్మిదిరోజులు జరిగే బ్రహ్మోత్సవాల్లో స్వామివారి వాహనసేవలు మాఢవీధుల్లో సాఫీగా సాగేలా చూద్దామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఆలయ మాఢవీధుల్లో భక్తులు సాఫీగా గ్యాలరీల్లోకి చేరుకోవడానికి, ప్రవేశ నిష్క్రమణ మార్గాలను గమనించారు. భక్తులు వాహనసేవలు వీక్షణకు గ్యాలరీల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ఈ సారి నభూతోనభవిష్యతి అనేరీతిలో ఉండాలని అన్నారు. అక్టోబర్‌లో జరగనున్న ఏడుకొండల వెంకన్న బ్రహ్మోత్సవాల వాహనసేవలు, మాఢవీధుల్లో హారతి పాయింట్లు, భక్తులకు కల్పించే సౌకర్యాలు, ఏర్పాట్లుపై ఆదివారం ఉదయం అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒ నందకిశోర్, ఆలయ ఏవిఎస్‌ఒ మనోహర్‌తో కలసి వాహనమండపం, ఆలయం ముందు భాగం, మాఢవీధులు, తిరుమలనంబి ఆలయం వద్ద కదిలే వంతెన, గ్యాలరీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భక్తులు ప్రశాంతంగా స్వామివారి వాహనసేవలు వీక్షణతోబాటు మూలవిరాట్టు దర్శనం చేసుకునేలా చూడాలని సూచించారు.

# శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

## రాష్ట్రమంత్రి శ్రీనివాస్



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన స్వామివారిని దర్శించు కున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

## అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన నియోజకవర్గ ముఖ్య అనుచరులతో కలసి తిరుమలకు వచ్చారు. గాజుల ఆదెన్న, మురళీదర్, రాయల్ మురళి, అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ, కొండవీటి సుధాకర్‌నాయుడు, కూచీ హరిప్ర సాద్, తొండపునాటి రమేష్,సుధాకర్ యాదవ్, మార్కెట్ శ్రీహరి, చంటి, లక్ష్మీ నరసింహ, నరసింహులుతో కలసి ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు.

వార్త


గడిచిపోయిన కష్టాలను జ్ఞప్తికి తెచ్చుకో, అనుభవిస్తున్న సుఖాల తీయదనం పెరుగుతుంది.

-సిసి కోల్టన్

# వణుకుతున్న మధ్యప్రాచ్యం!

మధ్యప్రాచ్యం ఇప్పుడు వణికిపోతోంది. ఎప్పుడు ఏ నిమిషంలో రాకెట్లు వచ్చిపడతాయో ఎవ్వరికీ తెలియదు. అటు ఇజ్రాయిల్ ఇటు పాలస్తీనా గాజా, అటు ఇరాన్ ఇలా ఒకరిపై ఒకరు కయ్యానికి కాలు దువ్వేసుకుంటున్నారు. హమాస్, హెజ్‌బొల్లా అగ్రనేతలు హతం కావడంతో ఇరాన్ ఇప్పుడు రంగప్రవేశం చేసింది. ఇజ్రాయెల్‌పై నిరంతర దాడులు చేయాలని పిలుపునివ్వడంతో ఇప్పుడు ఇజ్రాయెల్ తనకంటూ రక్షణ కవచం ఏర్పాటు చేసుకోవాల్సిన అనివార్యపరిస్థితులు ఏర్పడ్డాయి. అగ్రనేతల హత్యకు ప్రతీకారంగా ఇప్పుడు హెజ్‌బొల్లా, హమాస్‌తోపాటు వారికి మద్దతుగా నిలిచిన ఇరాన్ సైతం ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. ఇరాన్‌లోనేహమాస్ అగ్రనేతను అంతమొందించడంపై ఆదేశం అందుకు తగిన ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనన్న మంకుపట్టుతో ఉంది. ఇరాన్ మతపెద్ద ఆదేశాల కోసం ఎదురుచూసిన సైన్యానికి దేశ సుప్రీం లీడర్ ఆదేశాలు రావడంతో ఇక యుద్ధమే తరువాయి అన్నట్లుగా సన్నాహకాలు చేసుకుంటున్నారు. ఈ పరిస్థితులను నిశితంగా గమనిస్తున్న అమెరికా, రష్యా, చైనాలు ఇప్పుడు ఎటువైపు మొగ్గుచూపినా ప్రపంచదేశాలకు వీటినుంచి ప్రమాదమేనని చెప్పకతప్పదు. మూడో ప్రపంచ యుద్ధం మాదిరిగా తయారయ్యే వాతావరణం ఇప్పుడు మధ్యప్రాచ్యంలో నెలకొని ఉంది. తమతో కయ్యానికి కాలుదువ్వితే ప్రతిదాడులు తప్పవని హెచ్చరికలు చేస్తున్న ఇజ్రాయెల్ అనుకున్నది అనుకున్నట్లుగా అమలు చేస్తోంది. ఈ వారంలోనే హమాస్ నేత హనియేను ఇరాన్ రాజధానిలోనే ఖతం చేసింది. కొన్ని గంటలు కూడా గడవక ముందే హెజ్‌బొల్లా చీఫ్ కమాండర్ ఫాద్ షుక్ర్‌ను లెబనాన్‌లోని బీరూట్‌లో రాకెట్ దాడితో చంపివేసారు. ఈరెండు దాడులతో ఇప్పుడు ఈ మూడుదేశాల్లోను ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరుకున్నాయి. గాజావార్‌తోనే హింస పెరుగుతున్నదని భావిస్తున్న ఐక్యరాజ్యసమితికి ఇప్పుడు ఈ మూడుదేశాలను దారికి తీసుకురావడం కూడా తలకుమించిన భారమే. ఇప్పుడు ఇరాన్ మద్దతున్న మిలిటెంట్ గ్రూపులు సిరియా, లెబనాన్, ఇరాక్, యెమెన్‌లలో తలదాచుకుంటున్నాయి. ఇవన్నీ చైతన్యం అయ్యాయి. ఏ నిమిషంలో అయినా ఇజ్రాయెల్‌పై దాడికి దిగితే అప్పుడు అమెరికా మద్దతు ఇస్తుందా? మద్దతు ఇచ్చినా ఇవ్వకపోయినా తాము ప్రతిఘటించగలమని చెపుతున్న ఇజ్రాయెల్‌కు ఆ సామర్థ్యం ఉందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. యుద్ధకాంక్షతో రగిలిపోతున్న ఈ దేశాల్లోని సామాన్య పౌరులు మాత్రం బిక్కుబిక్కు మంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఎప్పుడు ఏ నిమిషంలో ఏ క్షిపణి ఎక్కడ దాడిచేస్తుందో తెలియదు. ఏ రాకెట్ ఏ భవనంపై పడుతుందో అర్థంకాని పరిస్థితి. అందువల్లనే ఇరుగుపొరుగు దేశాలకు వలసలు పోవడమే శ్రేయస్కరమని భావిస్తున్న పౌరులు ఇప్పుడు వలసబాటపడుతున్నారు. యుద్ధం ఏ నిమిషంలో అయినా షురూ అవుతుందన్న ఆందోళనలతోనే భారతీయులు అక్కడికిపోవద్దని, ప్రత్యేకించి లెబనాన్‌కు అసలే వెళ్లవద్దని విదేశాంగశాఖ హెచ్చరికలు జారీ చేసింది. అలాగే ఇజ్రాయెల్, లెబనాన్‌లకు విమానసర్వీసులను కూడా నిలిపివేసారు. ఈ పరిస్థితులు చూస్తుంటే ఈ మూడు దేశాలు ఇప్పుడు ఒకరిపై ఒకరు యుద్ధానికి తలపడటం ఖాయం అని రూఢీ అవుతోంది. భవిష్యత్తు కార్యాచరణకోసం ఈ రెండు మిలిటెంట్‌గ్రూపులు తమతో కలిసివచ్చే ఇతర సంస్థలను కూడా కలుపుకుంటున్నాయి. గడచిన రెండురోజులుగా జరుగుతున్న చర్చలు చూస్తుంటే ఇజ్రాయెల్‌పై దాడులు తథ్యంఅన్న వాతావరణం అలుముకుంది. ఏకకాలంలో దాడులుచేయాలా? లేక పరిస్థితులకు అనుగుణంగా అనూహ్యదాడులు చేయాలా అన్న ప్రణాళికలు కూడా రచిస్తున్నారు. ఈపరిస్థితుల్లో అంతర్జాతీయ సమాజం మౌనం వహించడం ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. అగ్రరాజ్యం అమెరికా జోక్యంకూడా అనివార్యం అవుతోంది. ప్రపంచంలోని ఇతర అగ్రరాజ్యాలు, నాటో కూటమి దేశాలు కూడా తక్షణమే రంగంలోకిదిగి పరిస్థితులు చక్కదిదాల్సిన అవసరాన్ని ఇప్పుడున్న వాతావరణం స్పష్టం చేస్తోంది. తమపై దాడికి పాల్పడినందువల్లనే షుక్ర్‌ను చంపివేయాల్సి వచ్చిందని ఇజ్రాయెల్ ప్రకటించడంతోపాటు మాతోపెట్టుకుంటే పరిస్థితులు ఇలాగే ఉంటాయని, భారీమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని కూడా బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తోంది. ఈ వ్యాఖ్యలతో ఇప్పుడు ప్రత్యర్థులు కూడా మరింతగా రెచ్చిపోయే ప్రమాదం కూడా లేకపోలేదు. హమాస్ మిలిటరీ చీఫ్ మొహ్మద్ దయాబ్ ఇబ్రహీం అల్‌మస్రి అలియాస్ డెయిఫ్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ ఇటీవలే ప్రకటించింది. దీనితో ఇప్పుడు అగ్రనేత హనియేతోపాటు, మిలిటరీచీఫ్ కూడా కోల్పోయామన్న ఆందోళనలో ఉన్న హమాస్ ఏ పరిస్థితుల్లో అయినా ఇజ్రాయెల్‌పై దాడులకు దిగే అవకాశం ఉంది. అందుకోసం ఇజ్రాయెల్ కూడా సర్వసన్నద్ధంగా ఉన్నట్లు ప్రకటిస్తోంది. ఈ యుద్ధాలు, దాడులు అటుంచితే నిత్యం జనజీవనానికి దుర్భరపరిస్థితులు ఎదురయ్యాయి. భవనాలకు భవనాలే కుప్పకూలిపోయాయి. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రతో సర్వం కోల్పోతున్న ఉక్రెయిన్ తరహాలోనే ఇప్పుడు గాజా ప్రాంత దృశ్యాలు నిత్యం కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. ఇప్పుడు తాజాగా ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా, హమాస్, ఇరాన్ దాడులుపరస్పరం జరిగితే ఇక ఈ దేశాల్లోని సామాన్యపౌరులు జీవించడం కష్టమే. ఈ పరిస్థితులను గమనిస్తున్న అంతర్జాతీయ వేదికలు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. దౌత్యంతో దిగివచ్చే పరిస్థితులులేవు. కార్యాచరణను షురూచేయాలి. మధ్యవర్తిత్వానికి ముందుకువచ్చే అగ్రరాజ్యాలను రంగంలోకి దించితే ముందు ఈ దాడులు తాత్కాలికంగా అయినా విరమించే అవకాశం ఉంటుంది. ఆ దిశగా ఇప్పుడు అంతర్జాతీయ సంస్థలతోపాటు, అభివృద్ధిచెందిన అగ్రరాజ్యాలు ఆలోచన చేయాల్సిన తరుణం వచ్చిపడిందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

ఇతరులలో మంచి చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# అందరికీ ఆరోగ్యం అందని ద్రాక్షేనా?

ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి.కానీ కొంతమంది వైద్యుల తీరు మారడం లేదు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ వైద్యం చేయడాన్ని నిషేధించాలి. ల్యాబ్లలో ప్రభుత్వమే ఏపరీక్షకు ఎంత వసూ లు చేయాలో నిర్ణయించాలి. అంతకంటే ఎక్కువ తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి. డాక్టర్లు వైద్య చీటీలపై మందు పేరును మాత్రమే రాయాలని నిబంధన ఉంది.కానీ ఎవరూ పాటించడం లేదు. అలాగే ప్రైవేట్ ఆస్పత్రులకు అనుబంధంగా ఉన్న మందుల దుకాణంలో కూడా జనరిక్ మందులు విక్రయించే ఏర్పాటుచేయాలి.నిబంధనలకు పాతరేసే కార్పొరేట్ ఆస్పత్రులపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి.

దుంగ జయరామ్

ఔషధం వ్యాధులను మాత్రమే నయం చేస్తాయి. కానీ వైద్యులు మాత్రమే రోగులను నయం చేయగలరు. మన దేశంలో వైద్యున్ని దేవుడితో సమానంగా భావిస్తాం. నిజంగా మంచి వైద్యుడు దేవుడే. ఎందుకంటే ఇలాంటి వారికి ఉన్నతమైన విషయపరిజ్ఞానంతోపాటు రోగుల పట్ల జాలి, కరుణ, దయ వంటి ఉన్నత విలువలు కూడా ఉంటాయి. వారి వ్యక్తిగత జీవితాన్ని కూడా వదులుకొని వారికి ఎన్ని బాధలు ఉన్నా సరే రోగుల ప్రాణాలను కాపాడుతారు. కరోనా సమయంలో ఎంతోమంది వైద్యులు వారి ప్రాణాలను పణంగా పెట్టి ఎంతోమంది విలువైన ప్రాణాలను కాపాడారు. ఈ క్రతువులో చాలా మంది వైద్యులు అసువులు బాశారు కూడా. అందుకే వైద్యో నారాయణహరి అని అంటారు. ఇలాంటి అద్భుతమైన వైద్యులు ఎంతో మంది ఉన్నారు. కానీ కొంతమంది వైద్యులు మానవత్వాన్ని మరిచి ప్రవర్తిస్తున్నారు. ఇలాంటి కొంతమంది వైద్యుల అనైతిక నిర్వాహకం వలన మొత్తం వైద్యుల జాతికే కళంకం తెస్తున్నారు. మనిషి శారీరకంగాను, మానసికంగాను, సామాజికంగాను, ఆర్థికంగాను తను ఉన్న పరిసరాలలో హాయిగా జీవించడాన్ని ఆరోగ్యం అంటారు. దేశంలోని ప్రజలఆరోగ్యం దేశం మొత్తం అభివృద్ధితో చాలా సంబంధం కలిగి ఉంటుంది. దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఆరోగ్యవంతులైన ప్రజలు అవసరం. అయితే అధిక జనాభా వలన కేవలం ప్రభుత్వ ఆస్పత్రులలో అందరికీ ఆరోగ్యం అందించడం ప్రభుత్వాలకు తలకు మించిన పని. అందువలన ప్రభుత్వ ఆస్పత్రులతోపాటు ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నాయి. ఆరోగ్యమనేది ఒక హక్కుగా మొదట ప్రపంచ ఆరోగ్య సంస్థ రాజ్యాంగంలో 1946 సంవత్సరంలో వ్యక్తీకరించబడింది. దీనిప్రకారం 'అత్యున్నత స్థాయి ఆరోగ్యాన్ని పొందడం అనేది ప్రతి మనిషి ప్రాథమిక హక్కులలో ఒకటి' మన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే ప్రాథమిక హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు హామీ ఇస్తుంది. ఆరోగ్యహక్కు మన రాజ్యాంగంలో స్పష్టమైన ప్రాథమిక హక్కుగా చేర్చబడలేదు. ఆరోగ్యానికి సంబంధించిన చాలా నిబంధనలు ఆదేశిక సూత్రాలలో ఉన్నాయి. మెడికల్‌ఎథిక్స్ అనేది నైతికత అనువర్తిత శాఖ. ఇది వైద్య నిపుణులు తమను తాము నిర్వహించుకోవాల్సిన నైతిక సూత్రాలను వివరి ఇందులో ఉపకారం, దుష్ప్రవర్తన లేకుండుట, స్వయం ప్రతిపత్తి, న్యాయం అనేవి వైద్యనీతికి నాలుగు స్తంభాల్లాంటివి. వైద్యరంగంలో వేగవంతమైన మార్పులు మూలంగా ఎప్పుడైతే వైద్యరంగం కార్పొరేట్ అయిందో అప్పటి నుండి వైద్యం ఖరీదుగా మారింది. రోగి వైద్యుల మధ్య పురాతన సత్సంబంధాలు దెబ్బతిన్నాయి. కొంత మంది వైద్యులు ' నా జీవితాన్ని మానవాళి సేవకు అంకి



తం చేస్తాను' అనే హిప్పోక్రటిక్ ప్రతిజ్ఞను పాటించడంలేదు. నైతికత విలువలు పాటించడం లేదు. అవసరం ఉన్నా లేకపోయినా వ్యాధి నిర్ధారణ పరీక్షల పేరిట రోగుల నుండి డబ్బులను దోచుకుంటున్నారు. ల్యాబ్ మొదలు మెడికల్ స్టోర్ వరకు కమిషన్లకు కక్కుర్తిపడి జలగల్లా రక్తాన్ని పీల్చేస్తున్నారు. అధిక కమిషన్‌ల కోసం వారికి నచ్చిన ల్యాబ్‌లలో అవసరమైన వాటికంటే ఎక్కువ పరీక్షలను చేయిస్తున్నారు. చౌకైన, నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నప్పటికీ ఫార్మా కంపెనీలు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తిపడి వాళ్ల క్లినిక్లో మాత్రమే విక్రయించే ఖరీదైన మందులను సూచిస్తున్నారు. డిశ్చార్జ్ కావడానికి తగిన స్థితిలో ఉన్నప్పుడు కూడా ఆస్పత్రిలో అబ్జర్వేషన్ పేరిట ఇన్ పేషంట్‌గా ఉంచుతున్నారు. అవసరం లేనప్పటికీ అర్జెంట్ ఆపరేషన్ అని భయపెట్టి శస్త్రచికిత్సలు చేసి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. కొన్ని గుండె జబ్బుల చికిత్సలో అవసరం లేకపోయినా కూడా అధిక ధరకు స్టెంట్‌ని వేస్తున్నారు. ఒక్కోసారి ఇది మరణానికి దారితీయొచ్చుకూడా. ప్రైవేట్ ఆస్పత్రులలోని కొంత మంది గైనకాలజిస్టులు గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవానికి అవకాశం ఇవ్వడం లేదు. సిజేరియన్క్ ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వ వైద్యకళాశాలల్లో సీట్లు రానివారు భారీగా క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ మెడికల్‌కాలేజీలలో వైద్యవిద్యను చదువు'కొని' పెట్టుబడులను తిరిగి పొందేందుకు అనేక అన్యాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో చాలా మంది వైద్యులు రోగులకు సేవ చేస్తున్నారు. కానీ కొంత మంది అధిక జీతం తీసుకుంటూ నాణ్యమైన సేవలు అందచేయడంలేదు. వ్యక్తిగత ఆస్పత్రులను నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 2022 నాటికి దేశంలో డాక్టర్ జనాభా నిష్పత్తి 1:834గా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన నిష్పత్తి 1:1000 కంటే మెరుగ్గా ఉంది. ప్రభుత్వాలు ఆరోగ్యరంగానికి భారీగానే బడ్జెట్ కేటాయిస్తున్నాయి. 2024-25 మధ్యంతర కేంద్ర బడ్జెట్‌లో ఆరోగ్యరంగానికి 90,171 కోట్లు కేటాయించింది. ఇది 2023-24లో కేటాయించిన 79,221 కోట్ల కంటే ఎక్కువ. అయినా ప్రభుత్వఆస్పత్రుల్లో రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదు. ఇంకా మానవ అభివృద్ధి సూచిక 2023-24 నివేదిక ప్రకారం 193దేశాలలో 134వ స్థానంలో ఉంది. ఇది అంత మెరుగుదల కాదు. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధిక సంఖ్యలో మనదేశంలోనే ఉన్నారు. ఇందులో ఉబకాయం, కేన్సర్, మధుమేహం, గుండె, వివిధ అవయవాలకు సంబంధించిన జబ్బులు గలవారు ఉన్నారు. ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి. కానీ కొంతమంది వైద్యుల తీరు మారడం లేదు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ వైద్యం చేయడాన్ని నిషేధించాలి. ల్యాబ్లలో ప్రభుత్వమే ఏపరీక్షకు ఎంత వసూలు చేయాలో నిర్ణయించాలి. అంతకంటే ఎక్కువ తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి. డాక్టర్లు వైద్య చీటీలపై మందు పేరును మాత్రమే రాయాలని నిబంధన ఉంది. కానీ ఎవరూ పాటించడం లేదు. అలాగే ప్రైవేట్ ఆస్పత్రులకు అనుబంధంగా ఉన్న మందుల దుకాణంలో కూడా జనరిక్ మందులు విక్రయించే ఏర్పాటుచేయాలి. నిబంధనలకు పాతరేసే కార్పొరేట్ ఆస్పత్రులపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి. ●

# పదోన్నతులే కాదు! పాఠశాలల్ని ఉన్నతీకరించాలి

ప్రభాకర్ కస్తూరి

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రభుత్వపాఠశాల విద్యారంగం దశను దిశను మార్చడానికి ప్రయత్నించడం అభినందించదగ్గ అంశం. అందులో భాగంగా గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన ప్రమోషన్లు బదలీల ప్రక్రియను కొనసాగించడం ద్వారా సుమారు ముప్ఫైవేల మంది టీచర్లకు పదోన్నతి కల్పించడం ప్రభుత్వ విద్యారంగ చరిత్రలో చారిత్రాత్మకమైనది. ఇన్నివేల ప్రమోషన్లు ఇచ్చినా వేలాది మంది బదలీలు జరిగినా పాఠశాల విద్యారంగంలో పర్యవేక్షణ లేకపోవడం వల్ల మొత్తం విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా కొనసాగుతున్నది. 500కుపైగా మండల విద్యాధికారి పోస్టులు 60కిపైగా డిప్యూటీ డిఇఒ పోస్టులు, 30 దాకా జిల్లా విద్యాశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వ విద్యారంగం నానాటికీ పర్యవేక్షణ లేమితో కూనారిల్లిపోతున్న వాస్తవాన్ని ఉపాధ్యాయ సంఘాలు గుర్తించవలసి ఉన్నది. అందుకు ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఈ ఖాళీలతోపాటు ట్రైడ్ లెక్చరర్స్, జేఎల్స్, ప్రమోషన్లకు సంబంధించిన అంశాలను కూడా పరిష్కరించాల్సి ఉన్నది. అలాగే పర్యవేక్షకులు లేరన్న కారణంతో పదోన్నతి పొందిన టీచర్లు తమ విధ్యుక్తధర్మాన్ని విస్మరిస్తే తాముపొందుతున్న జీతాలకు తమ బడిలో విద్యార్థులకు నాణ్యమైనవిద్య అందలేకపోతున్న పిల్లలకు ద్రోహం చేస్తున్నట్లే. ఇన్ని వేల ప్రమోషన్స్ ఇచ్చామని ప్రభుత్వం, ప్రమోషన్లు వచ్చాయని సంతోషంలో టీచర్లు విద్యారంగం ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను గుర్తించకపోతే విద్యార్థులకు భవిష్యత్తుకు ద్రోహంచేసిన వాళ్లవుతారు. పది మంది పిల్లలు లేని బడిలో కూడా ఓ ఉపాధ్యాయున్ని, 50మంది లేని హై స్కూళ్లలో ఓపానల్ హెడ్మాస్టర్‌ని సబ్జెక్టుకు టీచర్నిచ్చిన విద్యార్థుల సంఖ్య పెరగకపోవడానికి ఉన్నతమైన ఫలితాలు రాబట్టలేకపోవడానికి కారణాలను ఈ సందర్భంగా అన్వేషించవలసి ఉన్నది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్‌మీడియం అమలు చేయకపోవడం వల్ల విద్యార్థుల సంఖ్య తరిగిపోతున్నదని వాపోయిన ఉపాధ్యాయ సంఘాలు గతంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంవల్ల అన్ని పాఠశాలలు ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలుగా మారినప్పటికీ నేడు గత సంవత్సరాల కంటే భిన్నంగా విద్యార్థులసంఖ్య తగ్గడానికి తగిన కారణాలను అన్వేషించవలసి ఉన్నది. ఇటీవల అసర్ నివేదిక ప్రకటించినట్లుగా కనీసం 8వతరగతి విద్యార్థులు ఐదవ తరగతికి, ఐదవ తరగతి విద్యార్థులు రెండవ తరగతికి సంబంధించిన కనీస సామర్థ్యాలను పొందలేకపోతున్నారని ప్రకటించింది. గతంలో జరిగిన 'నేషనల్‌అచీవ్మెంట్ సర్వే కూడా విద్యార్థుల కనీస సామర్థ్యాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేయలేదు. తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో 27వ స్థానంలో ఉందని నివేదికలు ప్రకటించడం ఆందోళన కొలిపే అంశం. ఇందుకు టీచర్లను నిందించడం ఒక కారణమైతే, ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యావిధానాలు మరొక కారణమని స్పష్టమవుతుంది. గ్రామాల్లో ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి పాఠశాలమీద పర్యవేక్షణ లేమితో పాటు ఒక్క టీచరు నాలుగైదు తరగతులు బోధించలేని స్థితి, గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో కనీసవసతులలేమి, మంచి నీళ్ల, టాయిలెట్స్ సాధ్యం కాకున్నా కనీసం బ్లాక్‌బోర్డుకు నల్లరంగు వేయించలేని, గోడలకు తెల్లసున్నాలు కొట్టలేని దుర్గతిలో పాడుబడ్డ భవనాల్లా ప్రభుత్వ బడులు ఉండటం ఒక కారణం. పూర్వప్రాథమిక విద్యకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలుకేవలం పిండిబడులుగా పాఠశాలకు దూరంగా కొనసాగడం, వాటిని స్థానిక పాఠశాలలకు అనుసంధానం చేస్తూ ప్రాథమికవిద్యను పరిపుష్టం చేయవలసిఉన్నది. బడిని ఊడ్చడానికి తూడ్వడానికి గంట కొట్టడానికి ఊళ్లో పిల్లల్ని తీసుకురావడానికి సంబంధించిన సిబ్బంది నియామకాన్ని చేపట్టవలసి ఉంది. గతంలో మన ఊరు, మనబడి పేరా ఎంపికైన పాఠశాలలకు నిధులు కేటాయించి అమ్మ ఆదర్శ పాఠశాలలతోపాటుగా ప్రభుత్వం ఆలోచిస్తున్నా సెమీరెసిడెన్షియల్‌గా మార్చవలసి ఉన్నది. అందుకు కొనసాగింపుగా బడికి వచ్చేపిల్లలకు ఉదయాన్నే అల్పాహారం, మధ్యాహ్నం మంచి భోజనం, సాయంత్రం స్నాక్స్ ఇవ్వడం గూర్చి ఆలోచించాలి. గతంలో నెలకొల్పిన మోడల్‌స్కూల్స్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో విద్యారంగాన్ని మరోవైపు నెట్టివేశాయి. అలాంటి ప్రయత్నమే 25ఎకరాలలో అన్ని హంగులతో ప్రభుత్వం నెలకొల్పోబడుతున్న బడులకంటే ఉన్నటువంటి పాఠశాలలను అన్నిహంగుల్లో బలోపేతం చేయాలి. అందులో భాగంగా అన్నిపాఠ శాలలకు ఉచితవిద్యుత్ మంచినీటి సరఫరాటాయిలెట్స్ కంప్యూటర్ విద్య, సైన్స్‌ల్యాబ్లు, మంచి గ్రంథాలయాన్ని నెలకొల్పవలసిఉంది. అలాగే పాఠశాలవిద్య అనంతరం వృత్తి విద్యలవైపు పరిజ్ఞానం పెంపొందించుకొనడానికి అనుకూలంగా ఒకేషనల్ విద్యను కూడా కొనసాగించాలి. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలని మెరుగుపర చాలన్న సంకల్పాన్ని ఆచరణలో చూపించడానికి కృషి చేయాలి. ●

# ప్రజావాక్కు



## మొక్కలు నాటాలి

**వనమహోత్సవం** కార్యక్రమంలో ప్రజలుపౌరులు స్వచ్ఛందంగా మొక్కలునాటాలి. వర్షాలు సరైన సమయానికి పడాలని, ఉష్ణోగ్రతలు తగ్గాలని, మన పర్యావరణాన్ని ఓజోన్ పొరను మనం కాపాడుకోవాలని, దీనికోసం మొక్కల పెంపకం చాలా కీలకమని కలుషితమైన వాతావరణం నిర్మూలించడం చాలాకీలకమని, దీనికోసం చెట్లు చాలా అవసరమని చెట్ల గొప్పతనంపై విద్యార్థులకు ప్రజలను పౌరులు చైతన్యం చేయాలి. వారిని వనమహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని, ప్రతిపౌరుడు తమ బాధ్యతగా పచ్చదనాన్ని పెంచాలని భవిష్యత్తు తరాలకుమంచి పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యతని, దీన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.

-సింగు లక్ష్మీనారాయణ చింతకుంట, కరీంనగర్

## సెలవురోజుల్లో సమావేశాలు వద్దు

**ఇటీవల** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఎస్.సి.ఈ.ఆర్.టి 2024-25 విద్యా సంవత్సరానికి అకడమిక్ క్యాలెండర్ని విడుదల చేసి ఉంది. ఆ క్యాలెండర్ ప్రకారం ఆగస్టు నెలలో 16,17తేదీలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించామని సూచించి ఉన్నారు. కానీ ఆగస్టు 16వ తేదీ హిందూ మహిళలకు అత్యంత ప్రాధాన్యమైన వరలక్ష్మీ వ్రతం కావున చాలా మంది మహిళా ఉపాధ్యాయినిలను దృష్టిలో ఉంచుకొని 16వ తేదీన ఆప్షన్ హాలిడేగా ప్రకటించడం జరిగింది. కావునసాధారణంగా ఎక్కువమంది ఉపాధ్యాయులు ఆరోజు ఐచ్ఛిక సెలవు దినం ఉపయోగించుకుంటారు.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## కేంద్రమే పరిష్కరించాలి

**రెండు** తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులుపరిష్కారం కాని విభజన సమస్యలపై దృష్టిసారించడం అభినందనీయం. అయితే ఇందులో భావోద్వేగాలు, రాజకీయాలు ముడిపడి ఉండటంతో సమస్య పరిష్కారం అంత సులభం కాదు. అసలు మెజారిటీ ప్రజలు విభజనను కోరుకోలేదు. విభజన అంతా అశాస్త్రీయంగా గందరగోళంగా చేశారు. ఇప్పుడు ఇరువురు ముఖ్యమంత్రులు పెద్ద మనసుతో ఒక అడుగు తగ్గిముందుకు వచ్చినా ప్రజలను రెచ్చగొట్టడానికి పనికిమాలిన, పనిలేని రాజకీయ నాయకులకు రెండు రాష్ట్రాల్లోనూ కొదవ లేదు. ఇంకా చెప్పాలంటే ఈ సమస్యలపై దృష్టి పెట్టడం కొరివితో తల గోక్కోవడమే.

-జి. రామకృష్ణ, ఏలూరు జిల్లా

## కోటాలో వాటాపై స్పష్టం చేసిన సుప్రీం

**దళితులకు,** ఆదివాసీలకు అందుతున్న రిజర్వేషన్లపైసుప్రీం కీలకమైన తీర్పువెలువరించింది. దశాబ్దాలుగావివాదాస్పదంగా ఉన్న వర్గీకరణ విషయమై ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం వెలువరించిన తీర్పుఎంతో ప్రాధాన్యతకలది. విద్యా, ఉద్యోగాల్లో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ద్వారా లబ్ధిపొందుతున్న దళితులు, ఆదివాసీల్లో అన్ని ఉపకులాలకు సమానమైన మేలు కలగడం లేదు. కావున ఆయా వర్గాలని గ్రూపులుగా విభజించి ఫలాల్ని పంచాలని, అలా విభజించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందన్నది సుప్రీం తీర్పు. ఈ భావన గత తీర్పులకు భిన్నమైనది. గతంలో ఐదుగురు సభ్యుల ధర్మాసనం, దళితులైనా, ఆదివాసులైనా రాజ్యం దృష్టిలో ఒకే గ్రూపు అని, అలా విభజించే అధికారం ఎవరికీ లేదని చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో అలా జరిగిన వర్గీకరణ చెల్లుబాటు కాదంది.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

## ప్లాస్టిక్‌పై నిషేధం అమలయ్యేదెప్పుడు?

**వాతావరణానికి,** పర్యావరణానికి ప్లాస్టిక్ చేస్తున్న హాని మాటలతో చెప్పడం సాధ్యంకాదు. మానవాళితో పాటు భూమి మీద సమస్త జీవరాశి భవిష్యత్‌ను ఇది సవాల్ చేస్తోంది అని ఐక్యరాజ్యసమితి రెండు దశాబ్దాలక్రితమే మానవాళిని హెచ్చరించింది. అయినా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రపంచ దేశాలు చేపడుతున్న చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఒట్టావాలో గతవారం ప్లాస్టిక్ వినియోగంపైజరిగిన అంతర్జాతీయసదస్సులో ఎలాంటి కార్యాచరణ పథకంపై ఉమ్మడి కార్యాచరణ కుదరలేదు. 192 దేశాలకు చెందిన ప్రతినిధులు వారం రోజుల పాటు సమావేశమై సుదీర్ఘంగా జరిపిన చర్చల్లో ప్లాస్టిక్ నిషేధం గురించి కాదు కదా, కనీసం ఉత్పత్తులపై పరిమితంగా ఆంక్షలు విధించే విషయంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## టీచర్లను ఆరోగ్య పథకంలో చేర్చాలి

**ఎపి** మోడల్ స్కూల్స్ రెగ్యులర్ టీచర్లను ఎన్టీఆర్ ఉద్యోగి ఆరోగ్య పథకం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ పథకంలో చేర్చాలి. హెల్త్‌కార్డులు అందించడం ద్వారా అవసరమైన వైద్యసేవలు పొందేందుకు ప్రభుత్వం ఇచ్చిన 010 పద్దు ప్రక్రియను పూర్తి చేసి అమలు చేయాలి. ఎపిజిఎల్ఐ గ్రూపు ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వం వర్తింపచేసే చర్యలు పూర్తి చేయాలి.

-బి.సురేష్, శ్రీకాకుళంజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# నాణ్యమైన మానవ వనరుల తయారీకి ఏదీ ప్రాధాన్యత?

డా.కె.రమాప్రభ

బడ్జెట్ అనేది ప్రభుత్వ ఉద్దేశ్యం, విధానాలు, ప్రాధాన్యతలు, నిర్ణయాలు, పనితీరును తెలియచేస్తుంది. మన దేశ బడ్జెట్‌ను పెట్టినప్పుడు ఎవరిది వారు చూసుకుంటారు. కోతలు, వాతలు ఆశలు ఏమి ఉన్నాయని. విశ్లేషకులు చెప్పినట్లు ఇది ఒకటి రెండు రోజుల్లో అందరూ మరచిపోతారు. అంతా అంకెల గారడి, బడ్జెట్‌లో చెప్పినది ఖర్చు పెడతారని గ్యారంటీ లేదు. సవరించిన అంచనాసంవత్సరం తరువాత కానీ తెలియదు. అప్పుడు తెలిసినా లాభం ఏమీ ఉండదు. కేటాయించిన బడ్జెట్ అమలుకోసం ఆయా రంగాలపై పార్లమెంట్‌లో చర్చ, బయట పోరాటం జరిగితే ప్రజలకు ప్రయోజనం జరుగుతుంది. మనదేశం అమృతకాలంలో అడుగుపెట్టింది. వికసిత్ భారత్‌కు కట్టుబడి ఉన్నామని అంటున్నారు. కానీ ఇందులో పిల్లలు ఎక్కడ ఉన్నారా అని వెతికి చూడవలసి వస్తున్నది. గత కొన్నేళ్లుగా కేంద్ర బడ్జెట్‌లలో పిల్లల వాటా తగ్గుముఖం పట్టింది. 2012-13లో గరిష్టంగా 4.76 శాతం వాటాను కేటాయించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది 2.5 శాతం కేటాయించారు. ఇది గత సంవత్సరం 2.35 శాతంకంటే స్వల్ప పెరుగుదల. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.26,092 కోట్లు కేటాయించారు. గత యేడాది సవరించిన కేటాయింపులు రూ.25,448 కోట్లు. సాంప్రదాయకంగా, వనరుల కేటాయింపులో పిల్లలు ఎల్లప్పుడూ నిర్లక్ష్యానికి గురి అవుతూనే ఉన్నారు. ఎందుకంటే వారి కోసంవారు అడగలేరు. భారతదేశంలో 48కోట్ల మంది బాలలు అంటే దేశ జనాభాలో మూడోవంతు 18 సంవత్సరాలలోపు ఉన్నారు. ప్రపంచంలోనే అత్యధిక బాలల జనాభా ఉన్న దేశం మనది. భారత రాజ్యాంగం నిర్దేశిక సూత్రాల ద్వారా రాష్ట్రాలు పిల్లలందరికీ ప్రాథమిక హక్కులను అమలు చేయాలి. అంటే విద్య, అభివృద్ధి, ఆరోగ్యం, రక్షణ వంటి వివిధ రంగాలలో పిల్లలకు పథకాల వారీగా కేటాయింపులు చేయాలి. ఇది పిల్లలను సురక్షితంగా ఉంచడానికి, దుర్వినియోగం నుండి వారిని రక్షించడానికి, శారీరక, సామాజిక, మానసిక శ్రేయస్సును పెంపొందించే అవకాశాలను అందించడానికి రాష్ట్రాలకు మార్గనిర్దేశం చేస్తుంది. అందుకు అవసరమైన నిధులు కేటాయించి అమలు చేయడం ద్వారానే సాధ్యం అవుతుంది. కానీ మనదేశంలో పిల్లల పరిస్థితి చూస్తే చాలా ఆందోళనకరంగా ఉంది. 2022లో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదించిన ప్రకారం భారతదేశంలో పిల్లల దుర్వినియోగం కేసులు 8.7శాతం పెరిగాయి. దేశవ్యాప్తంగా ఇళ్లు, పాఠశాలలు, పిల్లల సంరక్షణ సంస్థలు, కార్యాలయాలు, కమ్యూనిటీల్లో పిల్లలపై హింస జరుగుతున్నది. ఇందులో లైంగిక వేధింపులు, అపహరణ, హత్య, బాల్యవివాహాలు, ఇతర నేరాలు ఉన్నాయి. చైల్డ్ రైట్స్ అండ్ యు విశ్లేషణ ప్రకారం భారతదేశంలో పిల్లలపై జరుగుతున్న నేరాలలో కిడ్నాప్, అపహరణలు 46శాతం ఉన్నాయి. లైంగిక హింస 2016నుండి 2022 వరకు 96శాతం పెరిగింది. బాలలపై జరిగే అత్యాచార పోక్సో కేసులు పరిష్కారానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులలో జనవరి 2023 నాటికి 243,000 కేసులు



పెండింగ్‌లో ఉన్నాయి. ఇంకోవైపు దేశంలో బాలలు చేస్తున్న నేరాలు పెరుగుతున్నాయి. మైనర్ పిల్లల్లో 40లక్షల మంది గంజాయి, నల్లమందు, 30 లక్షల మంది మద్యం, మరో 72 లక్షల మంది వివిధ రకాల మత్తు పదార్థాలు, స్థానిక మద్యం తీసుకుంటున్నట్లు గతసంవత్సరం కేంద్రప్రభుత్వం పార్లమెంట్ నివేదించింది. ఈ మత్తుపదార్థాలకు అలవాటు పడిన బాలలు చేస్తున్న నేరాలు 2001 నుండి 2021 నాటికి 74శాతం పెరిగినట్లు జాతీయ నేరపరిశోధన ప్రకటించింది. ఇంతపెద్దస్థాయిలో నేరాల సంఖ్య పెరగడం తీవ్ర ఆందోళనకరం. కోటిమంది బాలలు బాలకార్మికులుగా ఉన్నారు. సుస్థిరతర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 2025కి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యం అందుకోలేని లక్ష్యంగా మిగిలిపోతుంది. రెండు దశాబ్దాల విద్యాహక్కు చట్టం తర్వాత 4.3కోట్ల మంది స్కూల్ విద్యకు దూరంగా ఉన్నారు. భారతదేశంలో దాదాపు 2.4కోట్ల బాల వధువులు ఉన్నారని అంచనా. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఆరు కోట్ల బాల్య వివాహాల్లో 40 శాతం భారతదేశంలోనే జరుగుతున్నాయని జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వేఐదు అంచనావేసింది. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఉమెన్ ప్రకారం ప్రపంచంలో బాల్యవివాహాల రేటులో భారతదేశం పద్నాల్గోవ స్థానంలో ఉంది. జనాభాలో మూడోవంతు ఉన్న బాలలకు ప్రభుత్వం చేసిన కేటాయింపులు సముద్రంలోనీటిబొట్టు లాంటిది. సమాజం తన పిల్లలతో ప్రవర్తించే విధానం ఆ సమాజం ఆరోగ్యాన్ని తెలియచేస్తుంది. సమాజంలోని అత్యంత దుర్బలమైన వర్గాలైన పిల్లలపై ఏ రూపంలోనైనా, ఏ సంఖ్యలోనైనా నేరంజరిగినా, అది పిల్లలకు మాత్రమేకాకుండా మొత్తం సమాజం శ్రేయస్సుకు హానికరం. పిల్లలపై నేరాలు ఆందోళనకు ప్రధాన కారణం. భారతదేశంలో సమర్థవంతమైన వ్యవస్థలు అవసరం. బాల నేరాలను అరికట్టడానికి ప్రభుత్వాలు పెద్దఎత్తున ప్రచారకార్యక్రమాలు నిర్వహించాలి. కుటుంబ సభ్యులతోపాటు పోలీసు వ్యవస్థ ఈతరహానేరాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధపెట్టాలి. అందుకు అవసరమైన సిబ్బందిని నియమించాలి. మేధావులు, ప్రజాతంత్ర వాదులు నేరం జరిగినప్పుడు స్పందించడం కాకుండా బాలల వికాసానికి అవసరమైన విజ్ఞాన, వినోద కార్యక్రమాలను ప్రోత్సహించాలి. బాలల భవితను కాపాడుకోవడంలోనే సమాజ భవిష్యత్ ఉంది. తమ పిల్లలభవిష్యత్‌పై చింతలేకుండా ఉండేందుకు ఎన్‌పిఎస్ వాత్సల్య పేరుతో సరికొత్త పథకం ప్రకటించింది. మైనర్ల కోసం జాతీయ పెన్షన్‌పథకాన్ని ప్రకటించింది. మైనర్ పిల్లలు పెద్దవారైన తరువాత అంటే 18 సంవత్సరాలు వచ్చిన తర్వాత ఈ ప్లాన్ సాధారణ ఎన్‌పిఎస్‌కి మారుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పెన్షన్ ప్లాన్‌ను ముందుగానే తీసుకోవచ్చు. పిల్లల సంక్షేమం, ఆర్థిక భద్రత గణనీయమైన అభివృద్ధి సాధిస్తుంది అని ప్రకటించారు. ఈ పథకం పిల్లల భవిష్యత్తు శ్రేయస్సుపట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇదేదో గొప్ప పరిష్కారం అన్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ఖర్చు ఇందులో ఏముంది. ప్రజల కొనుగోలు శక్తి లేనప్పుడు భవిష్యత్ పెన్షన్ కోసం ఇప్పటి నుంచి పొదుపు చేసుకోగలిగే వారు ఎంతమంది ఉన్నారు. విద్య, అభివృద్ధి, ఆరోగ్యం, రక్షణ వంటి వివిధ రంగాలలో పిల్లలకు పథకాల వారీగా కేటాయింపులు పెంచకపోతే బాలలో కూడా అసమానతలు పెరుగుతాయి. ఇది ఆర్థికంగా వెనుకబడిన వారు మరింత వెనుకబడడానికి దోహదం చేస్తుంది. పిల్లలు దేశ పెట్టుబడి. నాణ్యమైన మానవ వనరులు దేశ అభివృద్ధికి దోహదపడతాయి. అవసరం కూడా. ఈబడ్జెట్ 2024-25 బాలల జీవితాలను మెరుగుపరచడానికి, సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి అనుగుణంగా లేదు. ●

గుంటూరు వార్త

# కార్యకర్తలే తెదేపాబలం

## -ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెమ్మసాని

**గుంటూరు క్రైమ్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** నీతి నిజాయితీ స్వచ్ఛతకు ఎన్టీఆర్ నిలువెత్తు నిదర్శనం. 40ఏళ్ళ టిడిపి ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదిరించి నిలబడిందంటే కార్యకర్తలు, నాయకులే కారణం, అని గ్రామీణ



అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర అన్నారు. గుంటూరులోని 39వ డివిజన్, మారుతీనగర్‌లో టిడిపి సీనియర్ కార్యకర్త సింగిశెట్టి వీరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని పెమ్మసాని చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేకరులతో పెమ్మసాని మాట్లాడుతూ కార్యకర్తలను ఆదుకోవడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామన్నారు. స్థానికంగా రోడ్లు, డ్రైన్లు తదితర సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని, కార్పొరేషన్ కమీషనర్‌తో మాట్లాడి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని వివరించారు. వైసీపీ కార్పొరేటర్‌లను కూడా కలుపుకుంటూ వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గల్లా మాధవి, మహ్మద్ నసీర్ అహ్మద్, టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, టిడిపి నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, టిడిపి బిసి నాయకులు నిమ్మల శేషయ్య, మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని పాల్గొన్నారు.

# రాజధాని అమరావతికి కేంద్రం గజిట్ విడుదల చేయాలి

**గుంటూరు విద్య, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కేంద్రం గజిట్ విడుదల చేయాలని అమరావతి రైతు ఐక్య కార్యచరణ సమితి అధ్యక్షుడు మాదాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక చంద్రమౌళి నగర్‌లోని కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. 2024ఎన్నికల విజయంతో కూటమి విజయం సాధించిన తర్వాత ఐక్యకార్యాచరణ సమితి మొదటి సమావేశం ఇదేనని తెలిపారు. అమరావతి ఉద్యమంలో అసువులు బాసినవారికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ అమరావతి రాజధాని అభివృద్ధి కోసం నిధులు మంజూరు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా ఉండటం ముదావహం అని పేర్కొన్నారు. అమరావతి ఐక్య కార్యాచరణ సమితి హక్కులపై కూటమి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు ఇవ్వడానికి సిద్ధం అని తెలపడం సంతోషంగా ఉంది. కేంద్రం అమరావతికి గెజిట్, బౌండరీలు అనగా హద్దులు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. గత 5సంవత్సరాల వైసీపీ విధ్వంసకర పాలన నుంచి అమరావతి అభివృద్ధి వైపు పరుగులు పెట్టడానికి సిద్ధమైన రైతులు ఆనందం వ్యక్తంచేశారు. రాబోయే రోజుల్లో అమరావతి అభివృద్ధి ప్రణాళికను ఎలా చేస్తారనే విషయాలపై ముఖ్యమంత్రి తో సమావేశం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగు తున్నాయి. సిఆర్డిఏ లో ఉన్న సమస్యలపై సవరణలు చేయాల్సినవి ఉన్నాయని వాటిపై ప్రత్యేకదృష్టి పెట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. గత 8సంవత్సరాల క్రితం విజయదశమి రోజున జరిగిన అమరావతి శంకుస్థాపన తర్వాత రైతులకు టిడిపి హాయాంలో మాత్రమే పనులు ముమ్మరంగా జరిగాయి. ఇప్పటి కూటమి



ప్రభుత్వం త్వరలోనే రైతులకు ఇచ్చిన ప్లాట్స్ కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం మరికొన్ని సవరణలు చేయాల్సి ఉంది. రాజధాని ఉద్యమంలో పెట్టిన కేసులను ఎత్తివేయాలి. అమరావతి అభివృద్ధి పేరుతో కొంతమంది మోసగాళ్ళు భూముల ధరలు ఆకాశంలో ఉన్నాయని అక్రమ ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో సభ్యులు ధనేకుల రామారావు, బెల్లంకొండ నరసింహారావు, కొమ్మినేని సత్యనారాయణ, చలపతిరావు, బాలమురళీ, జమ్ముల శ్యాంకిషోర్, సతీష్ కొండపాటి, రాజేంద్ర పాల్గొన్నారు.

# లంక గ్రామాల్లో పర్యటించిన జాయింట్ కలెక్టర్

**కొల్లూరు, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :** ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానదికి సోమవారం రెండు లేదా మూడు లక్షల క్యూసెక్కులు వరద నీరు వదలడం కారణంగా కొల్లూరు మండలంలోని లోతట్టు ప్రాంతాలైన లంక గ్రామాలను బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న లంక గ్రామ ప్రజలతో మాట్లాడుతూ కృష్ణానది వరద నీరు కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట రేపలెల ఆర్డీవో హేలా షారోన్, జిల్లా మండల స్థాయి అధికారులు, విఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.



# గృహనిర్మాణ లబ్దిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటునిస్తాం : మంత్రి మనోహర్

**తెనాలి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో గత ప్రభుత్వం భూములు కొనుగోలు చేసి లే ఔట్లను ఏర్పాటు చేసిన విధానం లోప భూయిష్టమైన వాటిని సవరించి లబ్ధిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తమ దృష్టికి వచ్చిన గృహనిర్మాణ దారుల సమస్యలను పరిష్కరించే కార్యచరణలో భాగంగా ఆదివారం మంత్రి నాదెండ్ల మనోహర్ పెదరావూరు లేఔట్, శిరిపురం లే ఔట్‌లలో పరిశీలించి లబ్ధిదారుల సమస్యలను తెలుసుకున్నారు. ఆయా లే ఔట్లలో నిర్మించిన గృహాలు పూర్తి కాకపోవడానికి గల కారణాలను తెలుసుకున్నారు. లోపాలను సవరించే విధంగా అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ క్రమంలో మంత్రి మనోహర్ దృష్టికి లబ్ధిదారులు వారి వారి సమస్యలను ఎకరువుపెట్టారు. పట్టా ఇచ్చారు కానీ, స్థలం ఎక్కడ ఉన్నది చూపించలేదని కొందరు, గృహనిర్మాణ విషయంలో ప్రభుత్వం ఇచ్చే



ఆర్థిక వెసులుబాటు చాలక అప్పుచేసి గృహనిర్మాణం చేసుకుని మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని కొందరు, వారి సమస్యను మంత్రి మనోహర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తారని హామీ ఇచ్చారు. వారి సమస్యల పరిష్కారం కోసం తెనాలి కార్యాలయంలో ఒక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అంతర్గత రోడ్లు, త్రాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు అందించేందుకు అధికారులకు తగు సూచనలు చేశారు. పెదరావూరు లే ఔట్ పరిశీలనలో మంత్రి మనోహర్ లబ్ధిదారులతో మమేకమవుతూ వాస్తవ పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేశారు. లోపాలు ఎక్కడ జరిగాయి అన్నదానిపై ఆరాతీశారు. గత ప్రభుత్వం ప్రైవేటు భూములు ఇళ్ళ స్థలాల పంపిణీ ద్వారా వారి ప్రయోజాలను నెరవేర్చుకున్నారని అన్నారు. ప్రస్తుతం లబ్ధిదారులకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు త్వరిత గతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న, తహశీల్దార్ గోపాలకృష్ణ, హౌసింగ్ విభాగం అధికారులు, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వ్యక్తి పై రాడ్లతో దాడి

## -దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు - మరొకరికి స్వల్ప గాయాలు

**గురజాల ఆగస్టు 4, ప్రభాతవార్త :** వ్యక్తిగత కక్షల నేపధ్యంలో వ్యక్తిపై రాడ్లతో దాడిచేసి గాయపరిచిన ఘటన జంగమహేశ్వరపురంలో ఆదివారం చోటుచేసుకుంది. సిఐ బాలకృష్ణ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మోరవబోయిన సోమయ్యపై బవనాసి





అచ్చిరెడ్డితోపాటు మరికొంతమంది రాడ్లతో కాళ్ళపై కొట్టడంతో గాయాలపాలైన వ్యక్తిని స్థానికుల సహాయంతో గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం నరసరావుపేట వైద్యశాలకు తరలించినట్లు పేర్కొన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 21న జరిగే భారత్‌బంద్‌ను విజయవంతం చేయండి

గుంటూరు విద్య, ఆగస్టు 4, ప్రభాతవార్త : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపైన ఈనెల 21న జరిగే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం నిబంధనలకు వ్యతిరేకంగా నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర సర్కార్ రాజకీయ ప్రయోజనాలకు కట్టుబడి ఈ తీర్పు ఇచ్చారని ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లో క్రిమిలేయర్ ను అమలు చేయాలని కుట్రలతో ఈ తీర్పు వెనుక మొత్తం రిజర్వేషన్‌నురద్దు చేసేసామాజిక కుట్రలు దాగి ఉన్నాయని ఆరోపించారు. పార్లమెంట్, భారత రాష్ట్రపతి ప్రమేయం లేకుండా ఉద్దేశ్య పూర్వకంగానే ఆర్టికల్ 341కు వ్యతిరేకంగా జరిగిందన్నారు. ఆర్టికల్ 14,15,16 ఆర్టికల్‌లను వక్రీకరిస్తూ ఈ కేసులో తీర్పు ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు లేని అధికారాలను సుప్రీంకోర్టుకు లేని అధికారాలను ఉపయోగించుకొని ఈ తీర్పును కాంగ్రెస్ సహాకారంతో నరేంద్ర మోడీ తీర్పు చెప్పించారన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ బెంచ్ ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక తీర్పును మొత్తం యావత్ దేశంలోని ఎస్సీ, ఎస్టీ దళిత సమాజం మొత్తం వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ఉత్తర భారత్‌లో పెద్దఎత్తున తిరుగుబాటు లేచిందని తెలిపారు. సుప్రీంకోర్టు



సమావేశంలో మాట్లాడుతున్న దళిత బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ స్వరూప్

ఇచ్చిన తీర్పును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భారత్ బంద్‌కు దళిత బహుజన సంస్థలు, రాజకీయ పార్టీలు, ఉద్యమ సామాజిక ప్రజా సంఘాలు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. బంద్‌ను ఉధృతం చేయాలని, దళితుల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాలమహానాడు జాతీయ కేంద్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ వి.ఎల్.రాజు, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు జె.ఎన్.రావు, ఏపి రాష్ట్ర అధ్యక్షులు బండి ఈశ్వర్, జాతీయ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ భాస్కరరావు, దళిత బహుజన పార్టీ తెలంగాణా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరి వసంత్‌రావు, ఏపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ఉప్పాడ శ్రీరామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కలలు కన్న ప్రతి పేదవాడికి న్యాయం చేస్తా...

## ఆహార, పౌరసరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్

**కొల్లిపర, అగష్టు 4 ప్రభాతవార్త:** సొంతింటి కోసం కలలు కన్న ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

చేస్తామని...వచ్చే ఉగాది నాటికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం నింపుతామని ఆహార, పౌరసరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు. ఆదివారం మండల పరిధిలోని దావులూరులో ఇళ్ళస్థలాలను..గృహ నిర్మాణాలను అధికారులతో కలసి పరిశీలించారు. లబ్ధిదారుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రజా ధనాన్ని కొల్లగొట్టి సొంత ఆస్తులను పెంచుకోవటానికే గత పాలకులు జగనన్న కాలనీలు పథకం తీసుకొచ్చారే గాని పేదలకు మేలు చేయటానికి కాదన్నారు. పేదల ఇళ్ళ స్థలాల కోసం భూముల కొనుగోలును..గృహ నిర్మాణాలలోనూ భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. జగనన్నకాలనీలు ఎక్కడా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దావులూరు లేఔట్‌లో రోడ్డు నిర్మాణం కోసం రూ.10 లక్షలు నిధులు కేటాయిస్తామన్నారు. దావులూరు లేఔట్‌కు తప్పకుండా మౌళిక వసతులు కల్పించి ఆదర్శవంతమైన కాలనీగా తీర్చి దిద్దుతానన్నారు. సమావేశంలో తహశీల్దార్ గుమ్మడి సిద్దార్ధ, హౌసింగ్ ఈఈ భాస్కరరావు, డీఈ రఫీఉల్లాఖాన్, ఏఈ సుబ్బారావు, ఓఎస్‌డి ఏసురత్నం, ఈఓపిఆర్‌డి పూర్ణశంకరరావు, వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శకుంతల నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నకరికల్లు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** శకుంతల నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో మండలంలోని చేజర్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. వైద్య శిబిరానికి గ్రామంలోని వంద మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. వారికి హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఐలా శ్రీనివాస , డాక్టర్ పి.ఎస్.దత్తు లు వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. శకుంతల జనరల్ మరియు గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పటల్ అందిస్తున్న వైద్యసేవలను ఈ సందర్భంగా డాక్టర్ ఐలా శ్రీనివాస్ వివరించారు. తమ వైద్యశాల ఆధ్వర్యంలో పేద రోగులకు సైతం తక్కువ ఖర్చులతో అత్యాధునిక వైద్యసేవలను అందించడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా జనరల్ వైద్యంతో పాటు పొట్టలోకి పొరపాటున వెళ్ళే వస్తువులను ఎటువంటి ఇబ్బంది లేకుండా, కుట్లు, కోతలు లేకుండా వెలికితీయడం జరుగుతుందన్నారు. అదే విధంగా విష జ్వరాలు, పాయిజన్, కామెర్లు, గ్యాస్, 24 గంటల కడుపునొప్పి, ఎర్నియా తదితర సమస్యలకు వైద్యసేవలను అందిస్తున్నట్లు ఈ సందర్భంగా డాక్టర్ ఐలా శ్రీనివాస్ తెలియజేశారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి

**రాజుపాలెం, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండలంలోని అంచులవారిపాలెం గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఓ యువ రైతు నూకల హరిబాబు మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. మృతుని తల్లిదండ్రులు ఇచ్చిన సమాచారం మేరకు పొలంలో విద్యుత్ మరమ్మత్తుల నేపథ్యంలో విద్యుత్ అధికారులు అనుపాలెం గ్రామంలో ప్రైవేట్ వ్యక్తితో మరమ్మత్తులు నిర్వహిస్తున్న క్రమంలో కరెంట్ స్తంభం ఎక్కిన



ప్రైవేట్ వ్యక్తి క్రింద ఉన్న రైతు హరిబాబుని కరెంటు లేదు అని చెప్పి కింద ఉండు అనగా ఆ సందర్భంలో కరెంట్ తీగకు లివిస్ ఒక్కసారి వచ్చి హరిబాబు కి తగలడంతో కిందపడిపోయాడు. వెంటనే పిడుగురాళ్ళలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు హరిబాబును తరలించి చికిత్స చేస్తుండగా చనిపోవడం జరిగింది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రికార్డు స్థాయిలో జనసేన సభ్యత్వాలు నమోదు

గుంటూరు కల్చరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త : రికార్డు స్థాయిలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కావడం హర్షణీయమని జనసేన పార్టీ ప్రత్తిపాడు ఇన్‌చార్జి కొర్రపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పత్తిపాడు నియోజకవర్గంలో నాలుగో విడత జనసేన క్రియాశీల సభ్యత్వాలు 1000పైచిలుకు సభ్యత్వాలు 47వ డివిజన్ గోరంట్లకు జనసైనికులు పూర్తిచేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జనసేనాని పవన్



జనసైనికుల్ని సత్కరిస్తున్న కొర్రపాటి నాగేశ్వరరావు తదితరులు

కళ్యాణ్ పిలుపునందుకొని జన సైనికులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నారన్నారు. పార్టీ నూతన సభ్యత్వాలు తీసుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. సభ్యత్వం పొందిన వారికి రూ.5లక్షల భీమా భరోసా పార్టీ కల్పిస్తుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని గోరంట్లలో రికార్డు స్థాయిలో జనసేన సభ్యత్వాలు నమోదు కావడం స్ఫూర్తిదాయకమన్నారు. అత్యధిక సభ్యత్వాలు నమోదుకు కృషిచేసిన జనసైనికులు చిక్కం శరత్‌కుమార్, తోటకూర విజయ్, పరిమిశెట్టి కిషోర్‌లను కొర్రపాటి నాగేశ్వరరావు సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో 47వ డివిజన్ జనసేన పార్టీ కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, గుంటూరు నగర ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు, నగర ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి ఉదయ్, జనసేన నాయకులు యర్రంశెట్టి రాజేష్, అల్లాడి సంతోష్, సుంకే నాగరాజు, చిక్కం ఆదినారాయణ, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వాహనదారులకు కౌన్సిలింగ్

**సత్తెనపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** సత్తెనపల్లి సి.ఐ. శ్రీనివాసరావు, ఎస్.ఐ. సంధ్యారాణిలు ఆదివారం వాహనదారులకు కౌన్సిలింగ్



నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. రోడ్లపై ఇష్టారాజ్యంగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, సి బుక్ కలిగి ఉండాలన్నారు. చట్ట ప్రకారం నడుచుకోవాలన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ద్విచక్ర వాహనాలను సీజ్ చేస్తామని పట్టణ సి.ఐ. శ్రీనివాసరావు, ఎస్.ఐ. సంధ్యారాణిలు హెచ్చరించారు.

# విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం

నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణానికి చెందిన పగడాల హేమాన్విత అనే విద్యార్థినికి ఆదివారం దాతలు ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక కృష్ణవేణి మహిళా డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హేమాన్విత బిఎస్సీ కంప్యూటర్స్ ద్వితీయ సంవత్సరం చదువుతుందన్నారు. ఈమె తల్లిదండ్రులు ఇద్దరు దీర్ఘకాలిక వ్యాధులతో మృతిచెందడం జరిగిందన్నారు. అనాథలైన ముగ్గురు పిల్లలు దాతల సహాయంతోనే చదువుకుంటున్నారని తెలిపారు. సత్యసాయి సేవా సమితి మనుస్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ద్వితీయ సంవత్సరం ఫీజు రూ.28 వేలను చెల్లించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి శ్రీనివాసరావు, నాగరాజు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వాస్క్యులర్ డే సందర్భంగా "వాక్‌థాన్"

**గుంటూరు స్పోర్ట్స్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** జాతీయ వాస్క్యులర్ డే సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుండి మదర్ థెరిస్సా కూడలి వరకు వాక్‌థాన్ నిర్వహించారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పాల్గొని రక్తనాళాల ప్రాముఖ్యతను వివరించారు. అందరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలన్నారు. డిఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ రక్తప్రసరణ అనేది చాలా ముఖ్యమైందని, మన శరీరంలో నల్లటి మచ్చలు కనబడితే వాస్క్యులర్




వైద్యులను సంప్రదించాలన్నారు. డాక్టర్ నూతక్కి శ్రీనివాస్ రావు ప్రెసిడెంట్ ఐఎంఎ మాట్లాడుతూ వాయిస్ కలర్ సర్జరీ ప్రాముఖ్యతను తెలియపరిచారు. కార్యక్రమ నిర్వాహకులు వాస్కులర్ సొసైటీ ఆఫ్ తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ తరపున డాక్టర్ విజయ్‌కుమార్ వాస్క్యులర్ సర్జన్ మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను మధుమేహం ఉండి ఒంటిమీద ఏదైనా నల్లటి మచ్చలు కనబడితే ఖచ్చితంగా వైద్యులను సంప్రదించాలని కోరారు. డాక్టర్ సురేష్‌రెడ్డి తుపాకుల, నాగులపాటి సురేంద్ర పాల్గొని కార్యక్రమం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్వప్న కందిమళ్ళ ఉర్రూతలూగించే జుంబా ఫిట్‌నెస్‌ని ప్రదర్శించారు. మహమ్మద్ షఫీఉల్లా తన విద్యార్థులతో కలసి యోగా ప్రదర్శించారు. ఎమ్మెల్యే గల్లా మాధవి, డిఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ ఐఎంఎ మరియు నగరంలోని వివిధ కళాశాలల నుంచి వైద్యశాలల నుంచి వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం

**సత్తెనపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** పట్టణ పరిసర ప్రాంతాల్లో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా స్నేహితులు అందరూ ఒక చోటకు చేరి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టుకోవడంతో పాటు దూర ప్రాంతాలలో ఉన్న వారికి ఒకరికొకరు శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. అలాగే స్నేహితుల దినోత్సవం, అమావాస్య కావడంతో పలువురు ఆలయాలకు చేరుకొని స్వామివార్లకు, అమ్మవార్లకు పూజలు నిర్వహించారు.

# రాష్ట్రంలో బంగారు వర్తకుల సమస్యల పరిష్కారానికి కృషి

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బంగారు వర్తకులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి తమశక్తివంచెన లేకుండా కృషి చేస్తామని ది ఏపి బులియన్ గోల్డ్ సిల్వర్ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ అన్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలంలో అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ హాజరై మాట్లాడారు. నంద్యాల జిల్లా అసోసియేషన్ రాష్ట్రంలోని అన్ని అసోసియేషన్‌లతో పాటు పని చేస్తుందన్నారు. అన్ని జిల్లాల అసోసియేషన్‌ల కన్నా మిన్నగా సమస్యలపై స్పందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కార్యవర్గాన్ని గౌరవించుకోవడం వారికి సాంప్రదాయంగా వస్తుందన్నారు. మంచి నాయకత్వంతో ముందుకు వెళ్తున్న నంద్యాల అసోసియేషన్‌కు ఎల్లప్పుడు రాష్ట్ర కార్యవర్గం తరపున సహాయ సహకారాలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం దృష్టికి వర్తకుల సమస్యలను తీసుకెళ్తామన్నారు. వ్యాపారుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఈ సందర్భంగా ది ఏపి బులియన్ గోల్డ్ సిల్వర్ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ తెలియజేశారు.

# క్లిష్టతరమైన గుండె రక్తనాళాల స్టంట్ అమరికపై డాక్టర్ కృష్ణకాంత్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్

నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త : క్లిష్టతరమైన గుండె రక్తనాళాల స్టంట్ అమరిక గురించి ప్రముఖ గుండె వైద్య నిపుణులు, శ్రీదత్త సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఎం.డి. డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ ఆదివారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. 55 సంవత్సరాల మహిళకు గుండెలో కుడి రక్తనాళం కనిపించక వ్యాధి నిర్ధారణ కొరకు సిటీ యాంజియోగ్రామ్ పరీక్షను చేశామన్నారు. నాలుగు గంటల పాటు శ్రమించి పుట్టుకతోనే కుడి రక్తనాళం వైకల్యంతో ఉన్నదని గుర్తించామన్నారు. ఎడమ దమణి నుండి విడిపోయి వస్తున్నదని నిర్ధారించామన్నారు. ఇటువంటి క్లిష్టతరమైన సమస్యలకు సాధారణంగా వాడే వైద్య పరికరాలతో చికిత్స నిర్వహించలేమని గ్రహించామన్నారు. అయితే ఎంతో శ్రమించి స్టంట్ అమరికను విజయవంతంగా ఏ విధంగా అమర్చామో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ వివరించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

## -ఎస్‌సి సెల్ నాయకులు

నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణ విషయంలో మాట నిలుపుకొన్నారని తెలుగుదేశంపార్టీ ఎస్‌సి సెల్ నాయకులు, చైతన్య మాదిగ మహాశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు కుంపటి రవి అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చాలా సంతోషమన్నారు. వర్గీకరణ ద్వారా దళిత ఉప కులాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. గత ఎన్నికలలోతన ఎన్నికల మ్యానిఫెస్టోలో వర్గీకరణ అంశాన్ని పెట్టిరని గుర్తు చేసారు. అందుకు తగిన విధంగా సియం చంద్రబాబు కృషి చేసారని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ అలుపులేని విధంగా పోరాటం చేసారని పేర్కొన్నారు. సియం చంద్రబాబునాయుడుకు మాదిగజాతి రుణపడి ఉంటుందని నాయకులు కుంపటి రవి తెలిపారు.

# తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం గుంటూరు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**గుంటూరు విద్య, ఆగస్టు 04, ప్రభాతవార్త :** తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం గుంటూరు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం పాతగుంటూరు వినోబా నగర్‌లోని హిందూ ఎయిడెడ్ యుపి స్కూల్లో సంఘ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా మరదాప చంద్రశేఖర్‌రావు, అధ్యక్షులుగా పసల బాలస్వామి, ప్రధాన కార్యదర్శిగా పాలేటి జగదీష్, ఉపాధ్యక్షులుగా లింగాల వీరయ్య, కోశాధికారిగా చిలక నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా కారసాని శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలిగి అంకం నిర్మల మేరీలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు తల్లపనేని రామారావు పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఏ.మోహనరావు, ఉపాధ్యక్షులు ఎం.రాంబాబు రాష్ట్ర డిప్యూటీ అధ్యక్షులు జివిఆర్కే ఎస్ ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా నూతన కార్యవర్గం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. 84,117జీవోలను రద్దు చేయాలని, టీచర్లకు హెల్త్‌కార్డులను ఇవ్వాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని తీర్మానించారు. ఉద్యోగులందరికీ ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా సంఘం ధన్యవాదాలు తెలిపింది. జిల్లా అధ్యక్షులు పసల బాలస్వామి మాట్లాడుతూ సంఘం ఐకమత్యంతో ఉండి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఘన సత్కారం జరిగింది.

# సాగర్ ఆయకట్టు రైతుల్లో వెల్లువెత్తిన ఆనందోత్సవం

**సాగునీరు విడుదలకు ప్రభుత్వం నుంచి రాని ఆదేశాలు**
**జలాశయానికి పెరుగుతున్న నీటిమట్టం**
**రైతులకు సాగునీరు అందించాలని సీపీఐ డిమాండ్**

**కారంపూడి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టు రైతుల్లో ఆనందం వెల్లువెత్తుంది. ఎగువ నుండి నీరు భారీగా చేరుతుండటంతో ఈ ఏడాది వరిపంట సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. వర్షాభావ పరిస్థితులు సానుకూలంగా ఉండటంతో రైతులు పంటసాగు చేసుకునేందుకు ఇప్పటికే తమ పొలాలను సిద్ధం చేసుకున్నారు. ప్రతి ఏటా జులై, ఆగస్టు మాసాల్లో సాగర్ కుడి కాలువకు నీరు విడుదల చేసేవారు. గత ఏడాది నీరు విడుదల చేయకపోవడంతో రైతులు బోర్ల కింద మాత్రమే వరి పంట సాగు చేశారు. 13 వేల హెక్టార్లలో వరి పంట సాగు చేసేందుకు రైతన్నలు సంసిద్ధమయ్యారు. సాగర్ ఆయకట్టులోని 11,19,614 ఎకరాల భూమి సాగులో ఉండటంతో పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాలోని కొన్ని గ్రామాలు ప్రకాశం జిల్లాలోని చివరి భూముల వరకు సాగర్ నీటి అందుతుంది. సాగర్ జలాయం పూర్తి నీటిమట్టం 590 అడుగులు ఉండగా, శ్రీశైలం జలాయం నుంచి సాగర్‌కు భారీగా నీరు చేరడంతో 575 అడుగులకు చేరినట్లు జలవనరుల శాఖ అధికారులు నుండి తెలుస్తుంది. సాగర్ కుడి కాలువకు నుండి ఇప్పటికే అధికారులు తాగునీటి అవసరాల కోసం నీరు విడుదల చేశారు. సాగునీరు విడుదలకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే సాగునీరు అందించడానికి సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. ఖరీఫ్‌లో సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ఆయకట్టులోని పంటలు సస్యశ్యామలంగా ఉండాలంటే సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. నీరు వృథాగా పోకుండా నీటి నిల్వలు చేసి సాగు, తాగునీటి అవసరాలకు ఉపయోగించాలని ఆయన కోరారు.



నిండుకుండలా సాగర్ జలాశయం

## గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలని, ఇందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు వినతిపత్రాన్ని ఆర్ఎంపీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ పీఎంపీలు మాట్లాడుతూ తమకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ వారి సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తానన్నారు. అదే విధంగా శాసనసభలో వీరి సమస్యను ప్రస్తావించి ప్రభుత్వం నుండి పరిష్కార మార్గం లభించేందుకు సహకరిస్తానన్నారు. వ్యక్తిగతంగానూ వారి పట్ల సానుకూలంగా ముందుకు వెళ్తామని, అండగా నిలుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాజీ, సైదా, శేషయ్య, వీరాంజనేయులు, రాజు, నాగూర్‌వలి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అరవింద్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామీణ వైద్యులు

## రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో కేటీఎస్ విద్యార్థి ప్రతిభ

**మాచర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త:** పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఒకటో తరగతి



చదువుతున్న జోషువా మగ్నస్ విజయనగరం జిల్లాలో ఈనెల 3, 4వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి చెస్‌పోటీల్లో ప్రతిభ చూపాడు. 90 మంది క్రీడాకారులు పాల్గొనగా జోషువా మగ్నస్ రెండో స్థానం సాధించాడు. దీంతో సెప్టెంబరులో జరిగే జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిద్యం వహించనున్నట్లు పల్నాడు చెస్ అకాడమి కోచ్ కిరణ్ తెలిపారు.

## ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు

**రెంటచింతల, ఆగస్టు 4 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రెంటచింతలలోని తహసీల్దార్ కార్యాలయం, బాల వికాస్ స్కూల్ వద్ద ఉన్న రెండు చౌడేశ్వరి అమ్మవారి ఆలయాల్లో ఆదివారం అమ్మవారి జన్మ దినాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ పూజారి అనిల్‌శర్మ నేతృత్వంలో వేకువజాము నుంచే సుప్రభాత సేవ, వేద పారాయణం, గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశ స్థాపన, నవగ్రహ మండపారాధన జరిపారు. అమ్మవారిని రజిత కవచ ధారణ, వెండి తొడుగులు, పూలదండలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తుల రాకతో ఆలయం కిక్కిరిసింది. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించారు. ఊరేగింపులో తొగటవీరక్షత్రియులు ఖడ్గాలను వల్లెవేస్తూ అమ్మవారిని స్తుతించారు. అమ్మవారిని ఉయ్యాల లో కొలువుదీర్చి మహిళలకు భక్తి కీర్తనలు ఆలపించారు.



## అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**దుర్గి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆషాడమాసం, చివరి ఆదివారం అమ్మవారిని పండ్లు, కూరగాయాలతో శాకాంభరి అలంకరణ చేశారు. స్థానికులే కాకుండా సుదూరు ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ప్రకాశం జిల్లా కనిగిరి శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డి,



నర్సరావుపేట ఆర్డీవో మాదవిలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన శాసనసభ్యులను అధికారులు, ఆలయ అనువంశిక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమీషనర్ కార్యనిర్వహ ణాధికారి సైదమ్మభాయిలు ఆలయ మర్యాదాలతో స్వాగతం పలికారు. వారికి అమ్మవారి ప్రసాదంను అందించి సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో వేద పండితులు హోమం నిర్వహించారు.

## 8న పాఠశాల కమిటీ ఎన్నికలు

**కొల్లూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** పాఠశాలల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు భాగస్వామ్యంతో పనులు జరిగేలా చూచేందుకు పిల్లలు, తల్లిదండ్రులతోనే కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం రంగం చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులను పాఠశాలలోనే మౌలిక సదుపాయాలు ఏర్పాటులో తల్లిదండ్రులకు తెలియజేసి పనులు నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ విద్యా కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కొల్లూరు మండలంలోనే జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలకు ఆయా జిల్లా పరిషత్ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థుల తల్లిదండ్రుల వివరాలను ఓటర్ల జాబితాలో రూపొందించి ఆగస్టు 1న ఇందులో నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇప్పటికే తల్లిదండ్రుల వివరాలను పాఠశాలల్లో అందుబాటులో ఇచ్చారు. వీటిపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఐదవ తేది చివరి జాబితాను పాఠశాలలో ఉంచాతారు. 8న ఎన్నికల నిర్వహిస్తారు. ప్రతి తరగతికి సంబంధించి ముగ్గురు సభ్యులను ఎన్నుకుంటారు. ఇలా 15మందితో సభ్యులను ఎన్నుకుని కమిటీని ఏర్పాటు చేస్తారు. వీరిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నుకొని అదే రోజు మొదటి సమావేశం ఏర్పాటు చేశారు. 15వ సభ్యులతో ఎస్సీ, ఎస్టీ, బిసి సామాజిక వర్గాల వారీగా కమిటీ ప్రాధాన్యత కల్పిస్తారు. ఎన్నికలను తహశీల్దార్‌ను ఎంపీడీవోలు పర్యవేక్షిస్తారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ ప్రభుత్వానికి పాఠశాల వారదులుగా విద్యా కమిటీ ఛైర్మన్లు విధులు నిర్వహిస్తారన్నారు. ఇప్పటికే మండల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు తల్లిదండ్రుల వివరాలను అందుబాటులో ఉంచారని అన్నారు.

## విద్యావంతులు, మేధావుల వల్లే దేశాభివృద్ధి

### రిటైర్డ్ ఐపీఎస్ చిన వీరభద్రుడు

**రెంటచింతల, ఆగస్టు 4 ప్రభాతవార్త:** దేశాభివృద్ధి విద్యావంతులు, మేధావుల వల్లే జరుగుతుందని, నేటి విద్యార్థులు



విద్యతోపాటు ప్రగతిని సాధించి దేశ భవిష్యత్‌కు కృషి చేయాలని రిటైర్డ్ ఐపీఎస్ వి చిన వీరభద్రుడు పేర్కొన్నారు. వెనుకబడిన పల్నాటి ప్రాంతానికి చెందిన విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఎంఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఆదివారం మండల కేంద్రమైన రెంట చింతలలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో ఫౌండేషన్ ఆధ్వర్యాన వివిధ అంశాలపై వర్క్‌షాప్, విద్యా ర్థులకు వ్యాసరచన పోటీలను నిర్వ హించారు. సభకు ఎన్ఆర్ఐ డాక్టర్ సుధ అధ్యక్షత వహిచారు. వీరభద్రుడు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఈ యేడాది పలు పాఠశాలలకు 32 కంప్యూటర్లను ఉచితంగా అందజేసి విద్యార్థులను సాంకేతికత వైపు మళ్లించ డానికి చేస్తున్న కృషి ఫలవంతం కావాలని ఆకాంక్షించారు. వర్క్‌షాపులో ప్రతిభ కనబరిచిన 9 మంది టీచర్లకు ఒక్కొక్కరికి రూ. 15 వేల నగదు మెమెం టో, స్టోరీ రైటింగ్ విజేతలైన 8 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 8 వేల నగదుతోపాటు ప్రశం సాపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మోదుగు మధుసూదన్‌రెడ్డి, ఉదయ్‌రెడ్డి, డాక్టర్ చిన్నమ్మ, కల్యాణ్, మృత్యుంజయరాజు, ప్రసాద్, మాజీ సొసైటీ ఛైర్మన్ మోదుగు శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

**తెనాలి, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :** సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యతను ఇస్తూ మెరుగైన విలువలను పెంపొందిస్తూ సరస్వతి విద్యాపీఠం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా అవసరాలు తీర్చడంతో పాటు వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా పోటీలను నిర్వహించడం ముదావహమని విద్యార్థులు కూడా క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ మేకల అన్నారు. స్థానిక సుల్తానాబాద్ నవోదయ కళ్యాణ మండపంలో విద్యాభారతి అనుబంధ సంస్థలైన సరస్వతి విద్యాపీఠం విద్యా సంస్థల ఆధ్వర్యంలో రెండు రోజుల క్రీడా పోటీలు ఆదివారంతో ముగిశాయి. ముగింపు సభకు సరస్వతి విద్యాపీఠం గుంటూరు విభాగం అధ్యక్షులు వనమా పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సరస్వతి విద్యాపీఠం క్రీడా స్ఫూర్తిని ప్రశంశించారు. విజేతలైన విద్యార్థులకు అబినందనలు తెలిపారు. మరో అతిథి గడ్డిపాటి పుష్పకుమారి విజేతలకు బహుమతులు అందజేశారు. కాకతీయ బ్యాంక్ ఛైర్మన్ డిఎల్ కాంతారావు, యర్రంశెట్టి హనుమంతరావు, మల్లిఖార్జున శర్మ, అవ్వారు శ్రీనివాసరావు, తదితర ప్రముఖులు చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన



విజేతలకు బహుమతులు అందజేశారు. ఓవరాల్ ఛాంపియన్ షిప్ తూములూరు సరస్వతి విద్యాపీఠం క్రీడాకారులకు లభించగా, ద్వితీయ స్థానాన్ని గోదావరి జిల్లా లక్కవరం సరస్వతి పీఠం క్రీడాకారులకు లభించింది. 11జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్న ఈ కార క్రమంలో ఆద్యంతం విద్యార్థుల కోలాహలం నడుమ క్రీడలు విశేషంగా కొనసాగాయి.

## మక్కెన చిన్నరామయ్య ఆశయాలు కొనసాగిస్తాం

### -ఎమ్మెల్యే జీ.వీ -మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ, ఆగస్టు4, ప్రభాతవార్త:** మండలంలోని పెదకంచర్ల గ్రామ మాజీ సర్పంచ్ దివంగత మక్కెన చిన్నరామయ్య 7వ వర్ధంతిని ఆయన కుమారుడు వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు కుటుంబసభ్యుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర భ్ంగా పెదకంచర్ల రావిచెట్టు, పెదకంచర్ల కాలనీ, చిన్నరామయ్య స్వగ్రామం హసన్నాయునిపాలెంలో గల చిన్నరామయ్య కాంస్య విగ్రహాలకు మక్కెన ఆయన కుమారుడు డాక్టర్ మణికంఠ, మక్కెన అల్లుళ్ళు, కుటుంబసభ్యులు అభిమానులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి మక్కెన అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయా గ్రామాల ప్రజలు మక్కెన కుటుంబసభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు హాజరై మక్కెన చిన్నరామయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడు



తూ నిత్యం ప్రజల కోసం పని చేసిన నేత చిన్నరామయ్య అనేక అభివృద్ధి కార్యక్ర మాలు, సేవా కార్యక్రమాలు చేసి ప్రజల హృద యాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. మంచితనం, మానవత్వం కలిగిన చిన్నరామయ్య జీవించి ఉన్నంత కాలం పేద ప్రజల కోసం పాటుపడ్డారన్నారు. చిన్నరామయ్య ఆశయాలకు అనుగుణంగా మక్కెనతో కలిసి నియ ోజకవర్గంలో అనేక అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని చెప్పారు. మక్కెన మాట్లాడు తూ తన తండ్రి చిన్నరామయ్య క్రమశిక్షణ, అంకితభావంతో ప్రజలకు సేవ చేశారన్నారు. ఆపదలో ఉండి సాయం వచ్చిన ప్రతి ఒక్కరిని గౌరవించి వీలైన సాయం అందించే సాత్విక గుణం కలవారని గుర్తు చేసుక ున్నారు. తన తండ్రి చూపిన బాటలోనే తాను పయనిస్తున్నానని నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు మంచి జరగాలన్న దృక్పదంతోనే రాజకీయాల్లో కొనసాగుతున్నామని చెప్పారు. చిన్న రామయ్య ఆశయాలను మరింత ముం దుకు తీసుకు వెళతామని తమ కుటుంబంపై అభిమానం చూపుతన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెప్పారు. వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్ర మాలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు



చేయగా వాటిని ఎమ్మెల్యే జీ.వీతో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మక్కెన అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

## ఇస్సపాలెం అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం అమ్మవారి ఆలయానికి ఆదివారం ఆషాడమాసం అమావాస్య రావటంతో భక్తులు పోటెత్తారు. వివరాలను ఇవో టి సుధాకరరెడ్డి తెలిపారు. ఉదయం నుండి



అమ్మవారి దర్శనానికి భక్తులు బారులుతీరారు. అమ్మవారికి సారెలు సమర్పించారు. తీర్థప్రసాదములు స్వీకరించారు. ఆలయ అవరణలో చండీహోమంలో 50మంది భక్తులు పాల్గొన్నారు. అమ్మవారికి భక్తులు రూ. 2,25,000లు ఆదాయం సేవటిక్కెట్ల రూపంలో లభించిందన్నారు. దేవస్థానం పునర్నిర్మాణానికి దాతలు సహకారం అందించాలని, పన్ను మినహాయింపు ఉంటుందని ఇవో టి సుధాకరరెడ్డి తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో రాహుకేతు పూజలు

**పొన్నూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసి యున్న రాహుకేతు, సుబ్రహ్మణే శ్వర స్వామివార్ల దేవాలయంలో ఆదివారం, అమావాస్య కలిసి రావడంతో భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అర్చకస్వాములు అందుకు సంబంధించి న పూజాధికార్యక్రమాలను నిర్వహించారు. గతంలో రాహుకేతుపూజలకు పెదకాకాని, గుంటూరు, విజయవాడ, మోపిదేవి వెళ్ళాల్సి వచ్చేది. అయితే ఇటీవల కాలంలో శ్రీ సహస్రలింగే శ్వరస్వామి దేవాలయంలో దాతల సహాయంతో ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి ఇక్కడే పూజలను నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణా ధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## దైవానుగ్రహంతో నియోజకవర్గ ప్రజలకు మేలు జరగాలి

### -ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** దైవానుగ్రహంతో నియోజకవర్గ ప్రజలకు మేలు జరగాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం అమావాస్య సందర్భంగా పాతూరు శివాలయం, పలు దేవాలయాల్లో జరిగిన ప్రత్యేక పూజలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులతో పాటు పట్టణ ప్రముఖులు ఎమ్మెల్యే అరవింద్‌బాబుకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. స్వామివారిని, అమ్మవారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరసరావుపేట అన్ని రంగాలతో పాటు ఆధ్యాత్మిక రంగంలోనూ ఎంతో ముందుందన్నారు. ప్రజలు భక్తి మార్గంలో నడవడం ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యంతో పాటు తోటివారి పట్ల సమాజం లో ప్రేమ, ఆప్యా యతలు పెంపొందిం చేందుకు దో ప ా ద ప డ తా యన్నారు. ఆధ్యాత్మిక రంగంలో నరసరావు పేట ప్రాంతం నుండి ఎందరో ఉన్నత స్థానాలకు వెళ్ళారని, వారి మార్గంలో ముందు కు వెళ్ళాల న్నారు. కుల, మతాలకు అతీతం గా దేవాల యాల్లో జరిగిన పూజ లు ఐకమత్యాన్ని మరింతగా పెంపొందిస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు

## షుగర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం : డాక్టర్ ఫిరోజ్‌ఖాన్

**పొన్నూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ప్రస్తుతం చాలా మంది ప్రజలు షుగర్ వ్యాధి గురించి ఇబ్బందులు పడుతున్నారని, అయితే ఈ వ్యాధిపై అవగాహన పెంచుకోవడం ద్వారా అదుపులో ఉంచుకోవచ్చని ప్రభుత్వ వైద్యశాల వైద్యుడు డాక్టర్ ఫిరోజ్‌ఖాన్ సూచించారు. స్థానిక నిడుబ్రోలు జిల్లాపరిషత్ హైస్కూల్‌లో లయన్స్‌క్లబ్, ఫ్రెండ్లీ వాకర్స్, గుంటూరు కొనాక్ డయాగ్నోస్టిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత




డయాబెటిక్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ షుగర్ వ్యాధి ఉన్నటువంటి వారు వైద్యులను సంప్రదించి మందులను వాడాలన్నారు. వైద్యుడు సూచించిన విధంగా పత్యం ఉండాల్సి ఉంటుందన్నారు. వైద్యుడు సూచనలు పాటిస్తే షుగర్‌ను కంట్రోల్ చేసుకోవచ్చన్నారు. ఈ వ్యాధి గ్రస్థులు ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. ప్రతి నిత్యం కొద్దిసేపు వ్యాయామం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కె.నరసింహాచారి, కార్యదర్శి కె.కిషోర్, కోశాధికారి ఎ.కిరణ్‌కుమార్, కళాపరిషత్ అధ్యక్షుడు ఎస్.ఆంజనేయులునాయుడు, మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు, క్లబ్ మాజీ అధ్యక్షుడు సిఎస్ఆర్కే శర్మ, మహిళాక్లబ్ ప్రతినిధులు మన్నవ అనసూయాదేవి, పరాశరం శేషకుమారి, బి.శబలాదేవి, సామాజిక కార్యకర్త షేక్ యాసిన్‌బాబా తదితరులున్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**నరసరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం సి.ఐ. ఎం.విజయ్‌చరణ్ రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. వివిధ కేసులలో పదే పదే నమోదైన వారికి కౌన్సిలింగ్ ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో ఎటువంటి గొడవలకు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా పోలీస్‌శాఖ చూస్తూ ఊరుకోబోదన్నారు. రాత్రి 11 గంటలు దాటిన తర్వాత అనవసరంగా రోడ్లపై తిరిగవద్దన్నారు. ఘర్షణలకు పాల్పడితే పి.డి.యాక్ట్ పెడతామన్నారు. పట్టణ బహిష్కరణ కూడా వారికి విధించడం జరుగుతుందని సి.ఐ. ఎం.విజయ్‌చరణ్ హెచ్చరించారు.




## ప్రజాప్రతినిధులు-అధికారులు సమన్వయంతో పనిచేయాలి: ఎంపిపి భవనం పద్మలీల

**పొన్నూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు-అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపిపి భవనం పద్మలీల సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పద్మలీల అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి పద్మలీల మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టాల్సి న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం అయినందున గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కూడా ప్రారంభమైనందున సంబంధిత శాఖాధికారులు రైతులకు అందుబాటులో ఉండి సూచనలు, సలహాలు ఇవ్వాలని చెప్పారు. వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదు చేసుకొనే విధంగా సర్పంచులు, ఎంపిటిసీలు కూడా శ్రద్ధ వహించాలన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే పంట నమోదు కార క్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి మాట్లాడుతూ తమ వద్దకు వచ్చే రెవెన్యూ సమస్యలను త్వరితగతిని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. రైతులకు అవసరమైన అండగల్, 1బి తదితర ధృవీకరణ పత్రాలను ధరఖాస్తు చేసుకున్న తర్వాత గడువులోపే అందిస్తున్నట్లు చెప్పారు. అన్నిశాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. సమావేశంలో వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, ఎపిఎం గోపి తదితరులు పాల్గొన్నారు.




## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వేడుకోలు

**పొన్నూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పట్టణంలోని 29వ వార్డు నాయకులు, ప్రజలు స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను ఆయన స్వగృహం చింతలపూడిలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వార్డులోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే నరేంద్రకు విన్నవించారు. వార్డులో విద్యుత్ స్థంభం రోడ్డు మధ్యలో అడ్డంగా ఉందని, దాన్ని తొలగించాలని విన్నవించారు. అదేవిధంగా కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో మురుగునీరు అంతా రోడ్లపైనే ప్రవహిస్తుందని, సమస్య పరిష్కరించాలని విన్నవించారు. ఇంకా పలు సమస్యలను నరే ంద్ర కుమార్ దృష్టికి తీసుకెళ్ళారు. సమస్యలన్నింటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నరే ంద్రను కలిసినవారిలో మైనార్టీ నాయకులు షేక్ సుల్తాన్, షేక్ జాఫర్, నూరుల్లా, గని, షబ్బీర్, బీసి నాయకులు కొండిబోయిన బ్రహ్మయ్య, కాంట్రాక్టర్ ఏడుకొండలు, టి.సూరిబాబు, పెద్దిరాజు, కస్తూరి వెంకట్రావు, సిహెచ్ రాజు, మణి, గోపి, వాసు, అయ్యప్ప, నాగరాజు తదితరులున్నారు.



## రూరల్ సిఐ సుబ్బనాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన మూడు మండలాల తెదేపా అధ్యక్షులు

**చిలకలూరిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రూరల్ సిఐగా ఇటీవల జరిగిన బదిలీలలో వచ్చిన బి సుబ్బనాయుడను ఆదివారం చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాల టిడిపి అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబులు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా తమ మండలాల ప్రాంత పరిధిలో నెలకొనిఉన్న పలు సమస్యలను సిఐ సుబ్బనాయుడుకు వివరించారు. నియోజకవర్గ రూరల్ పరిధిలో మూడు మండలాలలో శాంతి భద్రతలకు సంబందించిన సమస్యలు లేకుండా చూడాలని వారు సిఐను కోరారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో ఉన్న సలు సమస్యలను వివరించి వాటిని తక్షణమే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఉపాధ్యాయుల సర్దుబాటు మండల పరిధిలో మాన్యువల్‌గా చేయాలి : ఎస్టీయు రాష్ట్ర నాయకులు కె కోటేశ్వరరావు

**చిలకలూరిపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సర్దుబాటు మండలపరిధిలో మాన్యువల్‌గా చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయసంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక ఎస్‌టియు ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రాంతీయ సమావేశంలో మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాలలు లేకుండా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని వారు కోరారు. ఆరువేలకు పైగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ ఖాళీలలో వెంటనే పదోన్నతులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగ, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై సమావేశంలో చర్చించారు. 12వ పిఆర్‌సి కమీషన్ ఛైర్మన్ నియామకం చేసి ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం మారి రెండు నెలలు అయినా ఉపాధ్యాయులపై యాప్‌ల ఆదనపు భారం తగ్గించలేమని అన్నారు. యాప్‌లను రద్దుచేసి ఉపాధ్యాయులను భోదనకే పరిమితం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర డైరీ కమిటి కన్వీనర్ పోటు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వి అక్కయ్య, ఎస్‌టియు నాయకులు మేకల కోటేశ్వరరావు, వి జయప్రకాష్, బి రవికుమార్, షేక్ మస్తాన్‌వలి, జి కోటేశ్వరరావు, సతీష్‌కుమార్, షేక్ ముక్బల్‌భాష, దుర్గాప్రసాద్, చావలి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయు సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక సంఘ కార్యదర్శి కె కోటేశ్వరరావు

5-8pg 9 cheli.qxd:5-8pg 9 cheli.qxd 01/01/01 6:35 AM Page 1



# మాంగల్య ప్రదాత శ్రావణగౌరి

**సర్వ మంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే!**
**శరణ్యేత్ర్యంబకే గౌరినారాయణి నమోస్తుతే!!**

హైందవ సంప్రదాయంలో శ్రావణం విశేషమైన మాసం. హిందూ వివాహానంతరం మహిళలు సౌభాగ్యం, సంసార సౌఖ్యం, ఉత్తమ సంతానం కొరకు శ్రావణమాసంలో వచ్చే మంగళవార వ్రతం చేపడతారు. భర్తకి ఆయురారోగ్యాలను ప్రసాదించ మని కోరుకుంటూ పంచవర్ష మంగళగౌరీవ్రతానినన ప్రారంభించి వరుసగా ఐదు సంవత్సరాలు ఈ వ్రతం ఆచరించి, ఉద్యాపన చేసుకొంటారు.

ఈ శ్రావణ మంగళవారనోమును పెళ్లైన స్త్రీలు మొదటిసంవత్సరం పుట్టింటగాని అత్తింటగాని విడిగా ఉన్నా కూడా చేసుకొనవచ్చు. తల్లి ఆధ్వర్యంలో జరిపించుకోవడం చెప్పదగిన సూచన. అందుబాటులో లేనట్లు అయితే ఆ నోము వివరాలను, విశేషాలను అనుభవజ్ఞులైన పెద్ద ముత్తైదువుల సమక్షంలో చేసుకొని అవగాహన పొందవచ్చు. ముందురోజు అనగా సోమవారం శుచియై శనగలను వినాయకుని తలుచుకుంటూ నీటిలో నానబెట్టాలి. సోమవారం రాత్రి ఫలహారం చేయాలి. తమలపాకులు వక్కలు, అరటిపండ్లు వగైరా ఏర్పాటు చేసుకోవాలి. బియ్యపుపిండి రెడీ చేసుకోవాలి. పూజా విధానం, మంగళగౌరి వ్రతం కథ అష్టోత్తర నామాలతో, అలాగే తోరనరగంధి పూజ మదలైన వివరాలతో ఉన్న పుస్తకం అందుబాటులో ఉంచకోవాలి. వ్రతాన్ని ఆచరించే మహిళలు మంగళవారం ఉదయమే తలంటుకుని, శుచియైన వస్త్రధారణతో కుంకుమ, కాటుక, కాళ్ళకు పారణి అలంకరించుకుని, మంగళగౌరిని పూజకు సిద్ధం చేసుకునే స్థలంలో ఆవుపేడతో, కుదరక పోతే పసుపుచేతితో అలికి, నోము పట్టిన సంవత్సరం ఐదు, రెండవ సంవత్సరం పది ఇలా పెంచుకుంటూ ఐదవ సంవత్సరం ఇరవై ఐదు బియ్యం పిండితో పద్మాల ముగ్గులు వేసుకోవాలి. చిన్న చిన్నవి సంఖ్యలో చూసుకుని వేసుకోవాలి. వాటిపై పీఠం వేసి, గౌరీదేవిని ఇత్తడి, రాగి, వెండి లేదా పెళ్లికి ముందుగా పూజచేసిన గౌరదీదేవిని స్థాన చేయాలి.న ఈ గౌరీ దేవిని తనతోపాటు వివాహానంతరం తెచ్చుకునే సంప్రదాయం ఉంటుంది. బెల్లం, బియ్యపు పిండిని ఆవునేయితో కలిపి, జ్యోతులు వెలిగించుటకు వీలుగా కుందిలాగ పైన ముగ్గుల సంఖ్య మాదిరి ఐదు, పది, పదిహేను ఇరవై, ఇరవై ఐదు ఇలా క్రమంగా పెంచుకుంటూ తయారు చేసుకుని ఆవునేయితో దీపాలు సిద్ధం చేసుకోవాలి. పసుపు గణపతిగాని, గణపతి విగ్రహంగాని ఇత్తడి పళ్ళెంలో వియ్యంపోసి మధ్యలో విగ్రహం ఉంచి ముందుగా షోడశనామాలతో గణపతిని ఆర్చించి గౌరీవ్రతం తలపెట్టాను. విజయవంతంగా ఐదు సంవత్సరాలు పూర్తిచేసి, ఉద్యాపన చేయించి గౌరీదేవి అనుగ్రహం పొందేలా ఆశీర్వదించమని వేడుకుంటూ పూజచేయాలి.



**- దేవులపల్లి పద్మజ**

# క్రీడాకారులకు ఆహారం వడ్డిస్తూ..

**క్రీడాకారులకు ఆహారం ఆమె చెబుతారు ఎవరికెలాంటివి ఇష్టమో చూసి మరీ వడ్డిస్తుంది ఆ ఇల్లాలు. దాంతోపాటు ఇంటిల్లిపాది ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తుంది. అచ్చం అలాంటి బాధ్యతనే ఆరాధనా శర్మకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అప్పగించింది.** పారిస్ ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులకు ప్రధాన పోషకాహార నిపుణురాలిగా ఈమెను నియమించింది.

పారిస్-ఒలింపిక్స్‌లో ఈసారి క్రీడాకారుల ఆహారం విషయంలో కొత్త ప్రణాళికలను చేర్చారు. ముందస్తుగానే వాళ్లను కలిసి వారికి నచ్చే, మెచ్చే వంటకాలతోపాటు అంతర్జాతీయ స్థాయి పాకశాస్త్ర నిపుణుల వంటలనూ రుచి చూసే ఏర్పాట్లు చేశారు. దీంతో ఒలింపిక్ గ్రామానికి వెళ్లకముందే శిక్షణాశిబిరాల్లో క్రీడాకారుల వ్యక్తిగత న్యూట్రిషనిస్టులంతా ఒలింపిక్స్ ఫుడ్ మెనూలో భాగస్వాములయ్యారు. ఈ బాధ్యతలన్నింటినీ పుణెకు చెందిన ఆరాధన పర్యవేక్షిస్తున్నారు. క్రీడాకారులు మెరుగైన ప్రదర్శన ఇవ్వడంలో వారు తీసుకునే పోషకాహారానిది కూడా ప్రధానపాత్రే. అందుకే పోషకవిలువలున్న మన వంటకాలతోపాటు దేశవిదేశీ వంటలనూ మన క్రీడాకారులకు ముందుగానే పరిచయం చేశాం. ఇది క్రీడాకారులు, షెఫ్‌లమధ్య సమన్వయం కుదిరేలా చేస్తుందని మా నమ్మకం అంటారు ఆరాధన.

**నాలుగు డిస్ట్రిక్ట్‌ల్లో....** ఒలింపిక్ విలేజ్‌లో ప్రపంచ క్రీడాకారులకుఈసారి 'వరల్డ్, ఆసియన్, ఫ్రెంచ్, హలాల్ అంటూ ఆహార డిస్ట్రిక్ట్‌లు ఉన్నాయి. ప్రతిదానిలో సలాడ్‌బార్, వేడి బఫే, అల్పాహారం, మధ్యాహ్న రాత్రి భోజనం సహా డిజర్ట్స్, రొట్టెలు, చీజ్, నట్స్, డ్రైఫ్రూట్స్ వంటివన్నీ ఉంటాయి. మెనూ మాత్రం వారానికొకసారి మారుతుంటుంది. ఆసియన్ విభాగంలో పప్పు, వెజిటబుల్ బిర్యానీ, బటర్ చికెన్ వంటి భారతీయ వంటకాలుంటాయి. అలాగే మొత్తం మెనూలో ఇండియన్ వంటకాలకు ప్రత్యేక రంగు కోడ్ ఉంటుంది. దీంతో మన క్రీడాకారులు తమకు కావాల్సిన ఆహారాన్నిన తేలికగా ఎంచుకోవచ్చు.



**సమన్వయంగా....** బాక్సింగ్, రెజ్జింగ్, వెయిట్‌లిఫ్టింగ్..వంటి క్రీడల్లో మ్యాచ్‌కు మధ్యలో వచ్చే విరామలో, అలాగే బౌట్ తర్వాత వచ్చే రికవరీ కాలంలో అథ్లెట్ తీసుకునే డైట్ చాలా కీలకం అంటారు ఆరాధన. వీరికి ఎలక్ట్రోలైట్స్, కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లను సమతులంగా ఇస్తూ, తదుపరి షెడ్యుల్‌కు తగిన కెలోరీలుండేలా చూడాలి. గాయాలుంటే కోలుకొనేలా ఆహారం ఇవ్వాలి. షూటింగ్, విలువిద్య వంటివాటికి మెదడు పనితీరుకి అవసరమయ్యే వాల్‌నట్స్, బెర్రీలు ఉన్న ఆహారాన్ని సూచిస్తాం. ఇవి వారిని మానసికంగా శక్తిమంతం చేస్తాయి. ఇక, మహిళా అథ్లెట్ల విషయానికొస్తే హార్మోన్ల ప్రభావాన్ని తగ్గించే పోషకాహారం అందించాలి. చికాకు, నిద్రలేమి, డీహైడ్రేషన్ వంటివి వీరి పనితీరుకు ప్రతికూలంగా మారే ప్రమాదం ఉంటుంది. అలాగే నెలసరిలో రక్తహీనతకు గురవుతారు. వీరికిచ్చే ఆహారంలో ఐరన్,ఫోలిక్ యాసిడ్, ప్రొటీన్లు పుష్కలంగా ఉండాలి. అలా ఆయా నక్రీడనిబట్టి అథ్లెట్లకు కెలోరీలు అందేలా పర్యవేక్షిస్తానంటున్న ఆరాధనకు పోషకాహారం, ఫిట్‌నెస్ సహా క్రీడాకారులకు సలహాలు, సూచనలిచ్చే రంగంలో దేశవిదేశాల్లో రెండు దశాబ్దాలకుపైగా అనుభవం ఉంది. ▫

# సానుకూలంగా మెలుగుతూ..

ఉద్యోగినులకు ఇంటి పనులకు బయటివి తోడై ఒత్తిడి పెరిగి పోతుంటుంది. ఇది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భాగస్వామితో విభేదాలకి దారితీస్తుంది. అలా కాకుండా ఉండాలంటే సానుకూలంగా మెలుగుతూ సమస్యలను పరిష్కరించుకోవాలి. పనులన్నీ చకాచకా చేసేయాలన్న తొందరమాని, సులువుగా చేసుకునే మార్గాలేంటో తెలుసుకోవాలి. వాటిని ఆచరణలో పెడితే త్వరగా అలసిపోరు. ఏదైనా ప్రాధాన్యతా క్రమంలో చేస్తే సరి. ఇంటి పట్టు నుండే మహిళలు అన్ని పనులూ తామే చేసుకోవాలి అనుకుంటారు. అలాకాకుండా భర్తకి, పిల్లలకి కాస్త పనులు చెప్పండి. వారు నాకు చేతకాదు అంటే.. పనులన్నీ ఒక్కదాన్నే చేసుకోవడం కష్టం అవుతోందన్న విషయాన్ని విడమరచి చెప్పండి. వాళ్లూ అర్థం చేసుకుంటారు. మొదటిసారి కాస్త అటు ఇటుగా చేసినా క్రమంగా నేర్చుకుంటారు.. ఆఫీసులో అలసిపోయి ఇంటికి వస్తే కాస్తయినా విశ్రాంతి దొరకాలి. ఎవరి పనులు వారు చేసుకోవడం అలవాటైతే..మీకు ఒత్తిడీ ఉండదు. ఇందుకోసం ఇంటిల్లిపాదికీ పని విభజన చేసేయండి తర్వాత ఎవరేం చేశారో పైపైన పరిశీలించుకుంటే సరి. ఏ పనిలోనూ ఎవరూ నిపుణులు కాదు. క్రమంగా అన్నీ వారే ఒంట పట్టించు కుంటారు. ▫



# డిజిటల్ మైండ్‌ఫుల్‌నెస్ పాటిస్తున్నారా?

ఈ రోజు పని త్వరగా ముగించుకోవాలనే లక్ష్యంతో ఆసక్తిగా పనిచేస్తుంటాం.. అప్పుడే ఓ నోటిఫికేషన్ వస్తుంది. అంతే ఇక దాన్ని చూస్తూ సమయమే మర్చిపోతాం. ఏదో అలా రిలాక్స్ అవుదామని సరదాగా ఇన్‌స్టా ఖాతా తెరుస్తాం. ఇంకేముంది. గంటలకొద్దీ సమయం తెలీకుండానే అయిపోతుంది. ఈ డిజిటల్ యుగంలో వీటన్నింటినీ అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలంటే మనకో ప్రత్యేక నైపుణ్యం ఉండాలినసందే! అదే డిజిటల్ మైండ్‌ఫుల్‌నెస్. అంటే చేసే పనిపై శ్రద్ధ ఉంచడం.. తరచూ మనల్ని డిస్టర్బ్ చేసే ఫోన్ మాయంలో పడకుండా ఉడడం.. మొబైల్‌లో వచ్చే ప్రతి దానికీ ప్రతి స్పందిస్తూ ఉండే ఉద్యోగులు.. ఒత్తిడి ఆందోళన, వ్యసనాలు.. లాంటి వాటి బారిన పడ్డారట. యూనివర్సిటీ ఆఫ్ నాటింగ్‌హామ్ 142 మంది ఉద్యోగులపై చేసిన పరిశోధన లో ఈ విషయాలు వెల్లడ య్యాయి. అందుకే ఈ పరిస్థితిని అధిగమించాలంటే డిజిటల్ మైండ్‌ఫుల్‌నెస్ పాటించాలి. స్క్రీన్ టైమ్‌ను ట్రాక్ చేస్తుండడం, నోటిఫికేషన్స్‌ను తీసేయడం, ఫోన్‌ను నాట్ డిస్టర్బ్ మోడ్‌లో ఉంచుకుని పనిచేయడం వంటివి చేయాలి. వారానికి ఒక రోజైనా ఫోను వాడకుండా ఉడడానికి ప్రయత్నించాలి. ఏడాదికి ఒకసారైనా వారం పాటు మొబైల్‌ను ఉపయోగించకుండా ఉండాలి. అప్పుడే శారీరకంగానూ, మానసికంగానూ ఆరోగ్యంగా ఉండగలం. ▫



## గింజలు తీస్తుంది..

గింజలు తీస్తుంది, ముక్కలు కోస్తుంది ! మామిడిపండు, పుచ్చకాయ, యాపిల్ లాంటి పండ్లు మహా రుచిగా ఉండి, ఊరిస్తుంటాయి. కానీ గింజలు తీయడం, ముక్కలు కోయడం కాస్త విసుగ్గానే ఉంటుంది. ఆ శ్రమను తగ్గించడానికి రకరకాల ఫ్రూట్ స్లైసర్లు వచ్చాయి. వీటిని కనుక కొనుక్కున్నామంటే పని చాలా సులవైపోతుంది. ▫



# పండ్లే విరబూస్తే..

ఫ్లవర్‌వాజుల్లో కనువిందు చేసే తాజా పువ్వులను చూస్తుంటే.. మనసంతా సంతోషంతో నిండిపోతుంది. అసలు ఫ్లవర్‌వాజుల్లో పూలనే ఎందు వాడాలి? పండ్లను ఎందుకు వాడకూడదనే సరికొత్త ఆలోచనకు సజీవ రూపాలే ఈ పండ్లవాజ్‌లు. టీకప్పులూ, గ్లాసులనే తేడా లేకుండా అన్నింటిలోనూ పండ్లనే పూలగా మార్చి అలంకరించేశారు. సృజనకు హద్దుఏఉండవని మరోసారి ఇలా అందంగా నిరూపించారు కదా..

























# శిరోజాలతో కోట్ల వ్యాపారం !

'నేను వ్యాపారం చేస్తా' ఇంట్లో చెప్పిందా అమ్మాయి. నీ వల్ల అవుతుందా, నీకంత వయసు లేదు, ముందు చదువు పూర్తి చెయ్యి. అంటూ బోలెడు పందేహాలు, సలహాలు, కానీ షెల్లీ బుల్‌చందానీ మానరతం 'చేయాలినసందే' అని నిర్ణయించుకుంది. అంతేనా.. చదువుకుంటూనే రూ.10కోట్ల సంస్థగా తీర్చిదిద్దింది.

ఓ రోజు ఏదో ఫంక్షన్‌కి వెళ్లింది షెల్లీ. ఈమెది రాజస్థాన్‌లోని అజ్మేర్. అక్కడ ఒకామె చున్నీతో పదేపదే తలను కప్పడం గమనించింది. ఆమె ఎందుకాలా చేస్తోంది అనుకునేంతలో చున్నీ కాస్తా గాలికి జారిపోయింది. అప్పుడు అసలు కారణం అర్థమైంది షెల్లీకి పాపం. ఆమె జుట్టు ఊడి, తల పలుచబడింది. అది దాచడానికే ఆమె తాపత్రయమంతా. అదో అవమాపంలా భావిస్తోన్న ఆమె దగ్గరికి వెళ్లి 'మీరు కావాలంటే హెయిర్ ఎక్స్‌టెన్షన్ వాడొచ్చు' అని సలహానిచ్చింది. కానీ అవతలామె 'బోలెడు ఖర్చు పెట్టి తెప్పించుకున్నా. కృత్రిమంగా కనిపిస్తున్నాయని సమాధానం ఇవ్వడంతో ఆలోచనలో పడింది షెల్లీ. ఆ తరవాత చాలామంది ఇలాంటి సమస్యలతో బాధపడటం గమనించింది. పాకెట్‌మనీతో తెలిసిన వ్యక్తి దగ్గర సహజ కురులను కొంది. ఇంట్లోని మెషీన్‌తోనే హెయిర్ ఎక్స్‌టెన్షన్స్ ప్రయత్నించింది. తనకు తెలిసిన కొందరికి తక్కువ ధరకే ఇచ్చింది. అవి వాళ్లకి బాగా నచ్చాయి. దీంతో తనపై తనకు నమ్మకం వచ్చింది. అందుకే 'వ్యాపారం చేస్తానని ధైర్యంగా చెప్పింది. ఇంట్లోవాళ్లేమో వద్దన్నారు. అప్పటికి 20 ఏళ్లు నిండలేదు. పైగా చదువూ పూర్తవలేదు మరి. అయినా కొనసాగించాలనుకుంది. 2020లో 'షెల్ హెయిర్' ప్రారంభించింది. తన పాకెట్ మనీ రూ.2 వేలే పెట్టుబడి. అసలైన కురులతో తక్కువ ధరతో హెయిర్ ఎక్స్‌టెన్షన్స్ లక్ష్యంగా ప్రారంభించింది. ఐటి విద్యార్థిని కదా.. సొంత వెబ్‌సైట్‌ని రూపొందించుకొని అమ్మకాలు ప్రారంభించింది. అమ్మాయిల అందంలో కురులది ప్రత్యేక స్థానం. అలాంటిది అవి ఊడిపోతోంటే వాళ్లలో వాళ్లలో ఆత్మవిశ్వాసం తగ్గుతుంది. ▫



# నేలపై పడుకుంటే ఎన్నో లాభాలు..

**పనులన్నీ పూర్తయ్యాయి. ఒళ్లంతా అలసిపోయినా నిద్ర మాత్రం దరిచేరదు. పని భారంతో తెలియని కోపం, విసుగు. ఎవరితోనూ గొడవలేదు, బాధపడే సంఘటనలూ జరగలేదు.. అయినా మనసు భాగంగా తోస్తుంది. మనకీ లక్షణాలు తరచూ కనిపించేవే కదూ! అలాంటప్పుడు నేలపై పడుకుని చూడమంటున్నారు నిపుణులు. ఎందుకంటే..**

- యోగా చేసేవారికే కాదు, చేయనివారికీ పరిచయమున్న ఆసనం.. శవాసనం. నేలమీద వెల్లకిలా పడుకొని, చేతులు, కాళ్లను దూరంగా ఉంచడమే! ఎంత సులువైన ఆసనమో కదా! ఇది కండరాల మధ్య ఉన్న ఒత్తిడిని తగ్గించేస్తుంది. అంతెందుకు నేల ఎంత గట్టిగా ఉంటుంది! పడుకోవడానికి ఒకింత కష్టమే కానీ.. ఆ గట్టిదనం తెలియకుండానే భరోసానిస్తుందట. అందుకే మనసూ శాంతపడు తుంది.
- ప్రకృతి చేసే మాయే వేరు. నేలపై పడుకున్నప్పుడు మనసు ఆ వైబ్రేషన్లను గమనిస్తుంటుందట. తద్వారా దానితో ముడిపడినట్లు భావించితెలియకుండానే మనసు తేలికపడుతుంది. అంతేకాదు, ఆందోళనలో ఉన్నప్పుడు ఒకసారి నేలమీద పడుకోండి. అసంకల్పిత ప్రతీకార చర్య ను శాసించే నాడులు ఒక్క సారిగా ఉ త్తేజితమై, ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తాయి. దాంతో మనసు కుదుట పడుతుంది.
- ఒక వస్తువును కూర్చొనో, నిల్చొనో, తెలిసో తెలియకో గమనిస్తూనే ఉంటాం. కింద పడుకొని చూస్తున్నప్పుడు అది మనసుకికొత్త కణంలో కనిపిస్తుందట. ఆ గమనించే క్రమంలో కూడా ఒత్తిడి దూరమవుతుందట. అందుకే కొత్త ఆలోచనలు రావట్లేదు అనిపించినా, మనసు భారంగాతోచినా, ఒత్తిడి నలిపేస్తున్నా నేల మీద పడుకోమంటున్నారు నిపుణులు. అయితే.. శ్వాసనీ, శరీరంలోని ప్రతి అవయవాన్నీగమనించుకుంటూ కూడా ఉండగలగాలి మరి. అప్పుడే మరింత ప్రయోజనం ▫



# హుమ్మస్ టిఫిన్ చట్నీ

ఇడ్లీ, దోసె, వడల్లాంటి టిఫిన్లను మనం చట్నీలో నంజుకుని తింటుంటాం కదా.. అలాగే మధ్య ప్రాచ్య దేశాలకు చెందినవాళ్లు హుమ్మస్‌ను ఎంతో ఇష్టంగా తింటుంటారు. బ్రెడ్‌నుదీంట్లో ముంచుకుని తింటే భలే ఉంటుం దంటారు. ఇంతకీ దిన్నెలా చేస్తారంటే. పెద్ద సెనగలను ఉడికించి, నీళ్ల వడకట్టి దాంట్లో నువ్వులు, వెల్లుల్లిరేకలు వేసి మెత్తగా మిక్సీ పడతారు. చివరగా కాస్త నిమ్మరసం పిండుతారు. అలాగే ఉడికించిన సెనగల్లో బీట్‌రూట్ కలిపితే గులాబీరంగు హుమ్మస్ సిద్ధమవుతుంది. దీంట్లో పాలకూరను కలిపితే పచ్చపచ్చగా, చూడముచ్చటగా ఉండి కనువిందు చేస్తుంది. రకరకాల రంగులు, రుచుల్లోని హుమ్మస్‌లు ఇప్పుడు అమెరికా సూపర్ మార్కెట్లలోనూ అందుబాటులో ఉంటున్నాయట. అయినా కమ్మగా, రుచిగా ఉండే సెనగల పచ్చడి పాశ్చాత్యుల మనసులనూ దోచేయడంలో ఆశ్చర్యం ఏముంది చెప్పండి. ▫



తెర

# 'తిరగబడరసామీ' సక్సెస్ మీట్



యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ' మాల్వి మల్హోత్రా కథానాయికగా నటించింది. మన్నారా చోప్రా మరో కీలకపాత్రలో కనిపించింది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆగస్టు 2న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి సూపర్ రెస్పాన్స్‌తో విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో టీం సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా.. డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి మాట్లాడుతూ, చాలా గ్యాప్ తర్వాత ఈ సినిమా చేశాను. మా నిర్మాత శివకుమార్‌కి థాంక్స్. రాజ్ అద్భుతంగా పెర్ఫార్ చేశాడు. తెలుగు ప్రేక్షకులకు హ్యాట్సాఫ్. ఈ రోజు కలెక్షన్స్, థియటేర్స్ పెరిగాయి. మంచి సినిమాని ఏదీ అడ్డుకోలేదని నిరూపించారు ఆడియన్స్. జేబీ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. మాల్వి చాలా చక్కగానటించింది. మన్నారా చోప్రా రాధాబాయ్ పాటకు మాస్ రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్స్ అన్నారు. హీరోయిన్ మాల్వి మల్హోత్రా మాట్లాడుతూ, ఈ సినిమాతో తెలుగులో పరిచయం చేసిన నిర్మాత శివకుమార్‌కి థాంక్స్. మాస్‌క్యారెక్టర్ చేశాను. డైరెక్టర్ బ్యూటీ ఫుల్ క్యారెక్టర్ ఇచ్చారు. అందరూ అద్భుతంగా పెర్ఫార్ చేశారు. ఈ సినిమాని ఆదరిస్తున్న ఆడియన్స్‌కి థాంక్స్. చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. తప్పకుండా అందరూ థియే టర్‌లో సినిమా చూసి సపోర్ట్ చేయాలని అన్నారు. మన్నారా చోప్రా మాట్లాడుతూ, మీ అందరి సపోర్ట్‌కి చాలా థాంక్యూ 'తిరగబడరసామీ' పెద్ద హిట్. థియేటర్స్ పెరుగుతున్నందుకు నాకు చాలా ఆనం దంగా వుంది. ఈ సినిమాలో నా క్యారెక్టర్ చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. రవికుమార్‌కి థాంక్స్.ఈ అవకాశం ఇచ్చిన శివకుమార్‌కు థాంక్స్. తెలుగు ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. నిర్మాత మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ, 'తిరగబడరసామీ' సక్సెస్ మీట్ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. సినిమా 200 థియటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ రోజు మరో 28 థియటర్స్ పెరిగాయి. సినిమాపై మంచి రిపోర్ట్, రిజల్ట్ వుంది. సినిమాని సపోర్ట్ చేసిన తెలుగు ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. రవికుమార్ చాలా అద్భుతంగా సినిమా తీశారు. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు అన్నారు.




## 'అలనాటి రామచంద్రుడు'కు అద్భుతమైన రెస్పాన్స్

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణవంశీ, మోక్ష లీడ్ రోల్స్‌లో నటించిన లవ్ ఎంటర్‌టైన్ 'అలనాటి రామ చంద్రుడు' చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మించారు. ఆగస్టు 2 విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్‌తో మంచి విజయాన్ని అందుకుంది.ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది. థాంక్స్ మీట్‌లో హీరో కృష్ణవంశీ మాట్లాడుతూ, ప్రేక్షక దేవుళ్ల అని ఎందుకు అంటారో ఇప్పుడు తెలిసింది. ఇప్పుడు మా సినిమాకు ప్రేక్షకులు ఇస్తున్న ప్రేమ, ఆదరణ చూస్తుంటే మాటలు రావడం లేదు. ప్రేక్షక దేవుళ్లందరికీ మనస్ఫూర్తిగా ధ్యవాదాలు. మా నిర్మాతలు హైమవతి, శ్రీరామ్ జడపోలు, విక్రమ్, జగదీశ్‌కి ధన్యవాదాలు.నాకీ అవకాశం ఇచ్చిన దర్శకుడు ఆకాష్ రెడ్డికి చాలా థాంక్స్. ఈ సినిమా నా కెరీర్‌లో మంచి మెమరీగా నిలిచిపోతుంది. మోక్ష అద్భుతంగా నటించింది. కంపోజర్ శశాంక్ సోల్‌ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఆడియన్స్ విజువల్స్ చాలా బ్యూటీఫుల్‌గా వున్నాయని చెబుతున్నారు. ఈ సినిమాలో పని చేసిన వారందరికీ పేరు పేరున ధన్యవాదాలు. మా గురువుగారు సత్యానంద్‌కి కృతజ్ఞతలు.ఇంతమంచి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షక దేవుళ్లకు మరోసారి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

హీరోయన్ మోక్ష మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇంత అద్భుతమై కంటెంట్‌తీసిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు.ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ చాలా అద్భుతంగా వుంది. సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు. ప్రేక్షకుల సపోర్ట్‌కి థాంక్ యూ సోమచ్ అనిఅన్నారు.

డైరెక్టర్ చిలుకూరి ఆకాష్ రెడ్డి మాట్లాడుతూ, మాసినిమాకి పాజిటివ్ టాక్ వచ్చింది. నాకు అవకాశం ఇచ్చిన నిర్మాతలకు చాలా థాంక్స్. ఈ సినిమాని సపోర్ట్ చేస్తున్న ఆడియన్స్ అందరికీ థాంక్యూ సోమచ్ అన్నారు.

కో- ప్రొడ్యూసర్ జగదీశ్వర్ రెడ్డ మాట్లాడుతూ, 'అలనాటి రామచంద్రుడు' మ్యూజికల్ హిట్ ఈ హిట్‌కోసం మా డైరెక్టర్ చాలా కష్టపడ్డారు. శశాంక్ అద్భుమైన మ్యూజిక్ ఇచ్చారు. హీరో హీరోయన్ పెర్ఫార్మెన్స్‌కు చాలా మంచి ప్రశంసలు వస్తున్నాయి. మా సినిమాని ఆదరిస్తున్న ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా దన్యవాదాలని అన్నారు.

ప్రొడ్యూసర్ శ్రీరామ్ జడపోలు మాట్లాడుతూ, సినిమాకి చాలా మంచి పాజిటివ్ టాక్ రావడం చాలా ఆనందంగా వుంది.అందరూ కొత్తవాళ్లం కలసి చేసిన ప్రయత్నం ఇది.

అన్ని సెంటర్స్‌లో చాలా మంచి రెస్పాన్స్ వుంది. విజువల్స్, ప్రొడక్షన్ వాల్యూస్ బావున్నాయని ప్రతి రివ్యూలో చూశాను.

అలనాటి రామచంద్రుడు విలువల కోసం నిలబడ్డాడు. ఈ సినమా సక్సెస్‌ఫుల్‌గా చేయడానికి కారణం విక్రమ్. ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఇంత సపోర్ట్ చేసిన అందరికీథాంక్యూ అన్నారు. ఈ ఈవెంట్‌లో సినిమా యూనిట్ అంతా పాల్గొన్నారు.

## 'ది గోట్' నుంచి స్పార్క్ సాంగ్ రిలీజ్



దళపతి విజయ్, వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ ది గోట్(ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్). ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ చార్ట్ బస్టర్ నోట్‌లో స్టార్ట్ అయ్యాయి. ఫస్ట్ సింగిల్ విజిలెస్కో, సెకండ్ సింగిల్ నిన్న కన్నకనులే చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి.

ఈ రోజు మేకర్స్ స్పార్క్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. యువన్ శంకర్ రాజా ఈ పాటని థంపింగ్ బీట్స్‌తో వైరల్ ట్యూన్‌గా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి అందించిన లిరిక్స్ చాలా క్యాచిగా వున్నాయి. ఈ సాంగ్‌లో విజయ్ డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశాయి. విజయ్, మీనాక్షిచౌదరి మాగ్నటిక్ కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఈ సాంగ్ ఇన్సంట్ హిట్‌గా నిలిచింది. విజయ్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, మోహన్, జయ రామ్, స్నేహ, లైలా, అజ్మల్ అమీర్, మీనాక్షిచౌదరి, వైభవ్, యోగిబాబు, ప్రేమి అమరెన్, యుగేంద్రన్ వాసుదేవన్, అఖిలన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## ముత్యాల సుబ్బయ్య కొత్త చిత్రం

సమాజాన్ని జాగృతం చేసే కథలు, చక్కటి కుటుంబ ఇతివృత్తంతో యాభైకి పైగా సినిమాలను తీసిన ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య ఇప్పుడు నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు. ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంతర కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీ రంగంలోకి అడుగుపెట్టి తీస్తున్న చిత్రమిది. ముత్యాల మూవీ మేకర్స్ పతాకం పై తెరకెక్కనున్న ఈ చిత్రం రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు ప్రధాన పాత్రధారులు. వి శ్రీనివాస్(సిప్పీ) దర్శకత్వం వహించనున్నారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ఆగస్టు 9న ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం జరుపుకుంటుందని చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య వెల్లడించగా, దర్శకుడిగా ఎప్పటికీ గుర్తుంచుకునే అద్భుత చిత్రాలను అందించిన నాన్న సమర్పణలో ఈ చిత్రం ద్వారా నిర్మాతగా చిత్రపరిశ్రమలోకి ప్రవేశిస్తుండటం ఆనందంగా వుందని ముత్యాల అనంత కిషోర్ తెలిపారు. ఇతర విషయాలను చిత్రం ప్రారంభం రోజు వివరిస్తామని ఆయన చెప్పారు. దర్శకుడు వి. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఓ వైవిధ్యభరిత, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రతీ ఒక్కరూ చూసి తీరాల్సిన చిత్రంగా దీనిని మలచనున్నామని చెప్పారు. ఈ చిత్రంలో రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, రఘుబాబు, శుభలేఖ సుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవి ప్రసాద్ ఆదర్శ్ బాలకృష్ణ, శాంత కుమార్, గౌతం రాజు తదితరులు నటీనటులు.



## రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్‌కు బర్త్‌డే విషెస్ అందించిన 'తండేల్' టీం

యువ సామ్రాట్ నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్ బ్యానర్‌పై బన్నీవాసు నిర్మిస్తున్న మోస్ట్ వైటెడ్ మూవీ 'తండేల్'. ఈ సినిమాకి నేషన్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నారు. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ బర్త్‌డే సందర్భంగా 'తండేల్' టీం ఆయనకు విషెస్ తెలియజేసింది. హీరో నాగచైతన్య, డైరెక్టర్ చందూ మొండేటి, నిర్మాత బన్నీవాసు, దేవిశ్రీని కలిసి బర్త్‌డే విషెస్ అందించారు. ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

'తండేల్'లో మ్యూజిక్ ఒక మేజర్ హైలెట్‌గా వుండబోతోంది. సినిమా కోసం చార్ట్‌బస్టర్ అల్బమ్ కంపోజ్ చేశారు. దేవిశ్రీ. సాంగ్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సెన్సేషనల్‌గా వుండబోతున్నాయి. త్వరలోనే మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేస్తారు. 'తండేల్' లో నాగచైతన్య, సాయిపల్లవి ఇద్దరూ తమ కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేస్తున్నారు. ఇందులో డి - గ్లామర్ అవతార్‌లలో కనిపిస్తారు. మ్యాసీవ్ బడ్జెట్‌తో గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతున్న ఈ మూవీ ఇండస్ట్రీలో న్యూ టెక్నికల్ బెంచ్ మార్క్‌లను సెట్ చేయనుంది. దర్శకుడు చందు మొండేటి పాత్రల గెటప్‌లు, కాస్ట్యూమ్స్, బాడీ లాంగ్వేజ్, లోకల్‌సాంగ్ అంథెం టిక్‌గా ఉండేలా చాలా కేర్ తీసుకుంటున్నారు.

ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఈ చిత్రం విజువల్‌గా మ్యూజిక్‌గా ప్రేక్షకులు మెస్మరైజింగ్ సినిమాటిక్ ఎక్సపీరియన్స్‌ని అందించబోతోంది.




## 'సింబా' అందరినీ మెప్పిస్తుంది

అనసూయ, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సింబా'. సంపత్ నంది టీం వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద సంపద్ నంది, దాసరి రాజేందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సంపత్ నంది అందించిన ఈ కథకు మురళీ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 9న రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్, ఎమ్మెల్యే విజయరమణ రావు, రాజ్ ఠాకూర్‌లు అతిథులుగా విచ్చేశారు.

సంపత్ నంది మాట్లాడుతూ, ఈ మూవీ మొదలవ్వడానికి కారణం ఉదయభాను. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఉదయభాను నన్ను ఛాలెంజ్ చేసింది. కేసీఆర్ తలపెట్టిన హరితహారం గురించి తెలుసుకున్నా. అలాంటి టైంలో ఈ కథ విన్నా, అందరికి కనువిప్పు కలిగేలా, ఎంటర్టైన్ చేసేలా మంచి సందేశం ఇచ్చేలా ఉంటుంది. సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతోనే ఈ చిత్రం చేశారు.ఈ స్క్రిప్ట్ ఐడియా ఇచ్చిన విజయ్‌కు థాంక్స్. ఈ చిత్రం ఆగస్టు 9న రాబోతోంది. ఏ ఒక్కర్నీ నిరాశపర్చదు.అందరినీ మెప్పిస్తుంది. ఈ సినిమా చూస్తే వందమార్కులు వేస్తారని అన్నారు.

నిర్మాత రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మా కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థాంక్స్. ఇలాంటి కాన్సెప్ట్‌తో ఇండియన్ స్క్రీన్‌మీద సినిమా రాలేదు. సినిమా కోసం పనిచేసినవారందరికీ థాంక్స్. ఆగస్టు9 రాబోతోంది. అందరూ చూడండని అన్నారు.

మురళీ మనోహర్ మాట్లాడుతూ, సింబా చాలా కొత్తకథ, కొత్తపాయింట్‌తో రాబోతోంది. సంపత్ నంది అద్భుతంగా కథ రాశారు. నేను దర్శకత్వం వహించాను. నా ప్రయాణంలో తోడుగా నిలిచిన ఫ్యామిలీకి థాంక్స్. నాకు సహకరించిన టీంకు థాంక్స్ అందరూ చూసి ఆదరించండి అని అన్నారు.

నిర్మాత రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, 'వనజీవి రామయ్య కోటికి పైగా మొక్కలునాటారు. వీళ్లను చూసి ఇన్‌స్పైర్‌అయి ఈ కథ రాసుకున్నాం. మా కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థాంక్స్.మా చిత్రం అందరూ చూడండని అన్నారు.

అనసూయ మాట్లాడుతూ, ఆడియన్స్ ప్రశంసలు, అభిమానం వల్లే నేను ఇలాంటి చిత్రాలు చేయగలుగుతున్నాను. సింబా అందరినీ ఆకట్టుకుంటుందని అన్నారు. ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మీ అందరు గర్వపడే పాత్రలే చేస్తాను.అందరూ చూడండని అన్నారు.

జగపతి బాబు మాట్లాడుతూ, సింబా డ్యాక్యూమెంటరి కాదు. వృక్షంతో కనెక్ట్ చేసి తీసిన చిత్రం. ఈ కాన్సెప్ట్ అందరికీ నచ్చుతుంది అన్నారు.



మాజీ సభ్యులు సంతోష్‌కుమార్ మాట్లాడుతూ, ఈ సినిమా ఈవెంట్‌కు వచ్చాం. అందరూ మొక్కలు నాటంటి అని రాజేందర్ మంచి సందేశాన్నిచ్చే చిత్రాన్ని తీశారు. ఇలాంటి చిత్రాలే పెద్ద సక్సెస్ అవ్వాలి. సింబా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు.

భానుచందర్ మాట్లాడుతూ, ఇంత మంచి సందేశంతో ఉన్న సినిమాను నిర్మించిన నామిత్రుడు రాజేందర్‌కు ఆల్‌ది బెస్ట్. ట్రైలర్ చూస్తే సినిమాని చూడలన్న ఆసక్తి ఏర్పడింది. ఆగస్టు 9న వస్తున్న ఈ సినిమాను చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు.

ఎమ్మెల్యే విజయ రమణరావు మాట్లాడుతూ, ఈ మూవీ పెద్ద సక్సెస్ అవ్వాలి. ఈ చిత్రం పెద్ద హిట్ అయి నిర్మాతలకు లాభాలు రావాలని కోరుకుంటున్నానని అన్నారు.

## 'జీ2' నుంచి ఆరు స్టన్నింగ్ మూమెంట్స్

### రివీల్ చేసిన హీరో అడవి శేష్



హీరో అడివి శేష్ తన సెన్సేషనల్ స్పై థ్రిల్లర్ గూఢచారి 6వ యూనివర్సరీ సందర్భంగా ఫ్యాన్స్‌కోసం ట్విట్టర్‌లో థ్రిల్లింగ్ అనౌన్స్‌మెంట్ చేశారు. స్టన్నింగ్ మూమెంట్స్‌తో ఫ్యాన్స్‌ని థ్రిల్ చేశారు. గూఢాచారికి సీక్వెల్‌గా రూపొందుతున్న జీ2 ఫ్రాంచైజీని న్యూహైట్స్‌కు ఎలివేట్ చేస్తోంది. ఇప్పటికే 40శాతం షూటింగ్ పూర్తికావడంతో, మేకర్స్ సినిమాని ఇంటర్నేషనల్ స్కేల్‌లో ప్రజెంట్ చేస్తూ ఆరు స్టైలిష్ యాక్షన్ మూమెంట్‌లను రిలీజ్ చేశారు. జీ2లోని ఈ మూమెంట్స్ ఇండయాలోనే కాకుండా గ్లోబల్ ఫ్లాట్‌ఫారమ్‌లో ప్రత్యేకంగా నిలిచే స్పై థ్రిల్లర్‌ను ప్రెజెంట్ చేస్తున్నాయి. 2025 సెకండ్ హాఫ్‌లో గ్రాండ్‌గా విడుదల కానున్న జీ2 అన్ని ప్రధాన భారతీయ భాషల్లో అవైలబుల్‌గా వుంటుంది. ఈ చిత్రానికి వినయ్‌కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహించారు. శేష్‌తో కలిసి రైటర్‌గా కూడా వున్నారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు ఎడ్జ్ ఆఫ్‌ది సీట్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది.ఈ సందర్భంగా శేష్ మాట్లాడుతూ, 'గూఢాచారి' సినిమా చాలా ప్రత్యేకమైనది. జీ2 బిగ్గర్ అండ్ ఇంటర్‌నేషనల్ స్కేల్‌లో వుంటుంది. గూఢాచారి అభిమానులందరికీ జీ2 ఒక మ్యాసీవ్ విజువల్ ట్రీట్ అవుతుందని అన్నారు.దర్శకుడు సిరిగినీడి మాట్లాడుతూ, ప్రస్తుతం 40 షూటింగ్ పూర్తి చేశాం. సినిమా అద్భుతమైన క్వాలిటీతో వస్తోంది. ఈ సినిమాపై నమ్మకంగా, ఉత్సాహంగా ఉన్నాం అన్నారు. నిర్మాత టిజి విశ్వప్రసాద్ మాట్లాడుతూ, పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి ఒక మైల్ స్టోన్‌గా నిలిచిన 'గూఢచారి' చిత్రం 6వ యూనివర్సరీ జరుపుకుంటున్నాము. 'జీ2' 40% షూటింగ్ పూర్తి చేశాము. ఈ సీక్వెల్ ప్రేక్షకుల అంచనాలకు మించి వుంటుంది.అడవి శేష్ పెరానపర్మెన్స్, మా టీం డెడికేషన్ ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుంది. ఇది మునుపెన్నడూ చూడని థ్రిల్లింగ్ అడ్వెంచర్ అని అన్నారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, 'మా అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లో జీ2 ఒకటి ఇంటర్‌నేషనల్ స్కేల్ ప్రొడక్షన్ తీసుకురావడానికి శేష్, వినయ్,టీం చాలా కష్ట పడుతున్నారు. సినిమా గ్రాండియర్‌గా వుంటుంది. జీ2 టీం అథెంటిక్,బ్రెత్ టేకింగ్ స్పై థ్రిల్లర్‌ను అందించడానికి రెడీ అవుతోంది అన్నారు.

4-8pg5.qxd:4-8pg5.qxd 01/01/01 6:51 AM Page 1



# 2029లో కూడా అధికారం ఎన్డీయేదే

## మళ్లీ మోడీయే ప్రధాని

### చండీఘడ్‌లో హోంమంత్రి అమిత్‌షా



**చండీఘడ్,ఆగస్టు 4:** విపక్షాలు ఎంతచేసినా కూడా 2029లో మళ్లీ ఎన్డీయే అధికారంలోకి వస్తుందని మళ్లీ నరేంద్రమోడీయే ప్రధాని అవుతారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. గడచిన మూడు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుచుకున్న స్థానాలకంటే బిజెపికి ఈ ఎన్నికల్లో అధిక స్థానాలు లభించాయనే విషయం వారికి తెలియదని ఎద్దేవాచేసారు. అస్థిరతను కోరుకుంటున్న ఈ నాయకులు పదేపదే ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగదని ప్రచారంచేస్తున్నారని, తమ ప్రభుత్వం పదేళ్ల పదవీకాలం పూర్తిచేయడంతోపాటు రానున్న ఎన్నికల్లోనూ విజయం సాధించి మూడవ ఎన్డీయే ప్రభుత్వం కూడా పదవీకాలం పూర్తి చేసుకుంటుందని పేర్కొన్నారు. చండీఘడ్‌లో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న అమిత్‌షా ప్రసంగిస్తూ మళ్లీ ఎన్డీయేదే అధికారం అని ఖరాఖండిగా తేల్చిచెప్పారు. 24 గంటల మంచి నీటిసరఫరా ప్రాజెక్టును కేంద్ర హోంమంత్రి ప్రారంభించిన అనంతరం సభలో మాట్లాడారు. విపక్ష ఇండియా కూటమి మరోసారి విపక్షంలో కూర్చునేందుకు సిద్ధపడాలని అన్నారు. విపక్ష పాత్రపోషించడం ఎలా అనేది వారు నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు. విపక్షం ఏం చేసినా అధికారంలోకి రావడం అసాధ్యం కాదని,కానీ విపక్షాలు కలలు కనడం సహజమని ఆయన ఎద్దేవా చేసారు. ప్రతిపక్ష పార్టీలు ఏం చెప్పదలుచుకున్నా బిజెపి కేడర్ ఎన్డీయే కేడర్ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో కొంత విజయంతోనే ఎన్నికల్లో గెలిచినట్లు భావిస్తున్నారని, కాంగ్రెస్ కంటే బిజెపి ఎక్కువ సీట్లు గెలుచుకుందని ఆయన ప్రస్తావించారు. గత మూడు ఎన్నికల్లోను బిజెపికే అత్యధిక సీట్లు దక్కించుకుంటున్నాం. కొన్ని సీట్ల విజయంతోనే మేం ఎన్నికల్లో విజయంసాధించేసామని విపక్షాలు భావిస్తున్నాయని ఎద్దేవా చేసారు. గడచిన మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే బిజెపికి ఎక్కువ సీట్లు వచ్చినట్లు బహుశా వారికి తెలియదని అమిత్‌షా ఎద్దేవా చేసారు.

# 370కి పెరిగిన వయనాడు మృతులు

**వాయనాడు, ఆగస్టు 4:** కొండచరియలు విరిగిపడి విషాదం చోటుచేసుకున్న వాయనాడులో ఆదివారం కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరింతమంది సహాయక సిబ్బంది భారీ యంత్రసామాగ్రితో ఆప్రాంతంలో సహాయ పనుల్లో నిమగ్నం అయ్యారు. ఇప్పటివరకూ మృతుల సంఖ్య 370కి పెరిగింది. చాలియార్‌నదిలో ఇప్పటికీ గాలింపు చర్యలు జరుగుతూనే ఉన్నాయి. మాలాప్పురం, కోజీకోడ్ జిల్లాల్లోనే ఎక్కువ ప్రాణనష్టం జరిగినట్లు తెలుస్తోంది. నీలాంబూర్ ప్రాంతం సందర్శించిన మృతదేహాలను రికవరీ చేసారు. విషాదం జరిగిన ప్రాంతంలో పర్యాటక మంత్రి పిఎ మహ్మద్ రియాస్ అక్కడే ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటికీ 216 మంది ఆచూకీ గల్లంతయిందని చెప్పారు. అధునాతన రాడార్లు, డ్రోన్లు, భారీ యంత్రాలతో రక్షణ చర్యలు చేపట్టారు. చాలియార్ నది 40 కిలోమీటర్ల వరకూ గాలింపు జరుగుతోందని, ఈ నది వయనాడు, మలాప్పురం, కోజీకోడ్ జిల్లాలమీదుగా వెళుతున్నందున ఎక్కువ మృతదేహాలు ఆప్రాంతంనుంచే వస్తున్నట్లుచెప్పారు. ఇప్పటికీ నేవీ, పోలీస్,

## ఇప్పటికీ 216 మంది ఆచూకీ గల్లంతు



ఫైర్, ఎయిర్‌ఫోర్స్ రక్షణ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ నదినుండే 13 మృతదేహాలు విడిభాగాలనుకూడా స్వాధీనం చేసుకున్నారు. దీనితో ఒక్క చాలియార్ నదిలోనే 73 మృతదేహాలు, 132 శరీరభాగాలు లభించినట్లయింది. ఒక్క చాలియార్‌నదిలోనే 215 వరకూ మృతదేహాలు ఉన్నాయని మంత్రి రియాస్ తెలిపారు. వీరిలో 98 మంది పురుషులు, 87మంది మహిళలు, ముగ్గురు బాలురు, నలుగురు బాలికలు ఉన్నారు. గాలింపు చర్యల్లో నైపుణ్యం ఉన్న ప్రైవేటు ఏజెన్సీల బృందాలను కూడా నియమించారు. కొండచరియలు ప్రాంతంలో వీరుసైతం గాలింపు చర్యలుచేపట్టారు. ముండక్కై, చూరల్‌మలా ప్రాంతాల్లోనే కొండచరియలు ఎక్కువ విరిగిపడ్డాయి. వీటిని ఆరు జోన్లుగా విభజించి బృందాలు గాలిస్తున్నాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ సహాయక చర్యల్లో పాల్గొంటున్న అన్ని విభాగాలను అభినందించారు. ధైర్యసాహసాలతో ప్రజలను తరలిస్తున్న బృందాలను ఆయన ప్రత్యేకించి అభినందించారు. కేరళలోనే సంభవించిన అతిపెద్ద ఉపద్రవమని ముఖ్యమంత్రి అన్నారు. చూరల్‌మల, ముండక్కై ప్రజలు ఇప్పటికీ సర్వం కోల్పోయిన స్థితిలో ఉన్నారని, ప్రకృతి వైపరీత్యంతో ప్రజలకు అపారనష్టం వాటిల్లిందన్నారు. కాగా ఈ ఉపద్రవంలో కలతింగల్ నౌషిబా కుటుంబానికి చెందిన 11 మంది కూడా ఈ కొండచరియలు విరిగిపడిన ఘటనలో చనిపోయారు. వీరిలో తండ్రి, తల్లి, అన్నయ్య, ఇద్దరుకోడళ్లు, ఆరుగురు మేనల్లుళ్లు, మేనకోడళ్లు ఉన్నారు. వీరంతా ముండక్కైలోని పాత ఇంట్లోనే ఉంటున్నారు. దీనితోపాటు నౌషిబా భర్త కుటుంబానికి చెందిన ఐదుగురు కూడా కొండచరియలు విరిగిపడి మృతిచెందారు. వీరిలో అత్త, ఇద్దరు కోడళ్లు వారిద్దరు పిల్లలు ఉన్నట్లు అంచనా. శిథిలాల నుంచి కొత్తశరీరం తీసినపుడల్లా సిబ్బంది కళ్లల్లో భయం కనిపిస్తోంది. కాళ్లు, చేతులు, ఒక్కి పోయినా ముఖాన్ని బట్టి గుర్తించాల్సి వస్తోందని బాధితుల కుటుంబాలు వాపోతున్నాయి. చేతికున్న మెహిందీ చూసిన ఒక మహిళ తన మేనకోడలుగా భావించి పొరబడింది.

# బంగ్లాదేశ్‌లో మళ్లీ కోటా మంటలు

## 35 మంది మృతి, 100 మందికిపైగా గాయాలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** బంగ్లాదేశ్‌లో తలెత్తిన ఘర్షణల కారణంగడా 35 మంది చనిపోయారు. అధికార అవామీ లీగ్‌కు చెందిన మద్దతుదారులు, నిరసనకారులమధ్య ఎక్కువ ఘర్షణలు చోటు చేసుకోవడంతో తాజాగా 35 మంది చనిపోయారు. దీనితో భారత విదేశాంగశాఖ బంగ్లాదేశ్‌లో ఉంటున్న భారతీయులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. సిల్‌హెట్‌లోని భారత అసిస్టెంట్ హైకమిషన్‌కు అందుబాటులో ఉండాలని అలాగే అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేయాలంటూ నిరసనకారులు మళ్లీ ఆందోళనకు దిగారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా రిజర్వేషన్ డిమాండ్లపైనే ఈనిరసనకారులుమళ్లీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారు. కొన్నిరోజుల క్రితమే సుమారు 200మంది వరకూ ఈ హింసలో చని పోయారు. పోలీసులు, నిరసనకారుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగుతున్నాయి. బంగ్లాదేశ్ విముక్తికి జరిగిన యుద్ధంలో పాల్గొన్న వీరుల కుటుంబీకులకు 30శాతం రిజర్వేషన్ కోటాను నిర్ణయించడంపై తీవ్రనిరసన వ్యక్తం అవుతోంది.





1971లో బంగ్లాదేశ్ విమోచనోద్యమానికి యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. కొద్దిరోజుల పాటు సద్దుమణిగిన అల్లర్లు, నిరసనలు మళ్లీ చెలరేగాయి. షేక్ హసీనా రాజీనామాకు అధికారఅవామిలీగ్ ససేమిరా అంగీకరించలేదు. ఛాత్రా లీగ్, జుబో లీగ్ కార్యకర్తలనుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురయింది. బంగ్లాదేశ్ హోంశాఖ దేశవ్యాప్తంగా ఆదివారం సాయంత్రంనుంచి నిరవధిక కర్ఫ్యూ విధించాలని నిర్ణయించింది. దేశంలో విద్రోహక చర్యలకు పాల్పడుతున్న వారిని ఉపేక్షించేదిలేదని, నిరసనకారులు విద్యార్థులు కాదని, ఉగ్రవాదులని ప్రజలు వారిని కఠినంగా అణిచివేయాలని పిలుపునిచ్చింది. ప్రధాని షేక్ హసీనా ఇందుకోసం భద్రతా వ్యవహారాల కమిటీతో సమావేశం అయ్యారు. అంతేకాకుండా నిరసనకారులను కఠినంగా అణిచివేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, పోలీస్ ఇతర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రంగ్‌పూర్‌లో నలుగురు ఆవామి లీగ్ మద్దతుదారులు చనిపోగా వందమందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. మరో ఇద్దరు బోగ్రా, మాగురా ప్రాంతాల్లో చనిపోయారు. వీరిలో ఛాత్రాదళ్ నేత కూడా ఉన్నారని స్థానిక మీడియా వెల్లడించింది. యాంటీ డిస్క్రిమినేషన్ స్టూడెంట్స్ మూవ్‌మెంట్‌గా బయలుదేరిన ఉద్యమంలో హసీనా రాజీనామా చేయాలంటూ నినాదాలు పెరిగాయి. ఇటీవలి హింసలో చనిపోయిన వారి కుటుంబాలకు న్యాయం జరగాలని, కోటా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. బంగబంధు షేక్ ముజీబ్ మెడికల్ యూనివర్సిటీలో అనేక వాహనాలను గుర్తుతెలీని దుండగులు ధ్వంసం చేసారు. కర్రలు చేతపట్టుకుని కార్లు, అంబులెన్సులు, మోటారుసైకిళ్లు, బస్సులను ధ్వంసం చేస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. హసీనా నిరసనకారులు చర్చలకు రావాలని ఇచ్చిన పిలుపునుకూడా నిరసనకారులు వ్యతిరేకించారు. వారు మాత్రం ప్రభుత్వం వెంటనే రాజీనామాతో దిగిపోవాలనే డిమాండ్ చేస్తున్నారు.



# మందిరం పక్కనే కూలిన గోడ

## పలువురు చిన్నారులు సహా తొమ్మిది మంది మృతి

**భోపాల్, ఆగస్టు 4:** రాష్ట్రంలోని సాగర్ జిల్లాలో ఒక గోడ కూలిపోయిన సంఘటనలో తొమ్మిది మంది చిన్నారులు మృతిచెందగా మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారు. షాపూర్‌లోని హర్‌దౌల్ బాబా మందిరం వద్ద ఈసంఘటన చోటు చేసుకుంది. గాయాలపాలయిన చిన్నారులను సురక్షితంగా బయటకు తీసి ఆసుపత్రిలో చేర్చారు. మందిరంలో జరిగే ఒక ఆధ్యాత్మిక కార్య క్రమం కోసం శివలింగాలు తయారు చేస్తున్నారని ఈ తరుణంలోనే పక్కనే ఉన్న ఇంటి గోడ వారిపై కూలిపడిందని స్థానికులు తెలిపారు. 50ఏళ్ల కాలంనాటి పాత ఇల్లు కావడంతో భారీ వర్షాలకు ఈ ఇంటిగోడ కూలిపడిందని అధికారులు చెపుతున్నారు. పోలీసులు స్థానికులు సహాయక కార్యక్రమాల్లో పాల్గొని బాధితులను బయటికి తెచ్చారు. అలాగే ఒక ఎర్త్ మూవర్‌ను కూడా తీసుకువచ్చి శిథిలాలను పెకలిస్తున్నారు. ఉన్నతాధికారులు కూడా స్పాట్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ పిల్లలందరూ 10 నుంచి 15 ఏళ్లలోపువారేనని జిల్లా అధికారులు తెలిపారు. ఈ సంఘటన తనను ఎంతో బాధించిందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అన్నారు. మృతుల కుటుంబాలకు నాలుగు లక్షలు చొప్పున పరిహారం అందచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా చిన్నారులు మృతి చెందడంపై తీవ్ర కలవరం వ్యక్తం చేసారు. ఈ సంఘటనతనను కలిచివేసిందని, బాధితులు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. రేవాజిల్లాలో ఒక గోడకూలి నలుగురు చిన్నారులు చనిపోయిన సంఘటన మరుసటి రోజే ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఒక స్కూలు నుంచి తిరిగి ఇళ్లకు వస్తుండగా గోడకూలి ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇంటియజమానిని పోలీసులు అరెస్టు చేసారు. భారీ వర్షాల కారణంగా గోడలు కూలిపోతున్న సంఘటనలు మధ్యప్రదేశ్‌లో ఎక్కువ నమోదవుతున్నాయి. వర్షాలకు సంబంధించిన సంఘటనల్లో 200 మంది చనిపోయారు. సుమారు 206ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. 2403 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.



# డబుల్‌డెక్కర్ బస్సును ఢీకొన్న కారు

## ఏడుగురు మృతి, 46 మందికి గాయాలు

**లక్నో,ఆగస్టు 4:** ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్ హైవేపై జరిగినరోడ్డు ప్రమాదంలో ఏడుగురుచనిపోయారు. మరో 46మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలయ్యాయి. అటుగా ప్రయాణిస్తున్న డబుల్‌డెక్కర్ బస్సు కారును ఢీకొనడంతో ఈప్రమాదంజరిగిందని అంచనా. ప్రమాదానికి ముందు కారుడ్రైవరు నిద్రావస్థలో ఉండి స్టీరింగ్ అదుపు తప్పడంతోనే అటుగా వెళుతున్న డబుల్ డెక్కర్ బస్సును ఢీకొట్టిందని చెపుతున్నారు. మృతిచెందిన వారిని ప్రద్యుమన్, మను,అతని తల్లి చందా వీరంతా కన్నౌజ్ ప్రాంతానికి చెందినవారేనని చెపుతున్నారు. బస్సు ప్రయాణీకుల్లో లఖింపూర్‌ఖేరికి చెందిన ప్రకాష్, అమేథికి చెందిన రాజుషా, మరో ఇద్దరు వ్యక్తులుచనిపోయినట్లు తెలిపారు. డబుల్ డెక్కర్ బస్సు రాయ్‌బరేలినుంచి ఢిల్లీకి వెళుతోంది. ఈక్రమంలోనే రాత్రి 12.30 గంటలప్రాంతంలో ఒక కారును ఢీకొట్టిందని బస్సులో 60 మందికిపైగా ప్రయాణీకులుంటే వారిలోనలుగురుచనిపోయారని 25 మందికి గాయాలయినట్లు పోలీసులు తెలిపారు. వీరందరినీ ఆసుపత్రికి తరలించామన్నారు. కారులో ఉన్న ముగ్గురుచనిపోయినట్లు తేలింది. మొత్తంగా ఏడుగురు మృతిచెందినట్లు ఎస్ఎస్‌పి ఇట్టావా సంజయ్‌కుమార్ వర్మ తెలిపారు. మొత్తంగా గాయపడినవారు 46 మందివరకూ ఉన్నారు. వీరందరిని యుపి మెడికల్ యూనివర్సిటీకి తరలించారు. ఇట్టావా సీనియర్‌ఎస్‌ఎస్‌పి, అదనపు జిల్లామేజిస్ట్రేట్ అభినవ్ రంజన్ శ్రీవాస్తవ ఇతర పోలీసు అధికారులు ఆప్రాంతానికి హుటాహుటిన చేరుకుని సహాయ చర్యలను పర్యవేక్షించారు.

# సెల్ఫీ తీసుకుంటూ వంద అడుగుల లోయలో పడిన మహిళ

**పూణె, ఆగస్టు 4:** సెల్ఫీ తీసుకుంటూ లోయలోకి జారిపడిన 29 ఏళ్ల యువతి ఉదంతం వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఈసంఘటన చోటుచేసుకుంది. పూణె నుంచి సతారా జిల్లాలోని బోర్నేఘాట్‌ప్రాంతానికి ఈ మహిళ వచ్చింది. ఆమెతోపాటు కొందరు స్నేహితులు కూడా వచ్చారు. తోషేఘార్ జలపాతం వద్ద ఆమె సెల్ఫీతీసుకుంటూ వంద అడుగులలోయలోకి పడిపోయింది. అయితే హోంగార్డు, కొందరు పర్వతారోహకుల సాయంతో ఆమె సురక్షితంగా పైకి చేరుకోగలిగింది. సోషల్‌మీడియాలో ఆమెను సురక్షితంగాపైకి తీసుకువస్తున్న ఉదంతం మొత్తం వైరల్ అయింది. వెంటనే ఆమహిళనను ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కొన్ని రోజులక్రితమే 26 ఏళ్ల ఇన్‌స్టా ఇన్‌ఫ్లూయెన్సర్ ఒకరు మహారాష్ట్రలోని రాయ్‌గడ్‌వద్ద కుంభే జలపాతం వద్ద రీల్స్‌చేస్తూ అందులో పడి చనిపోయిన సంగతి తెలిసిందే. ఆన్వి కాందర్ తన ఏడుగురు స్నేహితులతో కలిసి గతనెల 16వ తేదీ టూరిస్టు ట్రిప్‌గా వచ్చాడు. ఆన్వి విడియో చేస్తుండగానే 100 అడుగుల కిందకు లోయలోకి పడిపోయాడు. ఈసంఘటనలతో స్థానిక అధికారులు ఎవ్వరూ కూడా విడియోలు, సెల్ఫీలు తీయకూడదని ఆంక్షలు కఠిన నిబంధనలు అమలుచేస్తున్నారు. కేవలం ప్రకృతి అందాలు చూసేం దుకు అయితే అపాయం లేదని, ఇన్‌స్టా రీల్స్, సెల్ఫీల పేరుతో దుస్సాహసాలు చేస్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అధికారులు కఠిన నిబంధనలు అమలుచేస్తున్నారు.




# తీహార్‌జైలు నుంచే గ్యాంగ్‌స్టర్ ఫొటోలు అప్‌లోడ్

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** తీహార్ జైలులో ఉంటున్న పేరు మోసిన గ్యాంగ్‌స్టర్ నవీన్ బాలి తన మొబైల్‌ఫోన్ ద్వారా జైలు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నాడు. తన ఇన్‌స్టా ఖాతా నుంచి పలుమార్లు జైలుకు సంబంధించిన ఫోటోలను ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేసాడు. ఈ విషం తెలుపుతూ హర్యానా ఇంటెలిజెన్స్ విభాగం తీహార్‌జైలు డైరెక్టర్ జనరల్‌కు, ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు లేఖలు పంపింది. దాంతో ఈ ఘటనపై విచారణ జరపాలని స్పెషల్‌సెల్ పోలీసులకు, క్రైమ్‌బ్రాంచ్ పోలీసులకు కమిషనర్ ఆదేశాలు జారీచేసారు. జైలులో ఉన్న నవీన్ బాలిపై హత్య, దోపిడి, హత్యాయత్నం తదితర కేసులున్నాయి. అతడు నీరజ్ బవానా గ్యాంగ్‌లో ముఖ్యమైన సభ్యుడు. చాలా ఉదంతాల్లో నీరజ్‌కు ఆతడు సహచరుడిగా కొనసాగాడు. 2021 రోహిణి కోర్టులో జితేంద్ర గోగిని హత్యచేసిన కేసులో కూడా నవీన్ బాలి నిందితుడిగా ఉన్నాడు. హర్యానా పోలీసులు ఈమధ్య నేరస్తుల సోషల్‌మీడియా ఖాతాలను స్కాన్ చేస్తున్నారు. ఈ సమయంలో నవీన్‌బాలి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జైలు చిత్రాలను పోస్టు చేసినట్లు వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి హర్యానా ఇంటెలిజెన్స్ శాఖ అదనపు డైరెక్టర్ అశోక్ మిట్టల్ తీహార్ జైలు డైరెక్టర్ జనరల్ సతీష్ గోల్చా ఢిల్లీ కమిషనర్‌కు లేఖ రాసారు. మే,జూన్‌లో మూడు సార్లు ఫోటోలు అప్‌లోడ్‌చేసినట్లు లేఖలో వివరించారు. చివరి సారిగా జులై 8న బాలి ఇన్‌స్టాలో జైలు ఫోటోను అప్‌లోడ్‌చేసాడు. ఢిల్లీ ఎన్సీఆర్‌లోని చాలా మంది నేరస్థులు తమ సోషల్‌మీడియా ఖాతాల్లో ఫోటోలు అప్‌లోడ్ చేస్తున్నారు. వాటిని జైలు నుంచి కాకుండా బయట ఉన్న వారి అనుచరులు పోస్టుచేస్తారు. కోర్టులో హాజరుపరిచే సమయంలో వారి విడియోలను తీసి సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లో పెడుతున్నారు. కానీ నవీన్ బాలి పెడుతున్న ఫోటోలు జైలు లోపలి నుంచే అప్‌లోడ్ అవుతుండటం గమనార్హం.



# భార్యను హత్యచేసి భర్త ఆత్మహత్య

**ముంబయి,ఆగస్టు 4:** ఒక వ్యక్తి తన ఇంట్లో భార్య గొంతునొక్కి హత్యచేసి ఆ తర్వాత అపార్టుమెంట్ బిల్డింగ్ పైనుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అంతకుముందు వేరే ప్రాంతంలో పనిచేస్తున్న కుమారుడి కోసం విమాన టికెట్లు కూడా బుక్ చేసాడు. మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఈ సంఘటన జరిగింది. గోరేగావ్ అపార్ట్‌మెంట్ బిల్డింగ్ ముందున్న రోడ్డుపై 58 ఏళ్ల వ్యక్తి శవమయి కనిపించాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆసుపత్రికి తరలించగా ఆతడు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. మృతుడు కిషోర్ పెడ్నేకర్‌గా పోలీసులు గుర్తించారు. జిమ్ సామగ్రి సేల్స్‌మాన్‌గా పనిచేస్తున్నట్లు తేలింది. ఆతడి మరణంగురించి భార్యకు చెప్పేందుకు పలుమార్లు ఆమెకు ఫోన్ చేసారు. ఆమె ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఆ ఫ్లాట్‌కు పోలీసులు చేరుకున్నారు. లోపలినుంచి డోర్ లాక్ చేసి ఉన్నట్లు గ్రహించారు. మృతుడి మెడలో లాకెట్‌గా ఇంటి తాళం చెవి ఉన్నట్లు గుర్తించిన పోలీసులు తలుపులు తెరిచి చూస్తే థెరపిస్టు అయిన కిశోర్ భార్య 57ఏళ్ల రాజశ్రీ మృతదేహాన్ని చూసి షాక్ అయ్యారు. మనస్థాపంలో ఉన్న భర్త కిషోర్ తన భార్య గొంతునొక్కి చంపి ఆ తర్వాత అపార్టుమెంట్ బిల్డింగ్ పైనుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీనికి ముందు ఢిల్లీలో పనిచేస్తున్న కొడుకు కోసం ఢిల్లీనుంచి ముంబైకి విమాన టికెట్‌ను బుక్ చేసాడని అతడి బ్యాంకు ఖాతాల వివరాలను వాట్సాప్‌ద్వారా దగ్గరి బంధువుకు పంపినట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



# తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను జైలుకు పంపిన మోడీ!


**న్యూఢిల్లీ, ఆగస్టు 4 :** ఢిల్లీలో ప్రభుత్వ స్కూళ్ల పరిస్థితి మెరుగు =పరిచి, మొహల్లా క్లినిక్‌లను ఏర్పాటు చేసి ఉచితన విద్యుత్‌ను అందించిన ఘనత ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ దేనని ఆయన భార్యసునీతా కేజ్రీవాల్ అన్నారు. హరియాణలోని సోహ్నాలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సునీతా కేజ్రీవాల్ మాట్లాడారు. దేశంలో ఈ తరహా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేజ్రీవాల్ ఒక్కరే చేయగలిగారని ప్రధాని మోడీ ఇలాంటి అభివృద్ధి పనులుచేపట్టలేదని ఆమె పేర్కొన్నారు. అరవింద్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేసేందుకు ప్రధాని మోడీ కుట్రపూరితంగా తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను జైల్లో పెట్టించారని ఆరోపించారు. హరియాణ బిడ్డ కేజ్రీవాల్ ఎన్నటికీ ప్రధాని మోడీ ముందు తలవంచబోరని ఆమె స్పష్టం చేశారు. 2014లో నరేంద్రమోడీ ప్రధాని అయిన సమయంలో గుజరాత్ ప్రజలు ఆయనకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఇక దేశంలోనే హరియాణకు గర్వకారణంగా నిలిపిన కేజ్రీవాల్‌కు రానున్న హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆదరిస్తారని, బీజేపీకి ఒక్కఓటు కూడా వేయరని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.



# జాతీయ విపత్తుగా వయనాడుకు గుర్తింపు!

## కేంద్ర మంత్రి సురేష్‌గోపి

**వయనాడ్, ఆగస్టు 4 :** వయనాడ్ విషాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని వివిధ వర్గాల నుంచి డిమాండ్ వస్తుండటంతో ఈ విషయాన్ని కేంద్రం పరిశీలిస్తుందని కేంద్ర మంత్రి సురేష్ గోపి అన్నారు. కేరళలోని వయనాడ్‌లో సంభవించిన ప్రకృతి విపత్తు వందలాది మందిని బలి తీసుకొంది. ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనను జాతీయ విపత్తుగా పరిగణించాలని వివిధ వర్గాల నుంచి డిమాండ్లు వస్తుండటంతో నిబంధన ప్రకారం ఈ ఘటనను జాతీయ విపత్తుగా గుర్తించడం సాధ్యపడుంతో లేదో కేంద్రం పరిశీలించనుంది. అని కేంద్ర మంత్రి సురేష్ గోపీ తెలిపారు. కొండ చరియలు విరిగి పడిన ప్రాంతాల్లో కొనసాగుతునన సహాయకచర్యలను ఆయన పరిశీలించారు. కొండ చరియుల విరిగి పడడంతో ముండక్కై, చూరాల్‌మల్ ప్రాంతాల్లో వందలాది ఇళ్లు తుడిచి పెట్టుకుపోయాయి. దీంతో వయనాడ్‌వచ్చిన కేంద్ర మంత్రి రెస్క్యూ సిబ్బందితో సంభాషించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విపత్తు సంభవించిన ప్రాంతాలను సందర్శించిన ప్రతి విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచుతానని, రాష్ట్ర ప్రభుత్వం విపత్తుపరిణామాల్ని వివరిస్తూ కేంద్రానికి సమాచారం తెలియజేయాలన్నారు. తద్వారా కేంద్రం నుంచి వీలైనంత సాయం లభిస్తుందని తెలిపారు. ఈ ఘటన జాతీయ విపత్తుగా ప్రకటించాలన్న డిమాండ్ కేంద్ర ప్రభ్తువ పరిశీలించనుందన్నారు. విపుత్తు నుంచి ప్రాణాలతో బయటపడిన వారికి పునరావాస కల్పించడంతోపాటు వారిక కౌన్సిలింగ్ అందించాలని గోపీ అన్నారు. ప్రస్తుతం సహాయాక చర్యలను వేగవంతం చేశారు. జిల్లా యంత్రాంగం విడుదల గణాంకాల ప్రకారం ఇప్పటికి 200కు పైగా మృతదేహాలను వెలికితీశారు. సహాయాక చర్యలు కొనసాగుతున్నాయి. ఇంకా కొందరి ఆచూకి తెలియరాలేదు.



# ఢిల్లీ మెట్రోలో ప్రయాణించిన మాజీ ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు :** జనతాదళ్ పార్టీ అధినేత, మాజీ ప్రధాని దేవగౌడ ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆదివారం ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. మాజీ ప్రధాని తమతో ప్రయాణించడం ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దేవగౌడ అధికారులతో ముచ్చ టిస్తూ మెట్రో సేవల గురించి తెలుసు కున్నారు. కాగా ఢిల్లీలో ప్రధాని మోడీ ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రుల మ్యూజియాన్ని దేవ గౌడ సందర్శించారు. దీనికి సంబంధించిన విష యాలు సోషల్ మీడియాలో పంచుకున్నారు. 'ఢిల్లీలోని ప్రధాన మంత్రుల మ్యూజియాన్ని సందర్శించారు. ఇది ఒక అపూ ర్వమైన అనుభవం మన ప్రధానులు దేశ అభివృద్ధికి అం దించిన సహకారాన్ని, వారి భిన్న నేపథ్యాలను తెలియజేస్తూ ఈ మ్యూజియం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఆయన పేర్కొన్నారు. కర్ణాటకలోని మారుమూల గ్రామం లోని పేద రైతు కుటుంబాలనికి చెందినతాను దేశ ప్రధాని కావడానికి ఈ మ్యూజియంలో చోటు దక్కించుకోవడానికి ప్రజలే అండగా నిలిచారని తెలిపారు.



# 'మీ సేవలకు బిగ్‌సెల్యూట్ట్' ఆర్మీకి బాలుడు లేఖ

**తిరువనంతపురం, ఆగస్టు 4:** వయనాడ్‌లో వందలాది ప్రజల ప్రాణాలను కాపాడుతున్న ఆర్మీ అధికారులకు ఓ బాలుడు లేఖ రాశాడు. ఈ లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. కేరళలోని వయనాయడ్‌లో ప్రకృతి సృష్టించిన పెను విపత్తు ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. వెంటనే సహాయక చర్యల్లోకి దిగిన భారత ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, అటవీశాఖ బృందాలు మట్టి దిబ్బల్లో, కొండ చరియల్లో చిక్కుకుపోయిన వారిని తమ ప్రాణాలు తెగించి కాపాడుతున్నారు. వీరికి దేశంపై ఉన్న ప్రేమ, పనిలో నిబద్ధతను చూసి ఓ చిన్నారి లేఖ రాశాడు. ఈ లేఖకు ఆర్మీ కూడా స్పందించడంతో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వయనాడ్‌కు చెందిన 3వ తరగతి విద్యార్థి ఆర్మీకి లేఖ రాస్తూ, ప్రియమైన ఇండియన్ ఆర్మీ.. నా జన్మస్థలం వయనాడ్‌లో ప్రకృతి విలయం విధ్వంసం సృష్టించింది. శిథిలాల కింద చిక్కుకున్న ఎంతో మంది ప్రజలను మీరు ప్రాణాలకు తెగించి కాపాడటం చూశాను. ఆహారం లేక పోయినా బిస్కెట్లు తింటూ సరిపెట్టుకుంటున్నారు. బాధితులు కాపడడానికి వంతెనలు నిర్మిస్తున్నారు. ప్రజల కోసం మీరు శ్రమిస్తున్న తీరు చూస్తుంటే గర్వంగా వుంది. నేను కూడా ఏదో ఒక రోజు సైన్యంలో చేరి మీలాగా దేశాన్ని రక్షిస్తాన్ను అని రాసుకొచ్చాడు.



వార్త, సోమవారం 5, ఆగస్టు 2024



ఆదివారం దుర్గమ్మకు ఆషాఢం సారె సమర్పించేందుకు వస్తున్న ఇఒ కెఎస్‌రామారావు దంపతులు, ఆలయ సిబ్బంది

# 23న శ్రావణ వరలక్ష్మీ వ్రతాలు

## దుర్గమ్మకు ఆలయ సిబ్బంది ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఆషాడమాసం చివరి రోజు ఆదివారం అమావాస్య రోజున ఆలయ సిబ్బంది, వేదపండితులు అర్చకులతో సహా కూడి ఆషాడం సారెను అందించారు. అర్చక స్వాములు ఆషాడం సారెకు పూజలు నిర్వహించి వారికి వేదాశీర్వచనాలు అందించారు. అలాగే శ్రావణమాసం సందర్భంగా 23వ తేదీన ఆలయంలోసామూహికవరలక్ష్మీవ్రతాలు రూ.1500/-లు ఆర్జితసేవగాను, ఉచిత సేవగాను నిర్వహించనున్నారు. **నిత్యాన్నదాన పథాకానికి విరాళం :** దుర్గమ్మ ఆల యంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి ముస్తఫా నగర్, చీరాలకు చెందిన మద్దుల నాగేశ్వరరావు కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం రు.1,00,000ల విరాళాన్ని ఈవో కెఎస్ రామా రావుకు అందించారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపం డితులు వేదాశీర్వచనం పలికారు. ఆలయంలో లోక సంరక్షణార్ధం ప్రతి ఆదివారం లాగానే సూర్యారాధన నిర్వహించారు.

**అలరించిన నృత్యవైభవం:**

దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం విజయవాడకు చెందిన శ్రీ భాగవతుల వెంకట రామశర్మ బృందం నృత్యం హృద్యంగా ప్రదర్శించి భక్తుల మన్ననలందుకున్నారు.



# వాండర్సే వండర్స్..రెండో వన్డేలో శ్రీలంక విజయం

## 32 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి



**కొలంబో, ఆగస్టు 4:** పొట్టిసిరీస్‌లో శ్రీలంకను అల్లాడించిన భారత జట్టు వన్డే సిరీస్‌లో తేలిపోతోంది. తొలి వన్డేను అనూహ్యంగా టైతో ముగించిన టీమిండియా రెండో వన్డేలో స్పిన్‌ఉచ్చులో వణికిపోయింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 62తో మెరుపు ఆరంభం ఇచ్చినా లంక లెగ్ స్పిన్నర్ జెఫ్రీ వాండర్స్ 33 పరుగులిచ్చి ఆరు వికెట్లు తీసి ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ప్రేమదాస స్టేడియంలో భారత టాపార్డర్, మిడిలార్డర్‌ను డగౌట్‌కు పంపి లంకను గెలిపించాడు. అయితే అక్షర్‌పటేల్ 44, వాషింగ్టన్‌సుందర్‌లు 15 పరుగులతో మొండిగా పోరాడి ఆశలు రేపారు. కానీ గత మ్యాచ్‌లో చివరి రెండు వికెట్లు తీసిన లంక సారథి చరిత అసలంక(3/20) టెయిలెండర్ల పని పట్టాడు. దాంతో ఆతిథ్య జట్టు 32 పరుగులతో గెలిచి మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. వన్డే సిరీస్‌లో బోణీ కొట్టేందుకు సిద్ధమైన భారత్ రెండో వన్డేలో లంకను స్వల్ప స్కోరుకే కట్టడిచేసింది. ఆతిథ్య జట్టు నిర్దేశించిన ఒక మోస్తరు ఛేదనలో భారత కెప్టెన్ రోహిత్‌శర్మ దూకుడు చూపించాడు. లంక బౌలర్లను ఉతికేస్తూ వరుసగా రెండో 50తో దూసుకుపోయాడు. కమింద్ మెండిస్ వేసిన 10వ ఓవర్ నాలుగో బంతిని సిక్సర్‌గా మిలిచినరోహిత్ అర్ధసెంచరీ పూర్తిచేసుకున్నాడు. దాంతో పవర్‌ప్లేలో టీమిండియా పవర్‌ప్లేలో 76పరుగులు చేసింది. ఆదశలో రోహిత్‌సేన ఆడుతూ పాడుతూ గెలుస్తుందని భావించారు. కానీ ఒకే ఒక్కడు మ్యాచ్‌ను మలుపు తిప్పేసాడు. గాయపడిన హసరంగ స్థానంలో ఛాన్స్ సాధించిన లెగ్ స్పిన్నర్ జెఫ్రీ వాండర్సే 33 పరుగులిచ్చి ఆరు వికెట్లు తీసాడు. ఆతి విజృంభణతో ఒకదశలో 97తో పటిష్టస్థితిలో ఉన్న భారత్ ఒక్కసారిగా పడిపోయింది హసరంగ స్థానంలో వచ్చిన వాండర్సే 50 పరుగుల వ్యవధిలోనే ఆరువికెట్లు తీసి టీమిండియాను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు. తొలుత రోహిత్ వికెట్ తీసిన వాండర్సే ఆ తర్వాత వరుసగా శుభ్‌మన్‌గిల్ 35పరుగులవద్ద, విరాట్‌కోహ్లీ 14, శ్రేయస్ అయ్యర్ ఏడు పరుగులవద్ద ఔట్‌చేసాడు. అలాగే శివందూబే, కెఎల్‌రాహుల్‌ను పరుగులే చేయనీయలేదు. స్టార్ ఆటగాళ్లంతా డగౌట్‌కు చేరినవేళ అక్షర్‌పటేల్ 44, వాషింగ్టన్ సుందర్15లుఅసమాన పోరాటంచేసారు. ఈ ఇద్దరూ స్వల్ప వనయవధిలో వెనుదిరగడంతో ఓటమి దాదాపు ఖరారయింది. కుల్దీప్ యాదవ్ ఏడు, సిరాజ్ 4పరుగులతో కాసేపు ప్రతిఘటించినా అసలంక ధాటికి చేతులెత్తేసారు. దాంతో టీమిండియా 32 పరుగుల ఓటమిని చవిచూసింది. టాస్ గెలిచిన శ్రీలంక రెండో వన్డేలో సమిష్టి పోరాటంతో మోస్తరు స్కోరు చేసింది. భారత బౌలర్ల ధాటికి 200 లోపే ఆలౌట్ అయ్యేలా కనిపించిన లంక 240 పరుగులుచేసింది. ఓపెనర్ అవిష్క ఫెర్నాండో 40, కమిందు మెండిస్40 పరుగులతో రాణించగా గత మ్యాచ్‌హీరో దునిత్ వెల్లలాగే 39 పరుగులు చేసిమరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మెండిస్‌తో కలిసి వెల్లలాగే ఏడో వికెట్‌కు 76 పరుగులు జోడించి పరువు నిలిపాడు. చివరిలో అకిల ధనంజయ 15 పరుగులుచేసి ఝుళిపించడంతో ఆతిథ్య జట్టు భారత్‌కు 241 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. భారత బౌలర్లలో సుందర్‌మూడు, కుల్దీప్‌యాదవ్ రెండు వికెట్లుతీసారు.

# ఎరువుల్లో రూ.2 కోట్లుపైగా స్వాహా

## తెలంగాణ మార్క్‌ఫెడ్ అక్రమాలు

### ఎరువుల విక్రయం, లెడ్జర్లలోనూ తప్పుడు లెక్కలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలంగాణ మార్క్ ఫెడ్‌లో అక్రమాలు తీగ లాగితే డొంక కదిలి నట్ల యింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో ఎరువుల అమ్మకాలకు సంబంధించిన సొమ్ము స్వాహా చేసినట్లు వెల్లడవుతోంది. ఇవే కాకుండా ఈ అక్రమాలు మరిన్ని జిల్లాల్లో జరిగినట్లు గుర్తించారు. పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్లా జిల్లాల్లో కూడా ఎరువుల అమ్మకాల్లో అవకతవకలు జరిగినట్లు తెలియవచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల సొమ్ము దాదాపు 2 కోట్ల రూపాయల వరకూ పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ చేస్తు న్నట్లు సమాచారం. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్క్‌ఫెడ్ ప్రధాన కార్యాలయ అధికారి నేతృత్వంలోని బృందం కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, నారాయణపేట్ జిల్లాల్లో తనిఖీలు చేసి ఎరువుల విక్రయానికి సంబంధించిన రికార్డులు, బ్యాంకు ఖాతాల్లో ఉన్న సొమ్మును విచారించింది. ఈ విచారణలో 76.77 లక్షల రూపాయల సొమ్మును పక్కదారి పట్టించినట్లు వెల్లడైంది. గతంలో ఖమ్మం జిల్లాలో 40 లక్షల రూపాయలు, నల్లగొండ జిల్లాలో 60 లక్షల రూపాయలు, ఆదిలాబాద్ జిల్లాలో 50 లక్షల రూపాయల మేర పక్కదారి పట్టించి విషయంలో వెలుగు చూసింది. దీనికి బాధ్యులైన అధికారిని ఇప్పటికే సస్పెండ్ చేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీల (డీసీఎంఎస్)ల ద్వారా ఏర్పాటు చేసిన సేల్ పాయింట్లలో ఈ అక్రమాలు జరిగినట్లు సమాచారం. సేల్ పాయింట్లలో ఎరువుల అమ్మకాల్లో రికార్డుల నిర్వహణలో తప్పుడు లెక్కలు చూపడం ద్వారా కోట్ల రూపాయలను కొల్లగొట్టినట్లు ఆరోపణుల ఉన్నాయి. మరోపక్క మార్క్‌ఫెడ్ అధికారులు ఈ అక్రమాలపై విచారణ జరుపుగుతున్నారు. కరీంనగర్ జిల్లాలో 60 లక్షల రూపాయల మేర ఎరువుల అమ్మకం సొమ్ము దుర్వినియోగం అయినట్లు విచారణ అధికారి అయిన మార్క్‌ఫశ్రీడ్ ఛీఫ్ ఫెర్టిలైజర్ మేనేజర్ గుర్తించినట్లు తెలియవచ్చింది.



# విభజన సమస్యల పరిష్కారానికి కమిటీలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలను ఒక కొలిక్కి తీసుకు వచ్చేందుకు రెండు ప్రభుత్వాలు అధికారుల స్థాయి కమిటీలను ఏర్పాటు చేశాయి. తెలంగాణ తరపున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులు ఉండగా, వీరిలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు (విభజన సమస్యల కోసం ఏర్పడిన వివాదాల పరిష్కార కమిటీ బాధ్యులు), ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యాదర్శి శేషాద్రి ఉన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ తరపున కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు అయిన కమిటీలో ఆ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి సభ్యులుగా ఉన్నారు. త్వరలోనే ఈ రెండు కమిటీలు తమ తొలి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాయి. దీనికి సంబంధించిన ఎజెండాపై సంబంధిత అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విదేశీ పర్యటనలో ఉన్నందున దాన్ని ముగించుకుని వచ్చిన తర్వాత ఈ రెండు కమిటీల మధ్య మొదటి సమావేశం జరగనుంది. కాగా మరోవైపు మంత్రుల స్థాయిలోనూ కమిటీలు ఏర్పాటు కావాల్సి ఉంది. తెలంగాణ తరపున డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉండగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైపు నుండి కమిటీలో ఎవరు ఉంటారనేది ఇంకా నిర్థిష్టత లేకుండా ఉంది.

# 14న చెన్నై తాగునీటిపై కెఆర్ఎంబి నిర్ణయం

## సీతారామ ప్రాజెక్టు డిపిఆర్‌పై చర్చించనున్న జిఆర్ఎంబి

### ఎన్‌డబ్ల్యుడిఎ చైర్మన్ భూపాల్‌సింగ్ నేతృత్వంలో

### 9న గోదావరి, కావేరి అనుసంధాన సమావేశం

### 13న జిఆర్ఎంబి, 14న కెఆర్ఎంబి సమావేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గోదావరి నది యాజమాన్య బోర్డు, కృష్ణానది యాజమాన్య బోర్డులు, జాతీయ జలాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోదావరి కావేరి అనుసంధానం సమావేశాలు ఈ నెలలో వరుసగా జరగబోతున్నాయి. కృష్ణానది యాజమాన్య బోర్డు 14న ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్ విధానంలో జరుగ బోతున్నది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో కృష్ణానది యాజమాన్య బోర్డు సమావేశమై చెన్నై నగరానికి తాగునీరు అందించేందుక నిర్ణయం తీసుకోనున్నది. ఈ మేరకు మెంబర్ సెక్రటరీ రాయ్‌పురే ఒక పత్రికా ప్రకట నలో తెలిపారు. 13న జిఆర్ఎంబి కూడా సమావేశం కాబోతున్నది. గోదావరి యాజమాన్య బోర్డుకు సీతారామ ఎత్తిపోతల పథకం సీతారామా బహుళార్ధక సాధక ప్రాజెక్టు సంపూర్ణ ప్రణాళిక నివేదికను తెలంగాణ ప్రభుత్వం సమర్పించనున్నది. దీనిపై ఈనెల 6న సమావేశం జరుగాల్సి ఉండగా తెలంగాణ అభ్యంతరం మేరకు వాయిదా వేశారు.

అయితే ఈ నెల 13న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు హాజరుకావాలని జిఆర్ఎంబి కోరింది. మరో వైపు గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై తెలం గాణ ప్రభుత్వం అభ్యంతరాలను చర్చించేందుకు జాతీయ జలాభివృద్ధి సంస్థ ఈ నెల 9న ప్రత్యేక సమావేశం నిర్వహించనుంది. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో జాతీయ జలాభివృద్ధి అథారిటీ చైర్మన్ భూపాల్‌సింగ్ నేతృత్వంలో సమావేశం కొనసాగనుంది. ఎన్‌డబ్ల్యుడిఎ అధికారులు తెలంగాణ అధికారులకు సమాచారం ఇచ్చారు. గోదావరి కావేరి రివవర్ లింక్ ప్రాజెక్టు ఎక్కడ చేపట్టాలనే అంశంపై చాలాకాలంగా చర్చ జరుగుతుంది. ముందుగా సమ్మక్క సాగర్, ఇచ్చంపల్లి ప్రాజెక్టుల ప్రతిపాదనలు తెలంగాణ తిరస్కరిస్తున్నది. ఇంద్రావతి గోదావరిలో కలిసిన ప్రదేశం తరువాత కొత్త ప్రాజెక్టు తరలింపునకు తీసుకోవాలని తెలంగాణకు ఎన్‌డబ్ల్యుడిఎ సూచిస్తున్నది. తెలంగాణ అనుమానాలు, భయాలు సందేహాలకు పరిష్కారం చూపే దిశగా ఈ సమావేశం ఉండబోతుంది.

# కేరళ వయనాడ్ బాధితులకు తెలుగు సినీపరిశ్రమ అండ

## -చిరంజీవి, రామచరణ్, అల్లు అర్జున్ విరాళం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ప్రకృతి విలయతాండవంలో దెబ్బతిన్న కేరళ లోని వయనాడ్ బాధితులకు తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆపన్న హస్తం అంది స్తోంది. మేమున్నాం అంటూ బాధితులకు అండదండలు అందచేస్తోంది. ఇందులో భాగంగా మెగాస్టార్ చిరంజీవి, రామచరణ్ ఇరు వురు కేరళ సిఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిధి)కి కోటి రూపాయలు విరాళం అందిస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈ ప్రకృతి విపత్తులో వందలాది మంది ప్రాణాలు కోల్పోవడం కలచి వేసిందన్నారు. బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. కాగా కేరళ వయనాడ్ బాధితుల సహాయార్థం అల్లు అర్జున్ 25 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. వయనాడ్‌లో ఇటీవలి భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడటం పట్ల తాను చాలా బాధపడ్డానని పేర్కొన్నారు. కేరళ ఎల్లప్పుడూ తనకు చాలా ప్రేమను ఇస్తోందన్నారు. పునరావాస పనులకు మద్దతుగా కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 లక్షల రూపాయలను విరాళంగా ఇవ్వడం ద్వారా నా వంతు కృషి చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. వయ నాడ్ బాధితుల భద్రత, బలం కోసం దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

# హిందూ కార్పొరేట్ దేశ నిర్మాణ లక్ష్యంగా గిరిజనులపై మారణకాండ

## మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** హిందూ కార్పొరేట్ దేశ నిర్మాణ లక్ష్యంగా గిరిజనులపై మారణకాండను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొనసాగి స్తున్న దని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మావోయిస్ట్) దండ కారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ఒక ప్రకటనలో విమర్శించింది. దేశ సహజ వనరు లను కొల్లగొడుతున్న స్వదేశీ, విదేశీ కార్పొరేట్ దిగ్గజాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసీలను, జనాదరణ పొందిన వారి నాయకత్వంను నిర్మూలిం చడానికి ఆపరేషన్ కగార్ పేరుతో మారణహోం సృష్టిస్తున్నారని ఆరోపించారు.

సుక్మా, బిజాపూర్ జిల్లాలోని గిరిజన అటవి ప్రాంతాలలో ఉన్న పోలీ సు శిబిరాల్లో యుద్ధ ట్యాంకులను మోహరించి గ్రామాలపై ఐదు కి.మి పరిధిని చేధించే రాకెట్లను అటవీగ్రామాలపై ప్రయోగిస్తున్నారని స్పెషల్ జోనల్ కమిటి పత్రికా ప్రకటనలో పేర్కొంది. డ్రోన్స్, విమానాల ద్వారా బాంబు దాడులు చేస్తున్నారని దండకారణ్య స్పెషల్ జోన్ తెలిపింది.

చత్తీస్ గఢ్‌లో జనవరి 1న బీజాపూర్ జిల్లా ముదవెండిలో డిఆర్‌జి జవాన్ విచక్షణా రహితంగా కాల్చడంతో తల్లి ఒడిలోని బాలిక మృతిచెందిందని దండకారణ్య స్పెషల్ జోన్ పత్రికా ప్రకటనలో తెలపింది. అదే జిల్లాలో ఏప్రిల్ 2న ఐదు వేల మంది పోలీసులు 14 మంది పిఎల్‌జిఏ దళాలను చుట్టముట్టి భీకర దాడిని మొదలు పెట్టాయని ఆరోపించింది. కర్చోలి గ్రామంలో ఆశ్రయ మిచ్చి న ఏడుగురు పౌరులను బలవంతంగా ఇళ్లనుంచి తీసుకెళ్లి చంపివేశారని పేర్కొంది.

కంకేర్ జిల్లా అప్టోలా కల్పర్ అడ వుల్లో పిఎల్‌జిఏ దళంను వెయ్యిమంది పోలీసులు ఏప్రిల్ 16న చుట్టముట్టి 29 మందిని చంపారని, మే10న పిడియాలో అడవిలో ఉత్పత్తులు సేకరించే సాధరణ ప్రజలను విచక్షణ రహితంగా కాల్చిచంపి మావోయిస్టులని ఆరోపించారు.

# ఆరేళ్లలో ఆరు కి.మీ కారిడార్ పూర్తి చేయలేరా?

## కెసిఆర్, కెటిఆర్ సిగ్గుపడాలి : అధికారులపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్ (ఉప్పల్), ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనుల ఆలస్యంపై రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరేళ్ల అయిన ఉప్పల్ కారిడార్ పూర్తి చేయకపోవడం గత ప్రభుత్వం తప్పిదమేనని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులను మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఆర్‌అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్‌రాజ్, సెక్రటరీ హరిచందన, ఈఎన్‌సి గణపతిరెడ్డి, ఎంఒఆర్‌టి హెచ్ రీజనల్ ఆఫీసర్ రజాక్‌కుప్యా, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు ఎం.పరమే శ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా నారపల్లిలో జరి గిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉండి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేస్తున్నామని చెప్పారని, ఆరు సంవత్సరాలు గడిచినా ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి చేయలేదన్నారు. ఉప్పల్ ఫ్లైఓవర్ గురించి ఎంపిగా రేవంత్‌రెడ్డి పార్లమెంట్‌లో పదిసార్లు అడిగారని తెలిపారు. ఉప్పల్, నారపల్లి కారిడార్ పూర్తి చేసేందుకు మరో రూ.500 కోట్లు అధనపువ్యయంగాఅంచనాఅవుతుందని తెలిపారు.



ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులపై అధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి, ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

**పది రోజుల్లో పనులు చేపట్టాలి : మంత్రి**

పది రోజుల్లో ఉప్పల్ చౌరస్తా నుంచి ఘట్‌కేసర్ ఒఆర్ఆర్ వరకు రోడ్డు పనులు చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు దసరా నాటికి ప్రారంభిస్తామని తెలిపారు. 18 నెలల్లో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కావాలని నేషనల్ హైవే అధారిటీ, ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఉప్పల్ ఫ్లైఓవర్ నిర్మించే విషంలో గత ప్రభుత్వం చేసిన అశ్రద్ధ, ఆలసత్వం వల్ల పనులు పూర్తి కాలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. డిసెంబర్‌లో మూసీ ప్రక్షాళన పనులు చేపడుతామని పేర్కొన్నారు. నవంబర్ ఒకటో తేది నుంచి అంబర్‌పేట ఫ్లైఓవర్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలిపారు. మూడు నెలలో విజయవాడ, హైదరాబాద్ జాతీయ రహదారి ఆరు లైన్ల రోడ్డు పూర్తి చేస్తామని తెలిపారు.

**అప్పులకు రూ.7వేల కోట్లు వడ్డీ కడుతున్నాం**

గత ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.7 కోట్ల వడ్డీ కడుతున్నామని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సబితా ఇంద్రారెడ్డికి మంత్రి పదవి ఇస్తే ఆ తర్వాత మంత్రి పదవి కోసం పార్టీ మారారని పేర్కొన్నారు. సభలో మహిళలు కంటతడి పెట్టలేదని, నవ్వుకున్నారని తెలిపారు. కెసిఆర్ ప్రతిపక్ష హోదాలో ఉంటే ఉండాలి లేదా ఎమ్మెల్యేపదవికిరాజీనామా చేయాలన్నారు.

**అధికారులపై మంత్రి కోమటిరెడ్డి అగ్రహం**

ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు ఆలస్యం కావడంపై మంత్రి కోమటిరెడ్డి అర్‌అండ్‌బి, జాతీయ రహదారుల శాఖ అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పనులు పూర్తి కాలేదని, పది రోజుల్లో కల్వర్టు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు కాంట్రాక్టర్ల మీద సాకు చూపి తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. 2018 నుంచి పనులు చేస్తున్నా పూర్తి కాకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని, వర్షాకాలంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నామని, తక్షణమే మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా ఈనెల 7వ తేది నుంచి పనులు ప్రారంభిస్తామని ఆర్వో పుష్ప మంత్రికి వివరించారు.

# ఒలింపిక్స్‌కు వెళ్లేందుకు పంజాబ్ సిఎంకు అనుమతి నిరాకరణ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పారిస్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఒలింపిక్స్ క్రీడలకు వెళ్లేందుకు పంజాబ్ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర చీఫ్ భగవంత్ మాన్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతిని నిరాకరించింది. భారత్ హాకీ జట్టు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు భగవంత్ మాన్ ఆదివారం ప్యారిస్ వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్యారిస్‌లో హాకీ జట్టు ఫైనల్ మ్యాచ్‌ను తిలకించేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా కేంద్రానికి విజ్ఞప్తిచేశారు. అయితే జెడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఉన్న ముఖ్యమంత్రికి ఇంత తక్కువ సమయంలో అంతర్జాతీయంగా భద్రత కల్పిండంసాధ్యం కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈఅనుమతి నిరాకరణ విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి సమాచారం పంపించింది. కాగా సీనియర్ నేతలు విదేశాలకు వెళ్లాలంటే విదేశీ వ్యవహారల మంత్రిత్వ శాఖ నుండి పొలిటికల్ క్లియరెన్స్ తప్పనిసరి అవసరం ఉంది.

# పారిస్ ఒలింపిక్స్‌కు తెలంగాణ అధికార బృందం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పారిస్‌లో జరుగుతున్న ఒలంపిక్స్‌ను సందర్శించేందుకు తెలంగాణ అధికార బృందం ఆదివారం బయలు దేరింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ సలహాదారులు (క్రీడలు)జితేందర్‌రెడ్డి, శాసనమండలి సభ్యుడు మహేశ్‌కుమార్‌గౌడ్, విసిఅండ్ఎండి ఎ సోని బాలా దేవి, ఎన్.ప్రకాశ్‌రెడ్డి కేంద్ర మాజీమంత్రి ఎస్ వేణుగోపాలచారి, ఎం రవీం దర్‌రెడ్డిలతో కూడినబృందం వెళ్లారు. భారతీయ క్రీడాకారులకు నైతి మద్దతు ఇవ్వడంతోపాటు తెలంగాణలో స్పోర్ట్ పాలసీని మెరుగైన పద్ధతితో ఆచరించడానికి ఈ పర్యటన అనుభవాలను ఉపయోగించుకుంటామని శివసేనారెడ్డి తెలిపారు. క్రీడా స్టేడియంలను సందర్శించడం, ఒలపంపిక్ పోటీల ఏర్పాటు, భవిష్యత్‌లో ఒలంపిక్స్ నిర్వహణకు ఉన్న అవకాశాలు పరిశీలన వివిధ దేశాలు క్రీడలోలన అభివృద్ధి సాధించడానికి అనుసరిస్తున్న విధానాలు పతకాల పట్టికలో వివిధ దేశాలు ముందజలో ఉండానికి దోహదం చేసిన పరిశీలిస్తామని తెలిపారు.



## నేరస్తులకు కోర్టుల్లో శిక్షలు పడేలా చేయడంలో

# రాష్ట్ర పోలీసుల కృషి అమోఘం

### డిజిపి జితేందర్ వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయా ప్రాంతాలలో జరిగే నేరాలకు సంబంధించి నేరస్తుల అరెస్టు, వారికి కోర్టుల్లో న్యాయసూత్రాలకు అనుగుణంగా కోర్టుల్లో శిక్షలు పడేలా చేయడంలో పోలీసుల కృషి అమోఘమని డిజిపి జితేందర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల విషయంలో పోలీసులు నేరగాళ్ల పట్టివేత, వారికి శిక్షలు పడేలా చేయడంలో మరింత చొరవ చూపుతున్నారని ఆయన ప్రశం సించారు. ఈ తరహా తీవ్ర మైన నేరాల విషయంలో దర్యాప్తుతో పాటు, నేరగాళ్లకు శిక్షలు పడేలా చేయ డంలో నిరంతర పర్యవేక్షణ వుండేందుకు పటిష్టమైన వ్యవస్థను అను సరిస్తున్నామని డిజిపి తెలిపారు.

ఈ వ్యవస్థ సరిగ్గా పనిచేస్తుండడం వల్లే తీవ్రమైన నేరాలలో నేరగాళ్లకు కోర్టులు మరణ శిక్ష మొదలుకుని జీవిత ఖైదు శిక్షలు విధి స్తున్నాయని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు రంగారెడ్డి జిల్లా నార్సింగిలో ఓ మైనర్ బాలికపై హత్యాచారం కేసులో దోషికి హైకోర్టు మరణ శిక్షను ఖరా రు చేసిందని, ఇదే సమయంలో ఇదే ఏడాది ఇటువంటి నేరాలలో మరో 15 మందికి 20 ఏళ్ల ఖైదు, ఇద్దరికి 25 ఏళ్ల ఖైదు పడ్డాయని ఆయన తెలిపారు.

దర్యాప్తు అ ధికారులు, ప్రాసిక్యూషన్ అధికారుల పర్యవేక్షణ వల్లే ఇది సాధ్యమయ్యిందని డిజిపి తెలిపారు. మహిళలపై జరిగే అఘాయిత్యాల నివారణకు ఏర్పాటైన భరోసా కేంద్ర ం అద్భుత ఫలితాలను ఇస్తోందని, ఈ కేంద్రం అనేక మంది బాధితులకు ఆసరగా నిలుస్తోందని జితేందర్ వెల్లడించారు.

మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలలో 95 శాతం కేసుల్లో పరిచయం వున్న వారే నేరగాళ్లుగా వుంటున్నారని, ఈ తరహా కేసుల్లో నేరస్తులను అరెస్టు చేయడం, కోర్టులో శిక్షలు విధించేలా చేయడం చాలా కష్టం తో కూడుకున్నదని ఆయన తెలిపారు. నేరగాళ్లకు శిక్షలు పడేలా చేయడంపై ఇటీవల అన్ని విభాగాల అధికారులకు పనిలో నాణ్యత గురించి వివరించడం జరిగిందని డిజిపి తెలిపారు.

## బలగం చిత్ర బృందానికి సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్-2024కు సంబంధించి బలగం, దసరా చిత్రాల నిర్మాణ బృందాలకు పురస్కారాలు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలియచేశారు. ఈ మేరకు పురస్కారాలు అందుకున్న అందరికీ ఆదివారం ఒక సందేశంలో సిఎం శుభాకాంక్షలు తెలిపారు. ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్‌లో బలగం సినిమాకు అవార్డుల పంట పండింది. కుటుంబ అనుబంధాలను చాటుతూ తెలంగాణ సాంస్కృతీ, సంప్రదాయాల నేపథ్యంలో రూపొందించిన బలగం చిత్రం 69వ ఫిల్మ్‌ఫేర్ సౌత్ అవార్డుల్లో ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు (వేణు ఎల్దండి) సహా వివిధ కేటగిరీల్లో పురస్కారాలు అందుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అలాగే బలగం చిత్ర నిర్మాణ బృందానికి అభినందనలు తెలిపారు. ఉత్తమ నటుడు నాని, ఉత్తమ నటి కీర్తి సురేష్, బెస్ట్‌డెబ్యూ డైరెక్టర్ ఓదెలు శ్రీకాంత్ సహా అనేక కేటగిరీల్లో అవార్డు పొందిన మరో తెలంగాణ నేపథ్య దసరా చిత్రబృందానికి కూడా సీఎం అభినందించారు.

**బిఆర్ఎస్ నేత కెటిఆర్ అభినందనలు**

తెలుగు సినీచరిత్రలో చిన్నసినిమా అయినప్పటికీ ఎవరూ ఊహించని స్థాయిలో బలగం సినిమా భారీ విజయం సాధించింది. తెలంగాణ కుటుంబ నేపథ్యంలో జబర్దస్త్ కమెడీయన్ వేణు దర్శకత్వం వహించిన ఈ సినిమాకు ఫిలింఫేర్ (సౌత్) అవార్డుల్లో ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడి అవార్డులు అందుకున్న సందర్భంగా బిఆర్ఎస్ నేత కల్వకుంట్ల తారక రామారావు అభినందనలు తెలిపారు.

## అమెరికా, దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లిన రేవంత్‌రెడ్డి బృందానికి కెటిఆర్ ఆల్ ది బెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా విదేశీ పర్యటనకు వెళ్లిన రేవంత్‌రెడ్డి బృందానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులను ట్యాగ్ చేస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. తెలంగాణకు మరిన్ని విదేశీ పెట్టుబడులు తెచ్చేందుకు సిఎం రేవంత్‌రెడ్డి టీమ్ అమెరికా,దక్షిణ కొరియా పర్యటనలకు వెళ్లింది. ఈ క్రమంలో తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా కెటిఆర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. కొన్ని మీడియా సంస్థలు ఇచ్చిన సిఎం బృందం షెడ్యూల్‌ను తాను చూశానన్నారు. యేళ్లుగా ఎంతో కష్టపడి తాము పట్టుదలతో సంబంధాలను పెంపొందించామని, ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రముఖ కంపెనీల నుంచి పెట్టుబడుల ఆకర్షిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్న కంపెనీల విస్తరణకు ఆసక్తి చూపిస్తున్నాయంటే ఇందుకు తెలంగాణ పారిశ్రామిక విధానాలు,విజయాలే నిదర్శమని పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఆర్థికాభివృద్ధికి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించినట్లు తెలిపారు. తాము టిఎస్-ఐపాస్ వంటి అనేక వినూత్న విధానాలు తీసుకువచ్చామని గుర్తు చేశారు. భౌతిక,సామాజిక మౌలిక సదుపాయాలతో గణనీయమైన పెట్టుబడులు పెట్టామన్నారు. గత దశాబ్దంలో ఈ ప్రయత్నాల ఫలితంగా రూ.4లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్శించినట్లు తెలిపారు. దీంతో పాటు వివిధ రంగాల్లో 24లక్షలకు పైగా ప్రైవేట్ రంగ ఉద్యోగాలను సృష్టించామన్నారు. రాజకీయాలు పక్కన పెడితే, నాకు,బిఆర్ఎస్ పార్టీకి 'తెలంగాణ ఫస్ట్' అనేదే తమ నినాదం అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యక్ష పెట్టుబడులు తేవడంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. అలాగే బిఆర్ఎస్ నిర్మించిన బలమైన పునాదిని తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని హృదయపూర్వకంగా ఆశిస్తున్నా, జై తెలంగాణ అని కెటిఆర్ పోస్ట్ చేశారు.

# తెలంగాణలో బిజెపికి మంచి భవిష్యత్తు

### బిజెపి సంస్థాగత ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపికి మంచి భవిష్యత్తు ఉందని ఆ పార్టీ సంస్థాగత కార్యదర్శి బిఎల్ సంతోష్ స్పష్టం చేశారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శులతో ప్రత్యే కంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నేతలకు పలు సలహాలు, సూచనలు చేశారు. భవిష్యత్తులో చేపట్టాలని పలు కార్యక్రమాలపై దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నేతలు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలపై ఆరా తీవారు. పార్టీ బలహీనంగా ఉన్న చోట మరింత కష్టపడి పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదాలపై పోరాటం చేయాలని అన్నారు. ప్రజలకు అండగా ఉండా లని చెప్పారు. త్వరలో జరగనున్న పంచా యతీ ఎన్నికలపై దృష్టి సారించాలని ఆదేశిం చారు.

కాగా బిజెపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన రైతు సహాయకేంద్రాన్ని ఈ సందర్భంగా సందర్శిం చారు. రుణమాఫీ కానీ రైతులు పెద్ద ఎత్తున బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రానికి ఫోన్ చేసి సహాయం అందించాలని కోరుతు న్నారని ఈ సందర్భంగా నేతలు సంతోష్‌కు వివరించారు. రైతుల కోసం బిజెపి పక్షాన ఉండి పోరాటం చేస్తుందని సంతోష్ స్పష్టం చేశారు. సహాయ కేంద్రంలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులకు సమాధానం, వారికి మనోధైర్యం కలిగించేలా ఉండాలని, సమాధానం విజ్ఞతతో రైతులకు సంతృప్తికరంగా ఉండాలన్నారు. రైతులకు రుణమాఫీ అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని రావాలని, పార్టీ తరుపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని రైతులకు విడమరిచి వివరించాలని నేతలకు సూచించారు.




**గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌తో ప్రత్యేక భేటీ**

పార్టీ కార్యలయంలో కార్యకర్తలు, నేతలతో సమావేశం అనంతరం గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌తో బిఎల్ సంతోష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. జాతీయ నాయకత్వం ఇచ్చిన కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం పార్టీ పరిస్థితిపై ముఖ్యనేతలతో బిఎల్ సంతోష్‌కుమార్ మాట్లాడారు.

## శాఖల సమన్వయంతో బోనాల ఉత్సవాలు విజయవంతం: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలనలో తెలంగాణ రాష్ట్రం యావత్ దేశం ఆకలిని తీర్చే బోనంలా పాడి పంటలతో వర్ధిల్లాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. ఆషాఢమాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన దశాబ్ది బోనాల ఉత్సవాలను ప్రజలు అమ్మవార్లను గుండెల నిండా దర్శించుకుని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారని పేర్కొన్నారు. ఈనెల రోజుల పాటు హైదరాబాద్ మహానగరంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడిందని అభిప్రాయపడ్డారు. బోనాల ఉత్సవాలను విజయవంతంగా చేపట్టడంలో అహరహం శ్రమించిన అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి సురేఖ అభినందనలు తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయడం వల్లనే బోనాల ఉత్సవాలు విజయవంతమయ్యాయనీ, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన లక్షలాది మంది భక్తులు ప్రశాంతంగా అమ్మవార్లను దర్శించుకున్నారని తెలిపారు. బోనాల ఉత్సవ కమిటీలతో వరుసగా నిర్వహించిన సమీక్షా సమావేశాలు సత్ఫలితాలనిచ్చాయనీ, ఇదే స్ఫూర్తితో వచ్చే యేడాది బోనాల ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ అధికారులకు పిలుపునిచ్చారు.



మాజీ సిఎం కెసిఆర్‌తో మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తదితరులు

## మాజీ సిఎం కెసిఆర్‌తో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి భేటీ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఆగస్టు 4, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆదివారం ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఎప్పటి కప్పుడు ఎండకడుతూ ఉండాలని సూచించినట్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మాటల్లో తప్ప చేతల్లో ప్రభుత్వ పనితీరు కనబడటం లేదని, రుణమాఫీ కొంతమంది రైతులకే లబ్ధి చేకూరిందని, వివిధ కారణాలతో వేలాదిమంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఈ కార్యక్ర మంలో మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, సాజిద్, జగన్మోహన్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, మురళీధర్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్నులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భరోసా

**నల్లగొండ అర్బన్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తాను న్నాననే ధైర్యమివ్వడమే కాకుండా అండగా నిలుస్తున్నారు. గుండెజబ్బుతో బాధపడుతున్న ఒక యువతికి, అలాగే తల్లి దండ్రులు చనిపోయి అనాథగా మిగిలిపోయి చదువుకోవడం ఇబ్బందిగా మారిన 10వ తరగతి అమ్మాయికి భరోసా ఇచ్చి అండగా నిలబడ్డారు. నల్గొండలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం జిల్లాకు వచ్చిన ప్రతి సారి ఆయన తన క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న మున్సిపల్ పార్కులో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల కష్టాలను తెలుసుకొని వాటిని తీర్చే ప్రయత్నం చేస్తున్నారు. శని ఆదివారాలు రెండు రోజుల జిల్లా పర్యటనలో ఉన్న ఆయనకు క్యాంపు కార్యాలయంలో వేలాదిమంది ప్రజలు వారి విజ్ఞప్తులను సమర్పించారు. ఆదివారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా నల్లగొండ జిల్లా దుప్పలపల్లికి చెందిన స్వాతి అనే యువతి తాను గుంజె జబ్బుతో బాధపడుతున్నానని, తనకు సహాయం చేయాలని కోరగా తక్షణమే మంత్రి స్పందించి ఆస్పత్రి ఖర్చులన్ని తానే భరిస్తానని తెలిపారు.

అలాగే 10వ తరగతి చదివే సంతోషి రూపా పైచదువులు సైతం చదువలేనని మంత్రికి మొరపెట్టుకోగా సంతోషి రూప పదవతరగతి చదివేందుకు అయ్యే ఖర్చులన్నీ తానే భరిస్తానని, అలాగే ఆమె బాధ్యతలన్ని తానే చూసుకుంటానని, సంతోష్ రూపను దత్తత తీసుకోవడమే కాకుండా అన్ని ఖర్చులు తానే భరిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సంతోషి రూపా, స్వాతి మాట్లాడుతూ నేను పదవ తరగతి చదువుతున్నాను. చదువుకునేందుకు ఇబ్బందిగా ఉండడంతో నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి సమస్యను వివరించగా తన బాధ్యతని చూసు కుంటానని, దత్తత తీసుకుంటానని చెప్పారు. ఇందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు సంతోషి రూప. నాకు గుండె జబ్బు సమస్యను విన్న మంత్రిగారు హాస్పిటల్ ఖర్చు మొత్తం తనే చూసుకుంటానని హామీ ఇచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్‌కు చెందిన సరిత ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ కార్పోరేషన్‌లో ఉద్యోగ బదలీ కోసం మంత్రిని ఆశ్రయించగా మంత్రి పొన్నంతో మాట్లాడి సరితకు తెలంగాణలో ఏదోఒక ప్రాంతంలో ఉద్యోగం కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు.

## నేడు, రేపు పాలిసెట్ కౌన్సెలింగ్‌లో ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం

### 12న కాలేజీల్లో చేరాలి: అడ్మిషన్స్ కన్వీనర్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లోని వివిధ డిప్లమా కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించిన పాలీసెట్-2024 కౌన్సెలింగ్‌లో స్పెషల్ కౌన్సెలింగ్ ముగిసింది. ఇప్పుడు కాలేజీల్లో చేరిన వారికి ఆయా కాలేజీల్లో బ్రాంచ్‌ల్లో మార్పు చేసుకోవడానికి ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం కల్పించారు. నేడు(ఆగస్టు 5), రేపు(ఆగస్టు 6) రెండు రోజులు అవకాశం కల్పించినట్టు పాలీసెట్-2024 అడ్మిషన్ల కన్వీనర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5, 6 తేదిల్లో స్లైడింగ్ దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 8న సీట్లను కేటాయింపు చేపట్టనున్నారు. సీట్లు పొందిన వారు కొత్త బ్రాంచ్‌లో ఈ నెల 8, 9 తేదిల్లో కొత్త బ్రాంచ్‌ల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఇక స్పాట్ అడ్మిషన్లకి సంబంధించిన షెడ్యూల్‌ను కూడా విడుదల చేశారు. ఈ నెల 8న స్పాట్ అడ్మిషన్లకి అవకాశం ఉన్న సీట్లను నోటీస్‌బోర్డులో ప్రచురించాల్సి ఉంటుంది. స్పాట్ అడ్మిషన్లకి ఈ నెల 8 నుంచి 11 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. స్పాట్ అడ్మిషన్లకి దరఖాస్తు చేసుకుని సీటు పొందిన వారు ఈ నెల 12న సీటు పొందిన కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో చేరాల్సి ఉంటుంది.

## లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి

# ఆదివాసీలకు న్యాయం చేయాలి

### ఆదివాసీ సంఘాల సమావేశంలో మాజీ ఎంపి సోయం బాబూరావు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఎస్టీ జాబితా నుంచి లంబాడాల సామాజిక వర్గాన్ని తొలగించాలని అడవితల్లిపై అధారపడి జీవిస్తున్న ఆదివాసులకు న్యాయం చేయాలని అదివాసీ సంఘాల నాయ కులు సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశాయి. ఆది వారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆధార్ సొసైటీ అధ్యక్షుడు గొండు వెంకట రమణ, ఆదివాసీ స్టూడెంట్స్ ఫోరం అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపి సోయం బాబూరావు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వర్గీకరణ విషయంలో ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ఆతీర్పును అనుసరించి ఎస్టీజాబితాలోని తెగలను జనాభా దామషా ప్రకారం లెక్కించి వర్గీకరించాని కోరారు. ఇతర రాష్ట్రాలలో బిసి, ఎస్సీలుగా ఉన్న సామాజికవర్గం తెలంగాణలో ఎస్టీ జాబితాలో కొనసాగుతూ అత్యంత వెనకబడిన ఆదివాసీలకు సంక్షేమ పథకాలకు దూరం చేస్తుందన్న భావన ప్రతి ఆదివాసీకి ఉందన్నారు. దీనికి దృష్టిలో ఉంచుకుని తెగలవారిగా సమగ్ర గణన నిర్వహించడంతోపాటు వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని దానికి అనుగుణంగా రాష్ట్రంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ప్రకారం దేశలోనే అత్యంత వెనకబడిన వర్గాలైన ఆదివాసీలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలతోనే సాధ్యమవు తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కూడా అవగాహన లేని ఆదివాసీలు వాటిని అందు కోవడంలో విఫలమయ్యారని దీనిని దృష్టిలో ఉంచుకుని తమ తెగలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సందీప్, లక్ష్మీనారాయణ, గుమ్మడి సుధీర్, జి.శశిప్రియ, రామలింగయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి సోయం బాబూరావు

## పన్నెండు గంటల్లోనే కటకటాల్లోకి కిడ్నాపర్

### మైనర్ బాలిక భరోసా కేంద్రానికి తరలింపు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నాప్‌కు గురైన మైనర్ బాలిక ఆచూకీ లభించింది. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు బాలికను సురక్షితంగా స్టేషన్‌కు తీసుకువచ్చి, అనంతరం భరోసా సెంటర్‌కు తరలించారు. సెంట్రల్ జోన్ డిసిపి ఆకాంక్ష్ యాదవ్ తెలిపిన వివ రాల ప్రకారం.. శనివారం సాయంత్రం బాలిక కిడ్నాప్‌కు గురైనట్లుగా తమకు ఫిర్యాదు అందడంతో, రంగంలోకి దిగిన పోలీసు బృందాలు సీసీ కెమేరాల ఆధారంగా 12 గంటలు తిరక్కుండా బాలిక ఆచూకీ కనుగొన్నారు. గత నెల లోనే ఆపరేషన్ ముస్కాన్ చేపట్టిన నగర పోలీసులు, దాదాపు వెయ్యి మంది పిల్లలను బాలకార్మిక వ్యవస్థ, బెగ్గింగ్ మాఫియా వంటి ప్రమాదకర పరిస్థితుల నుంచి కాపాడడంతో, ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్నారు. బాలిక ఆచూకీ కనుగొనే క్రమంలో పోలీసులు నగరం మొత్తం హైఅలెర్ట్ ప్రకటిం చారు. 300 సీసీ టీవీ కెమేరాలు పరిశీలించి కిడ్నాపర్ ఆచూకీ కనుగొని నిందితుడు బీహార్‌కు చెందిన ఎండి బిలాల్‌గా గుర్తించారు. కన్‌స్ట్రక్షన్ కంపెనీలో లేబర్‌గా పని చేస్తున్న నిందితుడు డబ్బు కోసమే ఈ కిడ్నాప్ చేసినట్లు చెప్పారు. కట్టెలమండి వద్ద ఆడుకుంటున్న చిన్నారికి కొత్త సైకిల్ ఆశ చూపి ఆటోలో ఎక్కించుకున్న నిందితుడు, రంగారెడ్డి జిల్లా కొత్తూర్ వద్ద ఇనుములనర్వ గ్రామంలోని తన నివాసానికి తీసుకువెళ్లి బాలిర తల్లిదండ్రులను బెదరించి డబ్బు గుంజాలని పథకం వేశాడు. అప్పటికే అతడి ఇంటిపై దాడి చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్‌చేసి బాలికను సురక్షితంగా ఆమె తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. గతంలో నిందితుడిపై పలు కిడ్నాప్ కేసులతోపాటు, పోక్సో చట్టం కింద మూడు కేసులు నమోదయినట్లు చెప్పా రు. అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నింది తుడిపై బాలిక కుటుంబీకులు దాడికి దిగడంతో, అతికష్టం మీద అతడిని లాకప్‌లోకి తరలించారు. ఈ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కాగ్ రిపోర్టు కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు చెంపదెబ్బ

### బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కాగ్ రిపోర్టు కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు చెంపదెబ్బలాంటిందని బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ మండిపడ్డారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కాగ్ రిపోర్టులో కేంద్రం ఒక్క హెల్త్ సెక్టార్‌లో 2016-22 ఆర్థిక సంవత్సరాలకు తెలంగాణకు ఇచ్చి నిధుల వివరాలు కేంద్రం బంగారు గుడ్లను ఇస్తుందనడానికి నిదర్శనం అన్నారు. బడ్జెట్ సమావేశాలలో ముఖ్యమంత్రి, మంత్రులు వాస్తవాలకు విరుద్ధగా మాట్లాడారన్నారు. కేంద్రం నుంచి నిధులు వచ్చినా రాలేదని అబద్ధాలు చెప్పారన్నారు. ప్రభుత్వంను ఎడమచేతితో చెంప దెబ్బకొట్టినట్లు రిపోర్టు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బంగారు బాతు గుడ్డులాంటిందన్నారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డిలు గాడిద గుడ్డు స్తోత్రం పటిస్తున్నారన్నారు. 42 శాతం డెవల్యూషన్ ఫండే కాకుండా అనేక మార్గంలో కేంద్రం డబ్బు ఇస్తుందన్నారు. కేంద్రాన్ని బదనాం చేసేందుకు అప్పుడు కెసిఆర్, ఇప్పుడు రేవంత్ ప్రయత్నం చేస్తున్నారన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న చెన్నయ్య, సరయ్య, రాంచందర్ తదితరులు

## స్వార్థ రాజకీయాల కోసమే ఎస్సీల వర్గీకరణ

### నేడు కలెక్టరేట్ల ముట్టడి.. 7 నుంచి ఢిల్లీలో ఆందోళనలు

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** స్వార్థ రాజకీయాల కోసమే వర్గీకరణ పేరుతో దళిలను విడకొట్టే కుట్రచేశారని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమితి చైర్మన్ సర్వయ్య, కోచైర్మన్లు జి.చెన్నయ్య, చెరుకు రాంచందర్ మాట్లాడుతూ దేశంలో దళితులను విభజించి పాలించాలన్న దమన నీతితోనే వర్గీకరణ అంశాన్ని ముందుకు తీసుకువచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. మాలలను అణగదొక్కాలన్న ధోరణితోనే సిఎం వ్యాఖ్యానించినట్లు తెలుస్తుందన్నారు. ఈనెల 5న రాష్ట్ర వ్యాప్తంగా చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని 7,8,9,10 తేదీల్లో ఢిల్లీలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# సునీల్ కనుగోలు నేతృత్వంలో కాంగ్రెస్ సోషల్ మీడియా ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆధునిక యుగంలో సామాజిక మాధ్య మాలు ప్రజా ఉద్యమాలకు, రాజకీయ ప్రచారాలకు కీలకపాత్ర పోషిస్తుం డటంతో అనేక రాజకీయ పార్టీలు వాట్సప్, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్స్‌లాంటి వేదికలతో ఓటరును ఆకట్టుకొంటున్నాయి. గోడమీద రాతలు, కరపత్రాలు, పోస్టర్లు పాదయాత్రలు బహిరంగ సభలు, టివి, పత్రికలు రాజకీపార్టీలకు ఒకప్పుడు ప్రచారవారధులుగా వుండేవి. కాలంతోపాటు సాంకేతికత పెరిగింది. నేటి ప్రజలను సామాజిక మాధ్య మాలు శాసిస్తున్నాయి. కోవిడ్ వ్యాధి ప్రబలిన ఆనాటి నుంచి ఇంటర్‌నెట్ వాడకం ఎక్కువైంది. ముఖ్యంగా అరచేతిలో ఉన్న సెల్ సర్వప్రపంచాన్నీ చూపే దిక్సూచి కావడంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కూడా సామాజిక మాధ్యమాలకు మరింతగా పదునుపెట్టి పకడ్బందీగా వాడుకొంటూ ప్రజాభిప్రాయం నిరంతం ఆ పార్టీకి అనుకూలంగా కూడగట్టుతూ ప్రతిపక్షాలను ప్రజాక్షేత్రంలో ఎండ గట్టేందుకు సమాయత్తం అవుతుంది. ప్రస్తుతం ఉన్న వేదికలతోపాటు మరో కొత్త వేదిక అఖిలభారత కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు నేతృత్వంలో నిర్వహించాలని అంతర్గతంగా చర్చలు జరిగినట్లు తెలిసింది. రాష్ట్రస్థాయిలో తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ అధికార సామాజిక మాధ్యమ వేదిక ఒకటి సునీల్ కనుగోలు నాయకత్వంలో ఏర్పాటు చేసి అన్ని సోషల్ మీడియాలను ఆయన పరిధిలోకి తీసుకొని రావడానికి ఒక ప్రయత్నం మొదలు పెట్టినట్లు తెలిసింది, ఇందుకోసం హైదరాబాద్‌లో ఒక ప్రత్యేక కార్పొరేట్ ఆఫీస్ సైతం తీసుకొనిరావాలని పార్టీ ఆలోచన చేస్తున్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన నుంచి రాగానే కొత్తటీమ్ అంకురార్పణ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ప్రస్తుతం పార్టీకి చెందిన నేతల సోషల్‌మీడియా టీమ్స్ సునీల్ కనుగోలు బృందానికి అనుబంధంగా పనిచేస్తూ ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీకి దీటుగా సామాజిక మాధ్యమాలు బలంగా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ నాయకత్వం ఆలోచన చేస్తున్నది. తెలంగాణ మూడవ శాసనభ బడ్జెట్ సమావేశాల్లో బిఆర్ఎస్ సోషల్ మీడియా ప్రజల్లోకి వెళ్ళినంత వేగంగా కాంగ్రెస్ సామాజిక మాధ్యమాలు వెళ్లి ప్రభావం చూపలేదని అందుకే సునీల్ కనుగోలు ప్రత్యక్షంగా నిర్వహించేలా ఒక సోషల్ మీడియా టీమ్‌ను రెడి చేస్తున్నామని కీలక నేత ఒకరు వెల్లడించారు. ఇప్పటికే కీలక నేతలు జర్నలిస్టులు అభిప్రాయాలు సేకరించామని అది ఏ విధంగా ఎంత ప్రభావితంగా ప్రజా భిప్రాయాన్ని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా కూడగట్టేలా పనిచేయాలనే విధి విధానాలు రూపకల్పన చేయడం కూడా కొనసాగుతుందని త్వరలోనే అమలు చేయబోతున్నామని ఆయన వివరించారు. అసెంబ్లీ సమావేశంలో జరిగిన పలు సంఘటలను బిఆర్ఎస్ సామాజిక మాధ్యమాలు కాంగ్రెస్ వ్యతిరేకంగా సందేశాలను బలంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్ళడంలో సఫలమైనాయనే అభిప్రాయం కాంగ్రెస్ నాయకుల్లో ఉంది. సిఎం రేవంత్ రెడ్డి 'మీ వెనుకాల ఉన్న అక్కలు నమ్ముకుంటే జూబ్లీబస్టాండే' వ్యాఖ్యలే కావొచ్చు, దానం నాగేందర్ 'తోలుతీస్తా నా కొడుకుల్లారా' అనే వ్యాఖ్యలే కావొచ్చు, బడ్జెట్ పద్దులపై టిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ చేసిన ప్రసంగం, విద్యుత్ జగదీష్‌రెడ్డి, రైతుబంధు భరోసాపై హరీశ్ చేసి ప్రసంగం కావొచ్చు, అక్బరుద్దిన్ ప్రసంగ సమయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సైగలతో హావాభావాల వ్యక్తీకరణ చేసే సన్నివేశాలు బిఆర్ఎస్ సోషల్ మీడియా అధికార పార్టీకి నష్టం కలిగించే రీతిలో ప్రతిభావంతంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లారనేది నిర్వద్వంద్వంగా అన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్‌తోపాటుగా ఒప్పుకొంటున్నాయి. పొన్నం ప్రభాకర్ సంకేతాలతో కూడి హావభావాలపై సైబర్‌నేరంగా ఫిర్యాదు చేశారే కానీ ఈ అంశాలను పకడ్బందిగా కాంగ్రెస్ సోషల్ మీడియా తిప్పి కొట్టడంలో విఫలమైందని చెప్పకతప్పదు. ఇలాంటి తప్పిదాలు భవిష్యత్‌లో జరగకుండా సోషల్ మీడియాను సునీల్ కనుగోలు నాయకత్వంలో ఒకే గొడుగు కిందికి తీసుకొని రావాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇక బిఆర్ఎస్ సోషల్ మీడియా దాడులను కూడా బలమైన రీతిలో తిప్పికొట్టేందుకు సుశిక్షితులైన నిపుణులను నియమించి టార్గెట్ ఓటర్లను మంచికి చేరువ చేయడం చెడు ప్రచారంకు దూరం చేయడం వంటి వ్యూహాలను అనుసరించేలా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనున్నారు. కాంగ్రెస్ ఓటర్ల భావోద్వేగాలను సమతుల్యత పరుస్తూ కార్యకర్తలలో రాజకీయ చైతన్య కార్యక్రమాలను ప్రేరేపించేలా క్షణా ల్లో వాస్తవాలు తెలుసుకొనేలా దోహదపరిచే విధంగా సునీల్ కనుగోలు నాయకత్వంలో సోషల్ మీడియా కొత్తది రానున్నది.

5-8pg10exHMNWJQE.qxd:5-8pg10exHMNWJQE.qxd 01/01/01 6:54 AM Page 1



# సెమీస్‌కు భారత్ హాకీ టీమ్

## పతకం సాధించే దిశగా దూకుడు

### బ్యాడ్మింటన్ సెమీస్‌లో లక్ష్యసేన్ ఓటమి.. రేస్‌లో పోరాడి ఓడిన పారుల్



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో ఇప్పటి వరకూ ఎక్కువ మంది భారత్ అథ్లెట్లు మొక్కుబడి ప్రదర్శనే చేస్తున్నారు. ఒలింపిక్స్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 10 రోజుల్లో కేవలం 3 కాంస్య పతకాలు మాత్రమే భారత్ ఖాతాలో జమ అయ్యాయి. పతకం గ్యారంటీ అనుకున్నఅథ్లెట్లు సైతం ఓటమి పాలవుతు న్నారు. మరోపక్క పారిస్ ఒలింపిక్స్‌లో భారత పురుషుల హాకీ జట్టు దూకుడు కొనసాగిస్తోంది. తాజాగా ప్రపంచ నంబర్-2 బ్రిటన్‌ను ఓడించి సెమీ ఫైనల్‌కు చేరింది. ఆదివారం ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోరులో నిర్ణీత సమయం ముగిసే సరికి ఇరు జట్లు చెరో గోల్ సాధించాయి. క్వార్టర్ ఫైనల్లో భారత్ 1 (4)-1 (2) తేడాతో విజయం సాధించింది. తొలుత మ్యాచ్ 1-1తో టై అయింది. పెనాల్టీ షూటౌట్‌లో గ్రేట్ బ్రిటన్‌పై 4-2 తేడాతో గెలుపొందింది. తొలి క్వార్టర్‌లో ఇరు జట్లు గోల్ చేయ లేదు. రెండో క్వార్టర్ ఆరంభమైన కాసేపటికే భారత్ డిఫెండర్ అమిత్ రోహిదాస్ మ్యాచ్‌కు దూరమయ్యాడు, హాకీ స్టిక్‌తో బ్రిటన్ ఆటగాడి తలపై ఉద్దేశ్య పూర్వకంగా కొట్టాడని భావించిన రిఫరీలు రోహిదాస్‌ను రెడ్ కార్డ్ ద్వారా బయటికి పంపారు. ఈ మ్యాచ్‌లో భారత్ 40 నిముషాలకు పైగా 10 మంది ప్లేయర్లతోనే ఆడింది. 22వ నిముషంలో కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ ఫెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ సాధించి భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. 27వ నిముషంలో మోర్టన్ లీ గోల్ చేయడంతో స్కోర్ సమం అయింది. తర్వాతి రెండు క్వార్టర్స్‌లో ఇరు జట్లు గోల్ చేయలేకపోయాయి. దీతో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది. మ్యాచ్ తొలి అర్ధ భాగంలో అమిత్ రోహిదాస్ రెడ్ కార్డ్‌కు గురయ్యాడు. ఒలింపిక్స్‌లో భారత్ సెమీస్‌కు చేరడం ఇది వరుసగా రెండో సారి టోక్యో ఒలింపిక్స్‌లో భారత్‌పురుషుల హాకీ జట్టు కాంస్య పతకం సాధించింది.

**బ్యాడ్మింటన్ సెమీ ఫైనల్‌లో తడపడిన లక్ష్యసేన్**

ఒలింపిక్స్‌లో సెమీ ఫైనల్ చేరుకుని చరిత్ర సృష్టించిన భారత్ స్టార్ షట్ల ర్ లక్ష్యసేన్ కీలక మ్యాచ్‌లో తడబ డ్డాడు. ఆదివారం జరిగిన పురుష ల సింగిల్స్ సెమీస్‌లో 20-22, 14-21 తేడాతో డెన్మార్క్‌కు చెందిన విక్టర్ అక్సెలెన్సన్ చేతిలో పరాజయం చవిచూశాడు. దీంతో ఫైనల్‌కు చేరి స్వర్ణం లేదా రజతం గెలుచుకునే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. లక్ష్యసేన్ ఇప్పుడు కాంస్య పతకం కోసం మరో మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. తొలి గేమ్ ఆరంభంలో వెనుకబడినట్లు కనిపించిన లక్ష్యసేన్ తర్వాత పుంజుకున్నాడు. ఒక దశలో 15-11 ఆధిక్యంలో నిలిచాడు. మరోవైపు అక్సెల్సెన్ క్రమంగా జోరు పెంచాడు. అయితే లక్ష్యసేన్ మూడు గేమ్ పాయింట్‌లు వృధా చేసుకున్నాడు. రెండో సెట్‌లో లక్ష్యసేన్ 7-0 భారీ ఆధిక్యం కనపరచినా తర్వాత తేలిపోయాడు. డెన్మార్క్ షట్లర్ జోరు పెంచి వరుసగా పాయింట్లు సాధించి తిరిగి పోటీలోకి వచ్చి గేమ్‌తో పాటు, మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక 5న కాంస్య పతక పోరులో లక్ష్యసేన్ మలేషియాకు చెందిన లీ జీ జియాతో తలపడనున్నాడు.

**ఫైనల్ రేస్ నుండి పారుల్ చైదరి ఔట్**

ఒలింపిక్స్‌లో ఫైనల్ రేస్ నుండి భారత్ అథ్లెట్ పారుల్ చౌదరి ఝుజ్ ఔటయింది. స్టీపుల్ ఛేజర్‌లో భారత్ అథ్లెట్ల్ పారుల్ చౌదరి పోరాడి చివరకు ఓటమి పాలయింది. 3000 మీటర్ల రేస్‌లో 8వ స్థానం దక్కించుకున్న పారుల్ పతకాన్ని సాధిస్తు ందనే నమ్మకంతో ఉన్నా అది నిలబెట్టుకోలేకపోయింది. 9:23.39 నిముషాల్లో రేస్ పూర్తి చేసింది. టాప్-6లో ఉన్న అథ్లెట్లు ఫైనల్‌కు క్వాలిఫై అయినా చివరకు పారుల్ ఔట్ అయింది. కాగా అంతకు ముందు మహిళల 5 వేల మీటర్ల విభాగంలో బరిలోకి దిగిన ఫారుల్ ఫైనల్‌కు ఫైనల్స్‌కు అర్హత సాధించ లేకపోయింది. హీట్-1లో పోటీపడ్డ పారుల్ 15:10.68 సెకన్ల టైమింగ్‌తో 14వ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో తన పేరిట ఉన్న జాతీయ రికార్డు సవరించ లేక విఫలమైంది. కాగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన పరుల్ చౌదరి ఝుజ్ 5000 మీటర్లు, 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్‌లో నైపుణ్యం కలిగి ఉంది. మహిళల 3000 మీటర్లలో స్టీపుల్ చేజ్‌లో 9:15.31 సెకన్ల సమయంతో వ్యక్తిగత అత్యుత్తమ ప్రతిభ కనపచి జాతీయ రికార్డును నెలకొల్పిం మొదటి భారతీయ రన్నర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఈ ప్రక్రియలో భాగంగానే ఈ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. అయితే ప్రస్తుత ఒలింపిక్స్‌లో శాయశక్తులా పతకం కోసం పోరాడినా ఫలితం మాత్రం దక్కలేదు.

**బాక్సింగ్‌లో నిశాంత్ ఘోర పరాజయం**

ప్యారిస్ ఒలింపిక్స్-2024లో బాక్సింగ్ విభాగంలో పతకాన్ని కైవసం చేసుకొస్తారని ఆశించిన భారత్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. పురుషుల 71 కేజీల విభాగం క్వార్టర్ ఫైనల్లో భారత్ బాక్సర్ నిశాంత్, లవ్లీనా బోర్గోహెయిన్ దేశ్ ఘోర పరాజయాన్ని చవి చూశారు. మెక్సికో బాక్సర్ మార్కో పెర్డే అల్వారెజ్ చేతిలో 1-4 తేడాతో నిశాంత్ దేశ్ ఓటమి పాలయ్యాడు. మొదటి రౌండ్‌లో నిశాంతన దూకుడు కనపరచినప్పటికీ తర్వాత మూడు రౌండ్లలో ప్రత్యర్థి పుంజుకుని అద్భుత విజయం సాధించాడు. అంతకు ముందు మహిళల విభాగంలో పతకం కొట్టుకొస్తుందని గట్టి నమ్మకంతో ఉన్న భారత్ స్టార్ బాక్సర్, హైదరాబాద్‌కు చెందిన నిఖత్ జరీన్ సైతం ఇప్పటిక ఇంటిముఖం పట్టింది. మహిళల 50 కేజీల ప్రీ క్వార్టర్స్‌లో చైనాకు చెందిన వు హు చేతిలో 0-5 తేడాతో జరీన్ ఓటమిపాలైంది. ఇప్పుడు నిశాంత్ కూడా తోడవడంతో వీరిద్దరి ఓటమితో బాక్సింగ్‌లో పతకంపై భారత్ సన్నగిల్లుతున్నాయి. ఇదే సమయంలో బాక్సింగ్‌పై పెట్టుకున్న మిగిలిన కొద్ది ఆశలు స్టార్ మహిళా బాక్సర్ లవ్లీనా బోర్గోహైన్ ప్రదర్శనపై ఆధారపడినా ఆమె కూడా ఓటమి చెందడంతో ఆవిరయ్యాయి. మహిళా బాక్సర్ బోర్గోహెయిన్ ఆదివారం జరిగిన కార్వర్ట ఫైనల్‌లో 1-4తో చైనాకు చెందిన క్వియాన్ చేతిలో ఓటమిపాలై సెమీస్‌కు చేనే అవకాశాన్ని చేజార్చుకుంది. ఈ మ్యాచ్‌లో లవ్లీనా నెగ్గినట్లయితే భారత్‌కు మరో పతకం ఖయమయ్యేది. కాగా టోక్యో ఒలింపిక్స్‌లో లవ్లీనా 69 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించినా ఈ ఒలింపిక్స్‌లో పేలవ ప్రదర్శనతో మిస్ చేసుకుంది.

## రంజీల్లో జార్ఖండ్ డైనమేట్
## వెనక్కి తగ్గిన ఇషాన్ కిషన్



**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఆగ్రహానికి గురైన టీమిండియా యువ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ వెనక్కి తగ్గాడు. ఇషాన్ రాబోయే దేశవాళీ క్రికెట్ సీజన్‌లో జార్ఖండ్ తరపున ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. రంజీ ట్రోఫీ 2024-25 సీజన్‌లో జార్ఖండ్ జట్టు కెప్టెన్‌గా కిషన్ వ్యవహరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే రంజీ ట్రోఫీ సీజన్‌కు సంబంధించి 25 మంది సభ్యులతో కూడిన జార్ఖండ్ జట్టులో కిషన్ పేరును ఆ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ చేర్చింది. గత ఏడాది డిసెంబరులో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లిన ఇషాన్ కిషన్ వ్యక్తిగత కారణాలో సిరీస్ మధ్య లోనే స్వదేశానికి తిరిగి వచ్చే శాడు. అయితే జనవరిలో భారత్ జట్టు ఇంగ్లండ్‌తో ఆడిన ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు సెలక్టర్లు ఇషాన్ పేరును పరిగణనలోకి తీసుకోవాలంటే దేశవాళీలు ఆడాల్సిందేననే కండిషన్ పెట్టారు. కానీ సెలక్టర్ల ఆదేశాలను కిషన్ పరిగణలోకి తీసుకోలేదు. దీంతో అతడి స్థానంలో ఆసీస్ సిరీస్‌కు ధ్రువ్ జురెల్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. ఆ తర్వాత కూడా కిషన్ దేశవాళీ క్రికెట్ ఆడ లేదు. దేశవాళీ క్రికెట్ కాకుండా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 కోసం ప్రాక్టీస్ చేసుకోవడం వంటి అంశాలు భారత్ క్రికెట్ బోర్డుకు ఆగ్రహం తెప్పించాయి. దీంతో అతడిని సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి క్రికెట్ బోర్డు తప్పించింది, అప్పటి నుండి జాతీయ జట్టు ఎంపికలో కిషన్‌ను సెలక్టర్లు పరిగణలోకి తీసుకోవడం లేదు. కిషన్ చివరిగా భారత్ తరపున 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఆడాడు. ఇప్పుడు మళ్లీ భారత్ తరపున రీ ఎంట్రీ ఇవ్వాలంటే దేశీవాళీ క్రికెట్‌లో ఆడటమే కిషన్ ముందున్న ఏకైక ఆప్షన్. ఈ క్రమంలోనే కిషన్ రంజీల్లో ఆడాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే దులీప్ ట్రోఫీకి మాత్రం కిషన్ దూరంగా ఉండలని నిర్ణయించుకునట్లు తెలియవచ్చింది.

## మనూకు అరుదైన గౌరవం



**ఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్-2024లో రెండు పతకాలతో సత్తా చాటిన భారత్ స్టార్‌షూటర్ మను భాకర్‌కు అరుదైనగౌరవం దక్కింది. విశ్వ క్రీడల ముగింపు వేడుకల్లో భారత్ మహిళా పతాకధారిగా మనూ భాకర్ వ్యవహరించనుంది. ఈ మేరకు భారత్ ఒలింపిక్ సంఘం (ఐఓఏ) ఆదివారం ఒక ప్రటకనలో వెల్లడించింది. అయితే ఈ క్లోజింగ్ సెర్మనీలో భారత్ నుండి మెన్స్ ఫ్లాగ్ ఎవరన్నది ఇంకా ఖరారు చేయలేదు. ప్యారిస్ ఒలింపిక్స్ ముగింపు వేడుక అగస్టు 11న జరగనుంది. కాగా ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా మనూ చరిత్ర సృష్టించిన నేపథ్యతో భారత్ ఒలింపిక్ సంఘం ఈ నిర్ణయం తీసుకుంది.



## సిక్స్‌లతో కెప్టెన్స్ హిట్టింగ్ స్టైల్

### అత్యథిక సిక్స్‌లు బాది రోహిత్ రికార్డు

### టాప్-5 ర్యాంకర్లలో బ్యాటింగ్ సారథులు

**ఢిల్లీ:** కెప్టెన్స్‌గా రాణిస్తూనే సిక్సర్లతో తమ బ్యాట్స్‌ను ఝళిపిస్తున్నారు. కొందరు కెప్టెన్లు తనదైన స్టైలిష్ షాట్లు, హిట్టింగ్‌లతో ఆకట్టుకుంటున్నారు. వీలుచిక్కినప్పుడుల్లా బంతిని గ్రౌండ్ బయటకు పంపిస్తుంటారు. ఇటువంటి వారిలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన హిట్టింగ్ స్టైల్‌తో క్రికెట్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. కెప్టెన్‌గా అత్యధిక సిక్సులు బాదిన బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్‌గా వ్యవహరించి అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. శ్రీలంకతో జరిగిన తొలి వన్డేతోనే రోహిత్ ఈ ఫీట్‌ను అందుకున్నాడు.

ఈ క్రమంలో కెప్టెన్స్‌గా అత్యధిక సిక్సులు కొట్టిన టాప్ 5 బ్యాటర్లలో రోహిత్ స్థానం సంపాదించాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ 47 బంతుల్లో 58 పరుగులు చేశాడు. అందులో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు ఉన్నాయి. దీంతో రోహిత్ కెప్టెన్‌గా అత్యధిక సిక్స్‌లు కొట్టిన బ్యాటర్‌గా ఇంగ్లాండ్ బ్యాటర్ ఇయాన్ మోర్గాన్ రికార్డును బద్దలు కొట్టాడు. క్రికెట్ సారథిగా 134 ఇన్నింగ్‌ల్లోనే 234 సిక్సలు బాదాడు. ఇక ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ ఇయాన్ మోర్గాన్ 11 ఏళ్ల పాటు ఆ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ సమయంలో ఈ లెఫ్ట్ హ్యాండర్ 180 ఇన్నింగ్స్‌లో 233 సిక్సర్లను బాదాడు. 2019 వన్డే ప్రపంచ కప్‌లో ఆఫ్గనిస్థాన్‌తో జరిగిన ఓ మ్యాచ్‌లో మోర్గాన్ ఏకం 17 సిక్సర్లు బాదడం విశేషం.

అలాగే భారత మాజీ కెప్టెన్ మిస్టర్ కూల్ మొత్తం 211 సిక్సర్లు కొట్టాడు. ధోనీ కెప్టెన్‌గా వ్యవహరించిన 2007-2018 మధ్య కాలంలో 330 ఇన్నింగ్స్‌లో ఈ బౌండరీలను కొట్టాడు. ఇక రికీ పాటింగ్ ఆస్ట్రేలియా మాజీ బ్యాటర్ తాను కెప్టెన్‌గా వ్యవహరించిన 10 ఏళ్ల కాలంలో 171 సిక్సర్లు కొట్టాడు. 236 ఇన్నింగ్స్‌లో ఈ ఫీట్‌ను నమోదు చేశాడు. అయితే పాటింగ్ తన కెరీర్‌లో ఎక్కువగా ఫోర్లు కొట్టాడు. టాప్-5లో న్యూజిలాండ్ మాజీ ప్లేయర్ బ్రెండన్ మెక్ కల్లమ్ కెప్టెన్‌గా 140 ఇన్నింగ్స్‌లో 170 సిక్సర్లు బాదాడు. దాదాపు ఏడేళ్ల పాటు బ్రెండన్ కివీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు.

# రుణాల విషయంలో మెలుకువలు



**ముంబై, ఆగస్టు 4:** మన జీవితంలో వివిధ అవస రాలకు రుణం తీసుకుంటాం. ముఖ్యంగా బ్యాం కుల నుంచి ఇల్లు, స్థిరాస్థి, కారు, వ్యాపారం పెట్టడానికి రుణాలు తీసుకుంటాం. మన ఆర్థిక ప్రణాళిక సక్రమంగా ఉన్నప్పుడు నెలవారీ వాయి దాలు ఇబ్బందులు లేకుండా చెల్లించవచ్చు. కానీ మీరు నెలవారీ వాయిదాలు చెల్లించడానికి కూడా ఇబ్బందులు పడుతూ ఉంటే మాత్రం అప్పుల్లో కూరుకుపోతున్నట్లే. ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే అనేక అనర్థాలు జరుగుతాయి. రుణాలు తీసుకునే అవసరం ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. అనుకోని అవసరాలు, విలాసాలు, వస్తువుల కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా అప్పు చేస్తాం. అయితే వాటిని చెల్లించడానికి మీరు ఇబ్బందులు పడుతుంటే మాత్రమే ఆలో చించాలి. ఒక అప్పు వాయిదా కట్టడానికి మరో అప్పు చేయడం, స్నేహితుల దగ్గర చేబదులు పుచ్చుకోవడం, వాటిని తీర్చడానికి మరొకరి వద్ద చేయి చాచడం చేస్తుంటే మీరు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నట్టే. ఇవి ప్రారంభంలో పెద్దగా ఇబ్బందులు పెట్టనప్పటికీ, కొంతకాలంగా భారీ నష్టాలకు దారితీస్తాయి. మిమ్మల్ని ఉచ్చులో బిగించేస్తాయి. ముఖ్యంగా అప్పుల ఊబిలో చిక్కుకోవడానికి ప్రధాన అంశాలను తెలు సుకుందాం. విలాసవంతమైన జీవి తానికి చాలా మంది అలవాటు పడుతున్నారు. పక్కవారితో సమానంగా ఉండా లని కోరుకుంటున్నారు. ఇలాంటి వారికి నో కాస్ట్ ఇఎంఐ,రాయితీలు, ఆఫర్లు అంటూ అనేక సంస్థ లు వివిధవస్తువులను అందజేస్తున్నాయి. వాటికి తీసుకున్న తర్వాత నెలవారీ ఇఎంఐలు చెల్లిం చాలి. మీకు ఆదాయం బాగా ఉంటే ఇబ్బంది లేదు. లేకపోతే అప్పులు చేసి చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ముఖ్యంగా మీ జీతంలో సగం ఈఎంఐలకు చెల్లిస్తుంటే మీరు అప్పుల ఊబిలో పడడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తించుకోవాలి. ప్రతి నెలా మనకు కొన్ని ఖర్చులు స్థిరంగా ఉంటా యి. ఇవి మన ఆదాయంలో 50శాతా నికి మించకుండా ఉండాలి. కానీ ఈ ఖర్చు లు 70శాతం ఉన్నా యంటే అప్పులపాల వ్వకతప్పదు. ఎందు కంటే అనుకోకుండా ఆసుపత్రి ఖర్చులు ఎదురైతే అప్పులు చేయాల్సి ఉంటుంది. వాటిని తీర్చడానికి మరిన్ని ఇబ్బందులు పడాలి. వీటికి తోడు మీకు ఇఎంఐలు ఉంటే కష్టమే. మనకు వచ్చే ఆదాయాన్ని ముందుగా స్థిర ఖర్చులకు కేటాయించాలి. ఆ తర్వాత మిగిలిన వాటిని ప్లాన్ చేసుకోవాలి. అయితే స్థిర ఖర్చుల కు కూడా మీరు అప్పు చేస్తున్నారంటే మీ ఆర్థిక పరిస్థితి అస్సలు బాగా లేదని అర్థం. ప్రతి ఒక్కరికీ క్రెడిట్ కార్డుఉంది. దీనిని అత్యవసర సమయంలో ఉపయోగించుకోవాలి. అంతేకానీ విలాసాలకు వాడితే అప్పులపాలవుతాం. బ్యాంకులకు రుణం కోసం చేసుకున్న దరఖాస్తులను తిరస్క రిస్తుంటే మీరు ఆలోచించాలి. దరఖాస్తు దారుడి ఆర్థిక స్తోమతను పరిశీలించిన తర్వాతే బ్యాంకులు రుణం మంజూరు చేస్తాయి. అతడి పాన్,ఆధార్ వివరాలను ఆధారంగా ఇతర రుణా లు, క్రెడిట్ స్కోర్ తదితర వాటిని పరిశీలి స్తాయి.

# బంగారంపై పెట్టుబడికి 6 మార్గాలు!



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ప్రస్తుత కాలంలో బంగారాన్ని కేవలం నగలు, ఆభరణాలు గా మాత్రమే కాకుండా పెట్టుబడికి మంచి సాధనంగా చూస్తున్నారు. బంగారంపై పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతూ, మంచి ఆదాయవనరుగా మార్చుకుంటు న్నారు. ఇటీవల బంగారం ధర తగ్గు ముఖం పట్టడంతో ఇటు బంగారం ప్రియులకు, అటు పెట్టుబడిదారులకు మంచి సమయం అంటున్నారు నిపుణు లు. అయితేబంగారంపై పెట్టుబడి పెట్టేం దుకు 6 మార్గాలను సూచిస్తున్నారు. గడ చిన నాలుగైదు రోజుల్లో తులం బంగా రంపై 5నుంచి 6వేల వరకూ తగ్గింది. ఇప్పటికే 24 క్యారెట్ల ధర రూ.70వేల దిగువకు, 22 క్యారెట్ల రేటు రూ.63వేల దరిదాపుల్లోకి వచ్చింది. అయితే ధరలు ఇంకా తగ్గ తాయన్నఅంచనాల మధ్య ఇన్వెస్టర్లు అతిగా వేచి చూసే ధోరణిని అవలం భించవద్దని నిపుణులు సూచిస్తున్నారు. వీలు న్నంత మేర కొనుగోళ్లకు దిగడమే ఉత్తమమన్న అభిప్రాయాలనూ కొందరు వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమం లోనే వివిధ రకాల పెట్టుబడి సాధనాలను పరిశీలించాలని సలహా ఇస్తున్నారు. బంగారంపై పెట్టుబడి పెట్టాలనే కోరిక ఉన్నవారు ఆభరనాల కొనుగోళ్లతోనూ ముందుకెళ్లవ చ్చు. అయితే హాల్‌మార్క్‌తో పాటు తయా రీ, తరుగు, ఇతరత్రా ఖర్చులన్నింటినీ చూసు కొని కొనడం వల్ల లాభాలను పెంచుకోవచ్చు. అయితే నగ డిజైన్‌ను బట్టీ దాని ధర మారుతుందన్న విషయాన్ని మర్చిపోకూడదు. గోల్డ్ కాయిన్స్ కూడా పెట్టుబడికి అనువైనవే. నగల వర్తకు లు, బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, చివర కు ఇ-కామర్స్ సంస్థలూ అమ్ముతున్నాయి. గోల్డ్ కాయి న్లు, కడ్డీలు 24క్యారెట్, 99.9 స్వచ్ఛతతో ఉంటాయి. అన్ని నాణేలు, కడ్డీలపై బిఐఎస్ ప్రమాణాలతో కూడిన హాల్‌మార్క్ ఉంటుంది. నకిలీ, మోసం, డ్యామేజీకి తావు లేకుండా ట్యాంపర్ ప్రూఫ్ ప్యాకేజింగ్‌తో ఉన్న నాణేలను కొనాలి. అర గ్రాము నుంచి 5 తులాల దాకా బరువున్న నాణేలు దొరుకుతాయి. మీ వీలును బట్టి కొనవచ్చు. అలాగే గత కొన్నేండ్లుగా చాలా మంది జ్యుయెల్లర్స్ గోల్డ్ సేవింగ్స్ స్కీములను తెస్తున్నారు. ప్రతీనెలా కొంత మేర నగదును మీరు సదరు వ్యాపారి వద్ద డిపాజిట్‌చేస్తే, నిర్ణీత కాలపరిమితి తర్వాత దానికి సమాన విలువైన బంగారాన్ని తీసుకోవచ్చు. పేరున్న సంస్థల్లో ఈ స్కీములను పరిశీలించి ఓ నిర్ణయం తీసు కోవచ్చు. గోల్డ్ ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌నే గోల్డ్ ఇటిఎఫ్ లుగా పిలుస్తున్నారు. ఈ లావాదేవీలు బాంబే స్టాక్ ఎక్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌ల్లో ప్రధానంగా జరుగు తాయి. సిప్‌లు, స్టాక్ బ్రోకర్లు, డీమ్యాట్ ఖాతాల ద్వారా ట్రేడింగ్‌కు, పెట్టుబడులకు దిగవచ్చు. కనీసం ఒకగ్రాము పెట్టుబడిగా పెట్టాలి. అలాగే సావరిన్ గోల్డ్ బాండ్లను ప్రభుత్వం జారీ చేస్తుంది. కాబట్టి వీటిని సురక్షిత పెట్టుబడులుగానే పరిగణించవచ్చు.


## ఇపిఎఫ్ఓ కొత్త మార్గదర్శకాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ఇపిఎఫ్ ఖాతాలో మీ పేరు, పుట్టిన తేదీ, ఏదైనా ఇతర వ్యక్తిగత సమాచారం తప్పుగా ఉంటే దాన్ని సరిదిద్దడానికి ఇపిఎఫ్ఒ కొత్త మార్గదర్శకాన్ని జారీచేసింది. దీని కింద ఇపిఎఫ్ సభ్యులు డిక్లరేషన్ ఇవ్వడం ద్వారా ఉమ్మడిగా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే తప్పులను సరిదిద్దడానికి, వారు దానికి సంబంధించిన పత్రాలను జతచేయాలి.

కొత్త సూచనల ప్రకారం, ఇపిఎఫ్ఒ ప్రొఫైల్‌లోని మార్పులను చేసుకోవచ్చు. సర్క్యులర్ ప్రకారం, చిన్న మార్పులకోసం ఉమ్మడి డిక్లరేషన్ అభ్యర్థన తో పాటు కనీసం రెండు అవసరమైన పత్రాలను సమర్పించాలి. పెద్ద మార్పు కోసం కనీసం మూడు అవసరమైన పత్రాలను సమర్పించాలి. ప్రొఫైల్ అప్‌డేట్, దిద్దుబాటు కోసం సర్క్యులర్‌లో జారీచేసిన ఎస్ఒపి వెర్షన్ 3.0ని ఇపిఎఫ్ఒ ఆమోదించింది. ఇందులో సభ్యుల ప్రొఫైల్‌లను అప్‌డేట్ చేయడంలో మరింత జాగ్రత్తగా ఉండాలని, తద్వారా సభ్యుని ఖాతా దుర్వినియోగం కాకుండా చూడాలని ఫీల్డ్ ఆఫీసులను కూడా ఆదేశించారు. ఇపిఎఫ్ఒ కొత్త సర్క్యులర్ ప్రకారం, సభ్యుని ప్రొఫైల్‌లో ఆధార్‌కు సంబంధించిన ఏదైనా దిద్దుబాటు ఉంటే, అప్పుడు ఇ-ఆధార్ కార్డ్ సపోర్టింగ్ డాక్యుమెంట్‌గా చెల్లుబాటు అవుతుంది. మీరు యాక్టివ్‌కు లింక్‌చేసిన ఆధార్ కార్డ కాపీని, మొబైల్ నంబర్‌ను కూడా జత చేయవచ్చు. ఇపిఎఫ్ఒ ద్వారా కరెక్షన్ ప్రక్రియ నియమాలలో మార్పు వెనక అనేక కారణాలున్నాయి.

## డిపాజిట్ ఖాతాకు నలుగురు నామినీలు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల సమస్యకు చెక్ పెట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్కో డిపాజిట్ ఖాతా కు ఇకపై నలుగురు నామినీలను పెట్టుకునేందుకు అనుమతిం చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. నామినీల సంఖ్యను పెంచడంతో పాటు బ్యాంకింగ్ చట్టాల్లో అనేక మార్పులను ఆమోదించింది. ఈ చర్యతో క్లెయిమ్ చేయని డిపాజిట్ల సంఖ్య తగ్గే అవకాశం ఉందని కేంద్రం భావిస్తోం ది. ప్రస్తుతం బ్యాంకులు సేవింగ్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం ఒక నామినీనే జత చేసేం దుకు అనుమతి ఉంది. కేంద్రం తీసుకు రాబోయే మార్పులతో ఈ సంఖ్య నాలుగు వరకు పెరగనుంది. ప్రస్తు తం కేంద్రం నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్స్‌కు ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా చేర్చేందుకు వెసులుబాటు ఉంది. కొత్త మార్పులు అమల్లోకి వస్తే యజమాని మరణించిన తర్వాత జాయింట్ ఖాతాదారులకు, వారసులకు డబ్బులు అందించడం సులభంగా మార నుంది. దీనికి సంబంధించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో త్వరలో బిల్లు ప్రవేశపెట్టను న్నారు. దేశంలో 2024మార్చి నాటికి క్లెయిమ్ చేయని డిపాజిట్లు మొత్తం రూ.78వేల కోట్లకు చేరినట్లు తెలి పారు. ఈ క్రమంలోనే నామినీల సంఖ్యను పెంచాలని కేంద్రం చూస్తోంది. దీంతో పాటు క్లెయిమ్‌చేయని డివిడెండ్‌లు, బాండ్లను కూడా ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ ప్రొటెక్షన్ ఫండ్‌కి చేరేలా బ్యాంకింగ్ చట్టాన్ని సవరించాలని కేంద్రం భావిస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14